నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
మంగళవారం
11-3-2025
పేజీలు 14
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




# పరాకాష్టకు... ప్రచార పిచ్చి

## పాలన గాలికొదిలేసిన ఎంపీ

- అనవసర పర్యటనలతో బిజీ
- పబ్లిసిటీ యావలో కలిశెట్టి
- జిల్లాకు సాధించింది సున్నా
- ఎన్నికల హామీల ఊసేలేదు
- నాయుడు తీరుపై గరంగరం
- గెలిపించి తప్పుచేశామని పశ్చాత్తాపం



**విజయనగరం బ్యూరో , మార్చి10, మేజర్ న్యూస్ :**

"ప్రచారపిచ్చికి పరాకాష్ట' అంటే ఏమిటని ఎవరైనా అడిగితే, పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. సింపుల్ గా మన పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పేరుచెప్తే సరి. ఉమ్మడి జిల్లావాసులు ఎంతోమంది రాజకీయ నాయకులను, వారిలో ఎంపీలను చూశారుగానీ ఇంత పబ్లిసిటీ స్టంట్ పొలిటీషియన్ని చూసుండరేమో! ఈయన్ని ఎంపీ అభ్యర్థిగా చంద్రబాబు ప్రకటించినపుడు డిపాజిట్లు వస్తే గొప్పే అనుకున్నారంతా. కానీ, కాలం కలిసొస్తే అదృష్టమే నీకు గాలం వేస్తుందని వెంకీ సినిమాలో చెప్పినట్టు జరిగిపోయింది. సాధారణ కార్యకర్తను ఎంపీని చేశామని స్టేట్ నుంచి స్ట్రీట్ లీడర్ వరకు చంకలు గుద్దుకుంటే, పోనీలే పార్టీకోసం తెగ కష్టపడ్డాడు ఇన్నాళ్ళకు ఓ పదవివాడయ్యాడు అని అంతా

# మేయర్.. లేదంటే రెండు డిప్యూటీ ఇవ్వండి!

## జీవీఎంసీలో పదవులపై జనసేన డిమాండ్

**(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)**

విశాఖ మేయర్ పదవి కోసం టీడీపీ, జనసేన పార్టీలు తర్జనభర్జన పడుతున్నాయి. మేయర్ పదవి తమకు కావాలంటే తమకేనంటూ పట్టుబడుతున్నాయి. ఈ పంచాయితీ ఇరు పార్టీల పెద్దల దృష్టికి కూడా నాయకులు తీసుకు వెళ్లినట్టు తెలిసింది. ప్రస్తుత మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ నెల 18వ తేదీ నాటికి మేయర్‌గా నాలుగేళ్లు పూర్తి చేసుకోనున్నారు. ఆమె వైసీపీ నుంచి మేయర్ పదవిని అలంకరించారు. అయితే ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చాలా చోట్ల కూటమి నేతలు వైసీపీ పదవులకు గండికొట్టి ఆయా పదవుల్ని వశం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18తర్వాత మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టి మేయర్ కుర్చీని దక్కించుకునేందుకు ఇప్పటికే విశాఖలోని కూటమి నేతలు సమాలోచించారు. జీవీఎంసీ కమిషనర్ బదిలీపై వెళ్లిపోవడంతో జిల్లా కలెక్టర్‌నే ప్రభుత్వం ప్రస్తుతం జీవీఎంసీ ఇన్‌చార్జిగా వ్యవహరించాలని సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవీఎంసీలో తమకింత బలం ఉందంటూ కూటమి నేతలు సంతకాలతో



..మిగతా 2లో



# ఉపమాక వెంకన్నకు హోంమంత్రి అనిత పట్టువస్త్రాలు సమర్పణ

## ఘనంగా వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభం



**నక్కపల్లి, మార్చి 10, మేజర్ న్యూస్**

ఉపమాకలో వేంచేసిన వేంకటేశ్వర స్వామికి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీవారి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ఆమె స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో మంత్రికి నాయకులు, దేవస్థాన అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాల్ని పండితులు అందజేశారు. అనంతరం భరత నాట్య కళాకారుల్ని మంత్రి అనిత ఘనంగా సత్కరించారు. హోం మంత్రి ఆర్థిక సహాయంతో ఉపమాక ఆలయం వద్ద మజ్జిగ, క్యాలెండర్లు పంపిణీ చేశారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని.. తెల్లవారుజాము నుంచే భక్తులు

..మిగతా 2లో

# ఎండల తీవ్రత నుంచి ఉపశమనానికి చర్యలు చేపట్టాలి

- రెడ్‌క్రాస్‌లో జీవితకాల సభ్యులను చేర్పించాలి
- భూముల క్రమబద్ధీకరణ జి.ఓ.కు ప్రచారం కల్పించాలి
- జిల్లా అధికారులు, తహశీల్దార్లకు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు




వార్త-2లో



# ప్రభుత్వ స్వాధీనంలోకి 'హయగ్రీవ' భూములు

విశాఖలోని 12.51ఎకరాల భూ కేటాయింపుల్ని రద్దు చేస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు

వివరాలు-2లో



# బీసీల డిమాండ్స్ సాధన కోసం ఈ నెల 12, 13 తేదీల్లో చలో ఢిల్లీ

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ

వార్త-2లో

# సంతృప్తి చెందేలా అర్జీ పరిష్కరించబడాలి

**అర్జీదారుల సమస్యలపై జాప్యం వహిస్తే సహించబోం**

**పీజీఆర్ఎస్ కు అందిన 136 వినతులు**

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులపై అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా



..మిగతా 2లో

# 18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో సమావేశమైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చ
- సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రులు ఎమ్మెల్యేలు

**నర్సీపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్‌బీ**

బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ్యులకు మార్చి 18, 19, 20 తేదీల్లో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు పట్ల క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,డిప్యూటీ



..మిగతా 2లో

# సమస్యలు సత్వరమే పరిష్కరించాలని 141 అర్జీలు

**జిల్లా అధికారులకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం**

**శ్రీకాకుళం,మార్చి,10, మేజర్ న్యూస్:**

అర్జీలు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా



..మిగతా 2లో

# సంతృప్తి చెందేలా అర్జీ పరిష్కరించబడాలి



(మొదటి పేజీ నుంచి)

ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 136 మంది అర్జీదారుల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు త్వరితగతిన పరిష్కారం కావాలని అన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని పేర్కొన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను అధికారులు క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. పారదర్శకంగా విచారణ చేసి, ఆపై అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ విజ్ఞప్తులపై నిర్లక్ష్యం పనికిరాదని, జాప్యం జరిగితే సహించ బోమని తెలిపారు. అలాగే దిగువ స్థాయి అధికారులను పంపి మొక్కుబడిగా పరిష్కారం చేస్తే ఉపేక్షించబోమని అన్నారు. వచ్చిన ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి, ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని, సరైన పరిష్కారం కాక, అర్జీ మరలా రీ ఓపెన్ అయ్యే పరిస్థితి తలెత్తరాదని కలెక్టర్ తేల్చిచెప్పారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులు :**

పాచిపెంట మండలం కీరంగి నుంచి గ్రామ సర్పంచ్ సోముల లచ్చయ్య అర్జీని అందజేస్తూ, తమ మండల పరిధిలోని చెక్ డ్యాములు పాడై నందున, వ్యవసాయానికి సాగునీరు అందడం లేదని, కావున చెక్ డ్యాము లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. పాలకొండ మండలం వాటపాగు నుంచి రాజాం దుర్గా ప్రసాదరావు దరఖాస్తును అందిస్తూ, తమ గ్రామంలోని సర్వే నెం.42-37లో తన వాటాగా సంక్రమించిన భూమిలోని 5 సెంట్లు గొర్లె గౌరీనాయుడు కబ్జా చేశారని, తనకు న్యాయం చేయాలని కోరారు.సాలూరు మండలం పెద్దవలస నుంచి కంచూరి బంగార్రాజు వినతి పత్రాన్ని అందిస్తూ, తమ గ్రామంలోని తన భూమి అన్యాక్రాంతం అయినందున, తనకు తగిన న్యాయం చేయాలని కోరారు. జియ్యమ్మవలస మండలం చిన్నమేరంగి నుంచి ఇనపకుర్తి సాయిగీత కలెక్టర్ కు దరఖాస్తును అందిస్తూ, వ్యవసాయ డిప్లొమా చేసిన తనకు తగిన ఉద్యోగం ఇప్పించాలని కోరారు.గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర నుంచి పతివాడ రమణమ్మ అర్జీని ఇస్తూ, తన వాటా కింద రావాల్సిన భూమిని తనకు ఇప్పించాలని కోరారు. మక్కువ మండలం శంబర నుంచి అక్కెన సూర్యనారాయణ వినతి పత్రాన్ని అందజేస్తూ, సాలూరు మండలం మావుడి రెవిన్యూ సర్వే నెం.173, 175/2, 178/7ల కింద జారీచేసిన రెవిన్యూ రికార్డులపై విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ, ఇంచార్జి జేసీ కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారులు కె.రాబర్ట్ పాల్,బి.శ్యామల, డా.ఎస్.మన్మధరావు, ఓ.ప్రభాకరరావు, కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు,డ్వామా, ఐసీడీఎస్ పీడీలు కె.రామచంద్రరావు, డా. టి.కనకదుర్గ, బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహన రావు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల డిమాండ్స్ సాధన కోసం ఈ నెల 12, 13 తేదీల్లో చలో ఢిల్లీ

**చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ**

**విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ**

విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్

బీసీల న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ చెప్పారు.జాతీయ బి.సి. సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ బి.సి. సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బీసీల డిమాండ్స్ కోసం ఈ నెల 12, 13 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు ప్రకటించారు. డాబాగార్డెన్స్ లోని విజేఎఫ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో చలో ఢిల్లీ పోస్టర్ ను బీసీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఓబీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వే షన్ కల్పించాలని, బీసీ మహిళల కు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పెట్టాలన్నారు. కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ బీసీలకు పెద్ద పీట వేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బీసీల పట్ల వారి డిమాండ్స్ పట్ల సానుకూలంగా వున్నారన్నారు. బీసీ ఉద్యమ నేత పితాని ప్రసాద్ మాట్లాడుతూ బీసీ డిమాండ్స్ పై న్యూఢిల్లీలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మార్చి 12న ఢిల్లీలోని ఆంధ్రా భవన్లో బీసీ మేధావుల రౌండ్ టేబుల్ సమావేశం, రెండో రోజున బీసీ మహిళా రిజర్వేషన్ బిల్లుపై సదస్సు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు వీటితో పాటు బీసీ జనగణన, చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి విజ్ఞప్తి చేశారు. ఏజిసీసీ సభ్యులు జి ఎ నారాయణరావు మాట్లాడుతూ బోగి రమణ బీసీ సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ఆర్థికాభివృద్ధి సాధించి నప్పుడే బీసీలు అభివృద్ధి సాధించినట్టు అని పేర్కొనారు.బీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నా బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు. బీసీల ఆశలు, అశయాలు అక్కడే చచ్చిపోతు న్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు.వీటికి పరిష్కారం చూపాలన్నారు. మీడియా సమావేశం లో వావిలపల్లి శ్యామ్ సుందర్ నాయుడు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# " కలమటకుఅధిష్టానం మొండి చెయ్యి "

**ఎమ్మెల్సీ టిక్కెట్ల కేటాయింపులో ఆశాభంగం.**



పాతపట్నం తెలుగుదేశం టిక్కెట్ కేటాయింపులో పార్టీపై దిక్కారస్వరమే కారణమా? లిపార్టీలో పట్టు సడలుతుందా ! కొత్తూరు మార్చి10(మేజర్ న్యూస్) జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ కు అధిష్టానం మరోసారి ఝలక్ఇచ్చింది.ఎమ్మెల్సీ టిక్కెట్ వస్తుందన్న ఆశలపై అధిష్టానం నీళ్ల చల్లింది.2024 లో జరిగిన శాసన సభ సార్వత్రిక ఎన్నికలలో పాతపట్నం ఎమ్మెల్యే టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి చివరి నిముషం లో అధిష్టానం టిక్కెట్ ఇవ్వకుండా మామిడి గోవిందరావు పేరు ఖరారు చేసింది.టిక్కెట్ దక్కని కలమట వెంకటరమణ అప్పట్లో పార్టీ పై దిక్కార స్వరం విన్పించారు.ఒకదశ లో పాతపట్నం నుండి ఇండి పెండెంట్ గా పోటీ చేయాలని నిర్ణయించి నామినేషన్ వేసేందుకు ముహూర్తం కూడ నిర్ణయించి ప్రచారం చేశారు. అదే సమయం లో శ్రీకాకుళం జిల్లా ఎన్నికల ప్రచారంలో ఉన్న పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు , హుటా హుటిన కలమట వెంకటరమణ ను జిల్లా కేంద్రానికి పిలిపించి కలమట తో సంప్రదింపులు జరిపారు.ఈ చర్చల్లో కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వస్తే రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి ఇస్తామని, దీనితో పాటు ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చేందుకు అంగీకరించినట్లు అప్పట్లో వార్తలు విన్పించాయి. ఐతే కార్పొరేషన్ పదవి వద్దని, ఎమ్మెల్సీ కావాలని కలమట వెంకటరమణ చంద్రబాబు తో చెప్పినట్లు తెలిసింది.ఎమ్మెల్యే ల చేత ఎన్నుకొనే ఐదు స్థానాలు కాళీ అయ్యాయి. ఈ ఐదు స్థానాల్లో కలమటకు చోటు దక్కలేదు.ఇటీవల నామినేటెడ్ పోస్టులు భర్తీ లో కలమట తిరస్కరించినట్లు తెలిసింది. ఈ సారి ఎమ్మెల్సీ టిక్కెట్లు కేటాయింపులో వెంకటరమణ కు చోటు దక్కక పోవడంతో ఆయన అనుచరులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.ఐతే 2026 లో అధికంగా ఎమ్మెల్సీ సీట్లు కాళీ అవుతున్నాయని అప్పుడు అవకాశం ఉంటుందని కొంతమంది అనుచరులు చెబుతున్నారు. ఇప్పటికే కలమట అనుచరులు కొంతమంది శాసనసభ్యులు గోవిందరావుతో నడచి వెళ్తున్నారు. కలమటకు ఎమ్మెల్సీ టిక్కెట్ రాకపోవడం వలన ఆయన రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరం లో పడనున్నదా అన్న భావం సర్వత్రా వ్యక్తమౌతోంది

# ఎండల తీవ్రత నుంచి ఉపశమనానికి చర్యలు చేపట్టాలి

**రెడ్‌క్రాస్‌లో జీవితకాల సభ్యులను చేర్పించాలి**

**భూముల క్రమబద్ధీకరణ జి.ఓ.కు ప్రచారం కల్పించాలి**

**జిల్లా అధికారులు, తహశీల్దార్లకు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు**

విజయనగరం బ్యూరో, మార్చి 10 , మేజర్ న్యూస్ :

జిల్లాలో ప్రస్తుత వేసవి కాలంలో రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే అవకాశం వుందని, దీనిని దృష్టిలో వుంచుకొని ప్రజలకు ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తహశీల్దార్‌లను, ఎంపిడిఓలను ఆదేశించారు. ముఖ్యమైన కూడళ్లలో చలివేంద్రాల ఏర్పాటు, నీడనిచ్చే షెల్టర్ల ఏర్పాటు, పశువులకు తాగునీటి సరఫరా, పనిప్రాంతాల్లో షామియానాలు, ప్రాథమిక చికిత్స కేంద్రాలు వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతోను, వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహశీల్దార్‌లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్ వేసవిలో చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. మండలాల నోడల్ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో వేసవిలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్షించేందుకు వచ్చే వారంలో ఆయా మండలాల్లో సమన్వయ సమావేశాలు ఏర్పాటుచేసి ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్షించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు తగినంతగా అందుబాటులో వుండాలని ఆదేశించారు. వేసవిలో అగ్నిప్రమాదాలకు ఆస్కారం వున్న దృష్ట్యా అగ్నిమాపక యంత్రాలను సిద్ధంచేసి సిబ్బందిని అప్రమతంగా వుంచాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణ వైద్యం అందేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా రక్తనిధితో పాటు ఇతర సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు, జిల్లా అదికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ చెప్పారు. రెడ్‌క్రాస్‌లో జీవిత సభ్యులుగా వివిధ వర్గాల వారిని చేర్పించడం ద్వారా అధికారులు కూడా యీ సంస్థ కార్యక్రమాల్లో భాగం కావచ్చని చెప్పారు. జిల్లా అధికారులు, తహశీల్దార్‌లు రెడ్ క్రాస్‌లో జీవితకాల సభ్యులను పెద్ద ఎత్తున చేర్పించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. తహశీల్దార్‌లు ఒక్కొక్కరు కనీసం 500 మంది జీవిత సభ్యులను చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ భూముల క్రమబద్దీరకణకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.30 జారీ చేసిందని, దీనిని వినియోగించుకొని భూముల క్రమబద్ధీకరణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొనేలా యీ జి.ఓ.కు విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తహశీల్దార్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జి జాయింట్ కలెక్టర్ ఎస్.శ్రీనివాసమూర్తి, డిప్యూటీ కలెక్టర్‌లు మురళి, ప్రమీలా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# పరాకాష్టకు... ప్రచార పిచ్చి

(మొదటి పేజీ నుంచి)

అనుకున్నారు. మనోడు పనోడులా ఉన్నాడు, ఈప్రాంతానికి ప్రజలకు ఏదో ఒరగబెట్టకపోతాడా అని భావించారు. ఎంపీగా ఇప్పటికే నవమాసాలు ముగిసిపోయాయి. ఎంతసేపూ ప్రచారయావ తప్ప ఒక్కటంటే ఒక్కటైనా ఊడబొడిచిందిలేదు. ఢిల్లీలో సైకిల్ సవారీ చేస్తారు. ఏమంటే, కాలుష్య నివారణకు తానుసైతం.. అంటూ కలరింగ్ ఇస్తారు. పనీపాటా లేకపోయినా కేంద్రమంత్రులతో ఉత్తుత్తి భేటీ అవుతారు. ఫోటోలకు పోజులిచ్చి వాటిని మీడియాకు ఒదుల్తారు. సదరు ఎంపీగారు ఢిల్లీలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు అక్కడకు వెళ్తే వారు ఎవరినికలిస్తే వారితోకలసి ఆ ఫోటోలూ గ్రూపుల్లో పెట్టేస్తారు. విడిగా కేంద్రమంత్రిని కలిసి ఏం అడిగారని ఎవరైనా ఆడిగారో కలిశెట్టి వారు అక్కడ మరి కనిపించరు. తర్వాత కలిసినప్పుడు అడిగితే మర్యాదపూర్వక భేటీ అని బిల్డప్ ఇస్తుంటారు. డిల్లీలో ఉన్నన్నాళ్లు ఇదేవరస. ఇక్కడికి వేంచేసాకైనా ప్రాంతానికి ప్రజలకు ఏం కబురు మోసుకొచ్చారని ఎవరైనా అడిగితే ఉందిలే మంచీకాలం ముందూముందూనా అని సరిపెట్టేస్తుంటారు. ఇక, దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ ఏది జరిగినా, దాంతో సంబంధం లేకపోయినా ఈయనగారి ప్రెస్నోట్, ఫోటోలు రెడీ. ఫోటోలంటే ఒకటీ రెండూ కావు ఏకంగా దజనేసి ఛాయా చిత్రాలు మీడియాకు పంపి నరకం చూపిస్తుంటారు. బంధువుల ఇళ్లకు వెళ్లినా, పెళ్ళీ పేరంటానికి వెళ్లినా గుళ్లుగోపురాలు తిరిగినా ఆ ఫోటోలూ గ్రూపుల్లో అప్లోడ్ చేసేస్తుంటారు. తోచీ తోచనమ్మ తోడికోడలు చెల్లెలి పెళ్లికి వెళ్లినట్టగా, ఏపీలో ఏమీ తోచకపోతే తెలంగాణకు వెళ్తుంటారు. అక్కడ ఎవరూ కోరకున్నా, తానెవరో తెలియకపోయినా పరిచయం చేసుకొని మరీ కొందరితో ఫోటోలు దిగి వాటినీ గ్రూపుల్లోకి, మీడియాకి ఒదుల్తుంటారు. ఒక్క తెలంగాణ అనేకాదు మొత్తం 29 రాష్ట్రాల్లో ఏం జరిగినా 'సుయ్ అంటే నాకో అట్టు' అన్నట్టుగా పత్రికా ప్రకటన రిలీజ్ చేస్తారు. వాటితో మనకు సంబంధం ఏమిటని అడిగితే, మనమంతా భారతీయులం అని ఏదో కొత్త విషయాన్ని చెప్పినట్టు ఊదరగొడతారు. ఆమధ్య హైదరాబాద్ వెళ్ళిమరీ తండేల్ సినిమా దర్శక నిర్మాతలను కలిసి అభినందించి వచ్చారు. ఉత్తరాంధ్ర మాండలికాన్ని బాగా హైలైట్ చేసారని ఇక్కడికొచ్చి చెప్పుకొచ్చారు. అదేం సిత్రమోగానీ ఈయనగారు ఎంపీగా తన పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లను గాలికొదిలేసి, పబ్లిసిటీ కోసం ఎక్కడెక్కడో ఏదేదో జరిగితే అక్కడ వాలిపోవడం అలవాటు చేసుకున్నారు. ఎంపీగా ఈ తొమ్మిది నెలల్లో సాధించింది గుండు సున్నా! కాలు తొక్కినపుడే కాపురం నాటి కళ తెలుస్తుందంటారు ఆలెక్కన చూసుకుంటే ఈ ఎంపీ సారు మున్ముందు కూడా ఏదో ఒరగబెడతారనే భ్రమించక్కరలేదు. పబ్లిసిటీ ఉంటే చాలు ప్రజలు ప్రాంతం ఏమై పోతే నాకేంటి అనే ధోరణి ప్రస్తుతానికి ఆయనలో కనిపిస్తోంది. ఎన్నికల ప్రచారంలో మాటలు కోటలు దాటాయి. చేతలు గడప కూడా దాటలేదు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగురుతానన్నట్టు ఒక్కోసారి ఈయనగారి ప్రకటనలు వింటే బాబోయ్ మనజిల్లా మరో హైదరాబాద్ అయిపోతుందేమో అని భయమేస్తుంది. కట్టలుతెగిన కలిశెట్టి వారి ప్రచార యావను చూసి 'ఎవడి వెర్రి వాడికి ఆనందం 'అని సమాధానపరుచుకున్నా ఇసుమంతైనా బాధ్యత ఉండక్కర్లే అని జిల్లా వాసులు రుసరుసలాడుతున్నారు. ఇంట్లో ఈగలమోతను పెట్టుకొని బయట పల్లకీ మోత ఎందుకన్న సెటైర్లు పేలుతున్నాయి. ఎల్లయ్యకు ఎడ్లు లేవు మల్లయ్యకు బళ్ళు లేవు చందంగా ఈ తొమ్మిది నెలల్లో జిల్లాకు ప్రభుత్వం నుంచి ఒనగూరిన మేలు ఏమీలేదు. ఎంపీ హెూదాలో ప్రభుత్వాన్ని ఏదీ కోరిన దాఖలాలు లేనేలేవు. ఈయనకు వేసిన ఓటు బూడిదలో పోసిన పన్నీరు చందమయిందని ప్రజలు పశ్చాత్తాపం చెందే పరిస్థితి ఏర్పడింది. ఒంటి పూట తిన్నమ్మ కూర్చుంటే మూడుపూటలు తిన్నమ్మ మూర్చబోయిందన్న చందంగా ఇక, రాష్ట్రంలో విపక్ష ఎంపీలు సైతం తమ ప్రాంత అభివృద్ధికి అవసరమయ్యే పనులు నిమిత్తం ఇటు రాష్ట్రప్రభుత్వ పెద్దలతోపాటు కేంద్ర పెద్దలను కలుస్తుంటే, అధికార కూటమి ఎంపీ అయి ఉండికూడా ఎంపీ కలిశెట్టి మాత్రం మీనమేషాలకు పరిమితమవడంపై పెదవివిరుపులు సౌండ్ చేస్తున్నా పట్టించుకోకుండా ఫోటోలు తీయించుకున్నామా, ప్రెస్ నోట్ విడుదల చేసామా, పేపర్లలో టీవీల్లో కనిపించామా అన్నట్టుగా వ్యవహరించడం టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది. ఏడ్చేవాడికి ఎడమవైపు, కుట్టేవాడికి కుడివైపు కూర్చోకూడదని అంటుంటారు కదా, కానీ ఈ ఎంపీగారికి మాత్రం ఏవైపునా కూర్చోకూడదని డిసైడ్ అవుతున్నారు. ఎందుకలా అంటే, పబ్లిసిటీ పిచ్చి మాకు అంటకుండా ఉండడం కోసమని చెబుతుంటారు.ఇక, ప్రతిపక్ష వైసీపీ చూస్తూ ఊరుకోదుకదా. ఎంపీ గారి తీరును ఏకిపారేస్తోంది. "చుట్టమై చూడవచ్చి దయ్యమై పట్టుకున్నట్టు"అనే నానుడిని ఉటంకిస్తూ ఉతికి ఆరేస్తున్నారు. తొమ్మిది నెలల్లో ఏం సాధించారో చెప్పాలని నిలదీస్తుంటే పాపం తెలుగు తమ్ముళ్లు బిత్తరచూపులు చూడాల్సివస్తోంది. ఎందుకంటే, ఎంపీ సారు తీరు వారికీ మింగుడుపడడం లేదుమరి. ఇలాఉంటే, ఈయనగారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం వదిలిపెట్టలేదండోయ్. ఆ రాష్ట్రంలో మాతృ భాషాభివృద్ధికి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలని లేఖ రాసేసారు. అలా ఎందుకు చేశారు అని అడిగితే, మాతృ భాషాభిమానిని అని తనకుతాను సర్టిఫికెట్ ఇచ్చేసుకున్నారు. లేఖ రాస్తేరాశారుగానీ ఆలేఖను పరిశీలిస్తే దాని నిండా అచ్చుతప్పులు, భాషాదోషాలు! ఎంపీగారి మాతృభాషాభిమానం అట్టుంటది మరి. పనిలేని మంగలి పిల్లి తల గొరికినట్టు(దయుంచి సామాజిక వర్గ ప్రస్థావనగా చూడవద్దని మనవి) అనే నానుడి ఇటువంటి వాటివల్లే పుట్టిందేమో అనిపిస్తుంది. ఏమైతేనేం, పాలనమాట దేవుడెరుగు, మన ఎంపీగారు పబ్లిసిటీలో మాత్రం తనకు ఎదురేలేదని నూరుశాతం నిరూపించుకున్నారు. కలిశెట్టా..మజాకా!

# 18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు

(మొదటి పేజీ నుంచి)

స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రులు ఎమ్మెల్యేలతో స్పీకర్ అయ్యన పాత్రుడు గారు అసెంబ్లీ లో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసారు. రాజకీయ నాయకులకూ రిలీఫ్ ఉండే విధంగా పురుష ఎమ్మెల్యేలకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి పోటీలు, మహిళా ఎమ్మెల్యేలకు బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నీ కాయిట్, టగ్ ఆఫ్ వార్, వంద మీటర్ల పరుగు పందెం వంటివి. పాటలు, నాటకాలు, స్కిట్లు, నృత్యం, సోలో అభినయం తదితర సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. 20న రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. అందరు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఆహ్వానించనున్నారు.

# సమస్యలు సత్వరమే పరిష్కరించాలని 141 అర్జీలు

**జిల్లా అధికారులకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం**

(మొదటి పేజీ నుంచి)

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, హౌసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విభిన్న ప్రతిభా వంతులు, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, మైన్స్ అండ్ జియాలజి శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉండగా, ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులందరు పాల్గొన్నారు. 141 అర్జీలు స్వీకరించారు.

# ఉపమాక వెంకన్నకు హోంమంత్రి అనిత పట్టువస్త్రాలు సమర్పణ

(మొదటి పేజీ నుంచి)

స్వామి వారిని దర్శించికుంటున్నారని, గత ప్రభుత్వంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వ హయాంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రార్థించానన్నారు. తిరుమల తిరుపతి స్వామి వారి ప్రసాదం కూడా ఉపమాకలో అందుబాటులో ఉందని తెలిపారు. భక్తులకు మజ్జిగ, భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామని, ఎన్డీఏ కూటమికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు.

# ప్రభుత్వ స్వాధీనంలోకి 'హయగ్రీవ' భూములు

**విశాఖలోని 12.51ఎకరాల భూ కేటాయింపుల్ని రద్దు చేస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు**

విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్

విశాఖలోని 'హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్'కు అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన 12.51ఎకరాల భూ కేటాయింపుల్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు సోమవారం ఏపీ సర్కార్ ప్రత్యేక జీవో జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సీసీఎల్ఏ ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. వెంటనే ఆయా భూముల్ని స్వాధీనం చేసుకోవాలంటూ విశాఖ కలెక్టర్‌ను ఆదేశించింది. ఎండాడలోని సర్వే నంబర్ 92/3లో 12.51ఎకరాల భూమిని వృద్ధులు, అనాథలకు కాటేజీలు నిర్మించాలంటూ అప్పట్లో ప్రభుత్వం హయగ్రీవకు భూముల్ని కేటాయించింది. అయితే హయగ్రీవ యజమాని చిలుకూరి జగదీశ్వరుడు మాత్రం ఈ రోజుకూ సర్కార్ ఆదేశాల్ని పాటించలేకపోయారు. మరోవైపు హయగ్రీవ జగదీశ్వరుడిపై అనేక ఆరోపణలొచ్చాయి. కోర్టులోనూ లావాదేవీలు నడిచాయి. దీంతో ఆ భూముల కేటాయింపుల్ని తాజాగా ప్రభుత్వం రద్దు చేసింది. మరోవైపు అమరావతిలోనూ 13సంస్థల భూ కేటాయింపుల్ని రద్దు చేయాలంటూ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించిన విషయం తెలిసిందే.

# మేయర్.. లేదంటే రెండు డిప్యూటీ ఇవ్వండి!

కూడిన లేఖను కలెక్టర్‌కు అందజేయడం ద్వారా మేయర్ పదవిని ఆశించే ప్రయత్నంలో ఉన్నారు.

**ఇదీ పరిస్థితి**

జీవీఎంసీలో ప్రస్తుతం 65మంది కార్పొరేటర్ల వరకు కూటమి పార్టీలకు మద్దతుగా ఉన్నారు. అది కాకుండా కో%-%ఆప్షన్, ఎక్స్ అఫీషియో సభ్యులు కూడా ఆయా పార్టీలకు దన్నుగా ఉన్నారు. దీంతో మేయర్ పదవి సులభంగానే కూటమికి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీకి చెందిన నేతకే మేయర్ పదవి వస్తుందని అంతా ఆశించారు. కానీ ఇప్పుడిప్పుడే ఇక్కడ కథ మారుతోంది. మేయర్‌తో పాటు ఓ డిప్యూటీ మేయర్ పదవిని టీడీపీకి వచ్చేలా నేతలు ప్రయత్నిస్తుంటే జనసేన నేతలు ససేమిరా అంటున్నట్టు సమాచారం. మేయర్ పదవిని గాజుగ్లాసు గుర్తుపై గెలిచిన వారికే ఇవ్వాలని, రాష్ట్రంలో జనసేన పార్టీకే శతశాతం సీట్లు దక్కాయని, విశాఖలో కూడా టీడీపీ గెలవడానికి జనసేనే కారణమంటూ ఆ పార్టీ నేతలు ఉదాహారణలు చూపిస్తున్నారు. తమ పార్టీ నేతలకే మేయర్ పదవినివ్వాలంటూ ఇప్పటికే జనసేన ముఖ్యనేతలు, జనసేనాని పవన్ కల్యాణ్ దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్టు తెలిసింది. ఒక వేళ మేయర్ పదవి తప్పనిసరి పరిస్థితుల్లో టీడీపీకి అప్పగించాల్సి వస్తే మిగతా రెండు డిప్యూటీ మేయర్ పదవుల్ని మాత్రం కచ్చితంగా తమకే ఇవ్వాల్సి వస్తుందంటూ జనసేన నేతలు ఇప్పటికే అల్టిమేటం జారీ చేసినట్టు సమాచారం. దీంతో ప్రస్తుతం విశాఖలో ఆయా పదవుల కోసం టీడీపీ, జనసేన నేతల మధ్య తర్జనభర్జనలు జరుగుతున్నాయి. మరోవైపు తొలుత మేయర్‌పై విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి కూటమి నేతలకు మేయర్ పదవిని అప్పగించి ఆ తర్వాతే డిప్యూటీ మేయర్ల పదవుల్ని అప్పగించాలంటూ నేతల నుంచి డిమాండ్ వినిపిస్తోంది.

**జనసేనకు బంపర్ ఆఫర్**

విశాఖలో తాజా పరిస్థితులు విశ్లేషిస్తే జనసేన పార్టీకి బంపర్ ఆఫర్ వచ్చేటట్టు కనిపిస్తోంది. విశాఖ నగరం నుంచి ఒక డిప్యూటీ మేయర్, గాజువాక ప్రాంతం నుంచి మరో వ్యక్తికి ఇంకో డిప్యూటీ మేయర్ పదవి ఇప్పించాలని నేతలు తమ కోరికను బయట పెట్టినట్టు తెలుస్తోంది. మేయర్ పదవిని జనసేనకే ఇవ్వాల్సి వస్తే సిటీలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నేతకే ఇవ్వాలంటూ జనసేన పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు. మేయర్ పదవిని టీడీపీకి ఇవ్వాల్సి వస్తే సీనియర్ నేత, ఎప్పటి నుంచో వినిపిస్తున్న పేరుకు ఇవ్వాలని, రెండు డిప్యూటీ మేయర్ పదవుల్ని మాత్రం తమకే ఇవ్వాలని కూడా జనసేన పార్టీ కార్యకర్తలు తమ కోరికను అధిష్టానం వద్ద బయట పెట్టినట్టు సమాచారం. మొత్తానికి మేయర్ విషయమై ఈ నెల 18తర్వాత పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. అదే సమయంలో కౌన్సిల్ కూడా నిర్వహించేందుకు నేతలు సమాలోచనలు జరుపుతున్నారు.

# విద్యుత్ శాఖలో నకిలీ ధ్రువపత్రాల ప్రకంపనలు

**....గత ఐదేళ్ల లో నియామకాలపై విజిలెన్స్ నిఘా.....**

**....ఇప్పటికే పలుచోట్ల గుర్తింపు, తొలగింపు.....**

చీపురుపల్లి మార్చి 10 మేజర్ న్యూస్:

విద్యుత్ శాఖలో నకిలీ ధ్రువపత్రాల ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే కొంతమంది ఆపరేటర్లకు చెందిన ఐ టి ఐ ధ్రువపత్రాలు నకిలీలవిగా గుర్తించి వి తొలగించడం వారిపై క్రిమిల్ చర్యలు తీసుకోవడం జరిగింది. అందులోని భాగంగానే గత ఐదేళ్లుగా నియామకాలు పొందిన విద్యుత్ సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ ల ఐ టి ఐ ధ్రువపత్రాలు పరిశీలించి నివేదికను అందజేయాలని ప్రభుత్వం గత ఏడాది అక్టోబర్ లో ఉత్తర్వులు జారీచేసింది. అందుకనుగుణంగానే విద్యుత్ విజిలెన్స్ అధికారులు నియామకాలు పొందిన విద్యుత్ సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ ల ధ్రువపత్రాలు పరిశీలన నిమిత్తం సంబధిత సంస్థల కార్యాలయాలకు పంపి నివేదిక తయారు చేస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగా ఫిబ్రవరిలో పరిశీలన ప్రారంభించి శ్రీకాకుళం జిల్లా రణస్థలం, నరసన్నపేట ప్రాంతాల్లో ఉన్న విద్యా సంస్థల్లో చదివిన వారి ధ్రువపత్రాలు పరిశీలన జరిపారు. ఇప్పటికే చీపురుపల్లి మండలం గచ్చులవలస సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్, రామతీర్థం కి చెందిన సచివాలయం గ్రేడ్ 2 జూనియర్ లైన్ మెన్, డెంకాడ, శ్రీకాకుళ జిల్లాలో బాతువ లో ఇద్దరు, రణస్థలం లో ఒక షిఫ్ట్ ఆపరేటర్ లను తొలగించారు. కాగా కడప జిల్లాలో నకిలీ ధ్రువపత్రాల ద్వారా జరిగిన నియామకాలపై అక్కడి నాయకులు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా 2019 మే నుంచి 2024 జూలై వరకు ఐ టి ఐ ధృవపత్రాల ద్వారా విద్యుత్ శాఖలో నియామకాలు పొందిన వారు అందజేసిన ధ్రువపత్రాలు నకిలీవో కాదో పరిశీలన జరపాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

**..... ఉలిక్కిపడ్డ ఆర్ ఈ సి ఎస్ ఎనర్జీ సహాయకులు.....**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖలో ఐ టి ఐ ధ్రువపత్రాల ద్వారా నియామకాలు పొందిన వారి ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందన్న విషయం వెలుగులోకి రావడంతో స్థానిక ఆర్ ఈ సీ ఎస్ లో ఎనర్జీ సహాయకులుగా ఉద్యోగాలు పొందిన 59 మందిలో కొందరు ఉలిక్కి పడ్డారు. ఇప్పటికే గత ప్రభుత్వంలో విజిలెన్స్ అధికారుల పరిశీలనలో తాము అందజేసిన ధ్రువపత్రాలు నకిలీవని కొంతమందివి గుర్తించిన విషయం గుర్తుచేసుకుని ఆందోళన చెందుతున్నారు. కాగా కూటమి ప్రభుత్వం మరలా విజిలెన్స్ తనిఖీలు చేస్తే తమ భవితవ్యం ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ కూటమి ప్రభుత్వం హయాంలో రెస్కో లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టింది. అందులో 15 మంది వరకు నకిలీ ధ్రువపత్రాలు అందజేసి ఉద్యోగాలు పొందినట్టు గుర్తించినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. వాటిలో కాన్పూర్ కి చెందిన పండిట్ మదన్ మోహన్ మాలవ్య విద్యా సంస్థ నుంచి సర్టిఫికెట్ లు తెచ్చినవారిలో మెరకముడిదాం మండలంలో ఏడుగురు విధులు నిర్వహించగా, మరో ఇద్దరు గరివిడిలో పనిచేస్తున్నట్టు తెలిసింది. 2012 లో మూసి వేయబడిన పండిట్ మదన్ మోహన్ మాలవ్య ఐ టి ఐ నుంచి ధ్రువపత్రాలు తీసుకురాగా మరొకరు కృష్ణా జిల్లా కోనూరు కి చెందిన విజయభారతి ఐ టి ఐ సంస్థ నుంచి సర్టిఫికెట్ అందజేశారు. గరివిడి మండలంలో ఏడుగురు ఉద్యోగుల్లో పండిట్ మదన్ మోహన్ మాలవ్య నుంచి ఇద్దరు, బలిజిపేట పి ఎస్ ఎన్ ఐ టి ఐ నుంచి ముగ్గురు, అనకాపల్లి కి చెందిన శ్రీ వెంకటేశ్వర ఐ టి ఐ, పెందుర్తికి చెందిన లక్ష్మి ఐ టి ఐ నుంచి ఒకొక్కరు ధ్రువపత్రాలు తీసుకువచ్చినట్టు తెలిసింది. చీపురుపల్లి లో విధులు నిర్వహిస్తున్న ఎనర్జీ సహాయకుల్లో ఒకరు అందజేసిన పెందుర్తి కి చెందిన ఉమాభారతి ట్రైనింగ్ సెంటర్ లో పొందిన ఐ టి ఐ ధ్రువపత్రాలు కూడా నకిలీవే నని తెలుస్తుంది. గత వైసీపీ ప్రభుత్వంలో విజిలెన్స్ నివేదికలో పది మంది వరకు అందజేసిన ధ్రువపత్రాలు మాత్రమే నకిలీవని గుర్తించగా ప్రస్తుతం జరిపిన ధ్రువపత్రాల పరిశీలనలో 15 మంది వరకు నకిలీ ధ్రువపత్రాలు అందజేసి ఉద్యోగాలు పొందినట్టు గుర్తించారు. అయితే ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో, ఎటువంటి చర్యలు తీసుకుంటుందో లేదా గత ప్రభుత్వం మాదిరిగా చూసి చూడనట్టు వ్యవహరిస్తుందో నని స్థానికులు లోతుగా పరిశీలిస్తున్నారు.

# పట్టణంలో పీ-4 సర్వే ని పక్కాగా చేపట్టాలి

## -సర్వే నమోదును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్



ఆమదాలవలస, మార్చి 10, మేజర్ న్యూస్

ఆమదాలవలస మునిసిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో నిర్వహిస్తున్న పీ-4 సర్వే ని పక్కాగా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ సూచించారు. ఆమదాలవలస పట్టణంలో 13వ వార్డు, మెయిన్ రోడ్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న సర్వే నమోదును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8 నుంచి ప్రారంభమైన సర్వేను వేగవంతంగా చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి సర్వే సిబ్బంది పక్కా ప్రణాళికతో ప్రతిరోజు సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. సర్వే నమోదు పై ఇప్పటికే శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా జాగ్రత్తగా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజా భాగస్వామ్యంతో ప్రతి ఇల్లు పేదరికం అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా నిర్మూలించేందుకు ఈ సర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆర్థికంగా, పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడుగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. కావున ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో సిబ్బంది ఈ సర్వేను పూర్తి చేయాలని తెలిపారు. సర్వే చేసే సిబ్బందికి ప్రజలు సహకరించి సర్వే వివరాలను అందజేయాలని సూచించారు. ఈ పరిశీలనలో శానిటరీ సెక్రెటరీ బమ్మిడి సింహాచలం ఉన్నారు.

# రియల్టర్ల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి.

## -టెక్కలి ఆర్డీఓ కు పిర్యాదు చేసిన దేశం నేత రాంబాబు.



కొత్తూరు మార్చి 10(మేజర్ న్యూస్ )

కొత్తూరు మండలం లోని నేరడి రెవిన్యూ పరిధి లో ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ దారుల నుండి కాపాడాలని టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి కి మెట్టూరు కు చెందిన చుక్కా రాంబాబు పిర్యాదు చేసినట్లు తెలియజేశారు. పిర్యాదు కాపీలను పత్రికలకు అందజేశారు. నేరడి రెవిన్యూ పరిధి లోని సర్వే నెంబర్ 108/7లోసుమారు 0.76 సెంట్లు డి పట్టా భూమి కొంత మంది నుండి తక్కువ ధర కు, నిబంధనలకు వ్యతిరేకంగా తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్ వేసి తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని రాంబాబు ఆర్డీఓ కు తెలియ జేశారు.ప్రభుత్వ భూమిని వారివద్ద నుండి అక్రమమార్గంలో తీసుకొని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ భూమిలో అక్రమం గా వేసిన లే అవుట్ పై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని రాంబాబు కోరారు. ఈ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఇండ్లు లేని పేదలకు చంద్రన్న కాలనీ లో స్థలాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# రేపు ఆశీల వసూల నిర్వహణకు బహిరంగ వేలం పాట



ఆమదాలవలస, మార్చి 10, మేజర్ న్యూస్

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రోజువారి మార్కెట్, కమేళా, చింతాడ వారపు సంతలకు సంబంధించి ఆశీలు వసూలు చేసేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీన బుధవారం ఉదయం 10-30 గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ వేలం పాట నిర్వహించబడునన్నారు. ఆసక్తిగల పాటదారులు ఈ వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఉమాకామేశ్వర స్వామి కళ్యాణం

సరుబుజ్జిలి, మార్చి 10, మేజర్ న్యూస్




సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో వంశధార నది తీరం వద్ద ఉన్న శ్రీ ఉమా కామేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. క్రోధి నామ సంవత్సర శుద్ధ ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు గంగవరపు వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. ఉదయం శివలింగానికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ విగ్రహాలకు కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజల్లో గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

# సంతృప్తి చెందేలా అర్జీ పరిష్కరించబడాలి

## -అర్జీదారుల సమస్యలపై జాప్యం వహిస్తే సహించబోం-పీజీఆర్ఎస్ కు అందిన 136 వినతులు-జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులపై అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 136 మంది అర్జీదారుల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు త్వరితగతిన పరిష్కారం కావాలని అన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని పేర్కొన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను అధికారులు క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి పరిశీలించాలని సూచించారు. పారదర్శకంగా విచారణ చేసి, ఆపై అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ విజ్ఞప్తులపై నిర్లక్ష్యం పనికిరాదని, జాప్యం జరిగితే సహించ బోమని తెలిపారు. అలాగే దిగువ స్థాయి అధికారులను పంపి మొక్కుబడిగా పరిష్కారం చేస్తే ఉపేక్షించబోమని అన్నారు. వచ్చిన ప్రతి అర్జీని అధికారులు పరిశీలించి, ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని, సరైన పరిష్కారం కాక, అర్జీ మరలా రీ ఓపెన్ అయ్యే పరిస్థితి తలెత్తరాదని కలెక్టర్ తేల్చిచెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అందిన విజ్ఞప్తులు :పాచిపెంట మండలం కీరంగి నుంచి గ్రామ సర్పంచ్ సోముల లచ్చయ్య అర్జీని అందజేస్తూ, తమ మండల పరిధిలోని చెక్ డ్యాములు పాడై నందున, వ్యవసాయానికి సాగునీరు అందడం లేదని, కావున చెక్ డ్యాము లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. పాలకొండ మండలం వాటపాగు నుంచి రాజాం దుర్గా ప్రసాదరావు దరఖాస్తును అందిస్తూ, తమ గ్రామంలోని సర్వే నెం.42-37లో తన వాటాగా సంక్రమించిన భూమిలోని 5 సెంట్లు గొర్లె గౌరీనాయుడు కబ్జా చేశారని, తనకు న్యాయం చేయాలని కోరారు.సాలూరు మండలం పెద్దవలస నుంచి కంచూరి బంగార్రాజు వినతి పత్రాన్ని అందిస్తూ, తమ గ్రామంలోని తన భూమి అన్యాక్రాంతం అయినందున, తనకు తగిన న్యాయం చేయాలని కోరారు. జియ్యమ్మవలస మండలం చిన్నమేరంగి నుంచి ఇనపకుర్తి సాయిగీత కలెక్టర్ కు దరఖాస్తును అందిస్తూ, వ్యవసాయ డిప్లొమా చేసిన తనకు తగిన ఉద్యోగం ఇప్పించాలని కోరారు.గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర నుంచి పతివాడ రమణమ్మ అర్జీని ఇస్తూ, తన వాటా కింద రావాల్సిన భూమిని తనకు ఇప్పించాలని కోరారు. మక్కువ మండలం శంబర నుంచి అక్కెన సూర్యనారాయణ వినతి పత్రాన్ని అందజేస్తూ, సాలూరు మండలం మావుడి రెవిన్యూ సర్వే నెం.173, 175/2, 178/7ల కింద జారీచేసిన రెవిన్యూ రికార్డులపై విచారణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ, ఇంచార్జి జేసీ కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారులు కె.రాబర్ట్ పాల్,బి.శ్యామల, డా.ఎస్.మన్మధరావు, ఓ.ప్రభాకరరావు, కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు,డ్వామా, ఐసీడీఎస్ పీడీలు కె.రామచంద్రరావు, డా. టి.కనకదుర్గ, బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్,వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహన రావు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల డిమాండ్స్ సాధన కోసం ఈ నెల 12, 13 తేదీల్లో చలో ఢిల్లీ

## -చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ -విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ



విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్

బీసీల న్యాయమైన డిమాండ్స్ సాధన కోసం తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశాఖ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు బోగి రమణ చెప్పారు.జాతీయ బి.సి. సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ బి.సి. సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బీసిల డిమాండ్స్ కోసం ఈ నెల 12, 13 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు ప్రకటించారు. డాబాగార్డెన్స్ లోని విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో చలో ఢిల్లీ పోస్టర్ ను బీసీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఓబీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వే షన్ కల్పించాలని, బీసీ మహిళల కు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పెట్టాలన్నారు. కేంద్రంలో ఓబీసీలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు లో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ బీసీలకు పెద్ద పీట వేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ బీసీల పట్ల వారి డిమాండ్స్ పట్ల సానుకూలంగా వున్నారన్నారు. బీసీ ఉద్యమ నేత పితాని ప్రసాద్ మాట్లాడుతూ బీసీ డిమాండ్స్ పై న్యూఢిల్లీలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మార్చి 12న ఢిల్లీలోని ఆంధ్రా భవన్లో బీసీ మేధావుల రౌండ్ టేబుల్ సమావేశం, రెండో రోజున బీసీ మహిళా రిజర్వేషన్ బిల్లుపై సదస్సు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు వీటితో పాటు బీసీ జనగణన, చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలి విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ సభ్యులు జి ఎ నారాయణరావు మాట్లాడుతూ బోగి రమణ బీసీ సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. ఆర్థికాభివృద్ధి సాధించి నప్పుడే బీసీలు అభివృద్ధి సాధించినట్టు అని పేర్కొన్నారు.బీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నా బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదన్నారు.బీసీల ఆశలు, అశయాలు అక్కడే చచ్చిపోతు న్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు.వీటికి పరిష్కారం చూపాలన్నారు. మీడియా సమావేశం లో వావిలపల్లి శ్యామ్ సుందర్ నాయుడు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# 18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు

## -స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో సమావేశమైన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి - సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చ- సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రులు ఎమ్మెల్యేలు



నర్సీపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్

బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనసభ్యులకు మార్చి 18, 19, 20 తేదీల్లో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు పట్ల క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రులు ఎమ్మెల్యేలతో స్పీకర్ అయ్యన పాత్రుడు గారు అసెంబ్లీ లో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసారు. రాజకీయ నాయకులకూ రిలీఫ్ ఉండే విధంగా పురుష ఎమ్మెల్యేలకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి పోటీలు, మహిళా ఎమ్మెల్యేలకు బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నీ కాయిట్, టగ్ ఆఫ్ వార్, వంద మీటర్ల పరుగు పందెం వంటివి. పాటలు, నాటకాలు, స్కిట్లు, నృత్యం, సోలో అభినయం తదితర సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. 20న రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. అందరు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఆహ్వానించనున్నారు.

# అర్జీలు సత్వరమే పరిష్కరించాలని

## -141 అర్జీలు స్వీకరించారు -జిల్లా అధికారులకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం



శ్రీకాకుళం,మార్చి,10, మేజర్ న్యూస్:

అర్జీలు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సర్వే అండ్ లాండ్ రికార్డులు, హౌసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విభిన్న ప్రతిభా వంతులు, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, దేవదాయ శాఖ, మైన్స్ అండ్ జియాలజి శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉండగా, ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులందరు పాల్గొన్నారు. 141 అర్జీలు స్వీకరించారు.

# ఉపమాక వెంకన్నకు హోంమంత్రి అనిత పట్టువస్త్రాలు

## -ఘనంగా వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభం



నక్కపల్లి, మార్చి 10, మేజర్ న్యూస్

ఉపమాకలో వేంచేసిన వేంకటేశ్వర స్వామికి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీవారి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ఆమె స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో మంత్రికి నాయకులు, దేవస్థాన అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాల్ని పండితులు అందజేశారు. అనంతరం భరత నాట్య కళాకారుల్ని మంత్రి అనిత ఘనంగా సత్కరించారు. హోం మంత్రి ఆర్థిక సహాయంతో ఉపమాక ఆలయం వద్ద మజ్జిగ, క్యాలెండర్లు పంపిణీ చేశారు.హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని.. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించికుంటున్నారని, గత ప్రభుత్వంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వ హయాంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు. వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రార్థించానన్నారు. తిరుమల తిరుపతి స్వామి వారి ప్రసాదం కూడా ఉపమాకలో అందుబాటులో ఉందని తెలిపారు. భక్తులకు మజ్జిగ, భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామని, ఎన్డీఏ కూటమికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు.

# ఎండల తీవ్రత నుంచి ఉపశమనానికి చర్యలు చేపట్టాలి

## -రెడ్‌క్రాస్‌లో జీవితకాల సభ్యులను చేర్పించాలి -భూముల క్రమబద్దీకరణ జి.ఓ.కు ప్రచారం కల్పించాలి-జిల్లా అధికారులు, తహశీల్దార్లకు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విజయనగరం బ్యూరో, మార్చి 10 , మేజర్ న్యూస్ :



జిల్లాలో ప్రస్తుత వేసవి కాలంలో రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే అవకాశం వుందని, దీనిని దృష్టిలో వుంచుకొని ప్రజలకు ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తహశీల్దార్‌లను, ఎంపిడిఓలను ఆదేశించారు. ముఖ్యమైన కూడళ్లలో చలివేంద్రాల ఏర్పాటు, నీడనిచ్చే షెల్టర్ల ఏర్పాటు, పశువులకు తాగునీటి సరఫరా, పనిప్రాంతాల్లో షామియానాలు, ప్రాథమిక చికిత్స కేంద్రాలు వంటి ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతోను, వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహశీల్దార్‌లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్ వేసవిలో చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. మండలాల నోడల్ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో వేసవిలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై సమీక్షించేందుకు వచ్చే వారంలో ఆయా మండలాల్లో సమన్వయ సమావేశాలు ఏర్పాటుచేసి ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్షించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు తగినంతగా అందుబాటులో వుండాలని ఆదేశించారు. వేసవిలో అగ్నిప్రమాదాలకు ఆస్కారం వున్న దృష్ట్యా అగ్నిమాపక యంత్రాలను సిద్ధంచేసి సిబ్బందిని అప్రమతంగా వుంచాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణ వైద్యం అందేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా రక్తనిధితో పాటు ఇతర సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు, జిల్లా అదికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ చెప్పారు. రెడ్‌క్రాస్‌లో జీవిత సభ్యులుగా వివిధ వర్గాల వారిని చేర్పించడం ద్వారా అధికారులు కూడా యీ సంస్థ కార్యక్రమాల్లో భాగం కావచ్చని చెప్పారు. జిల్లా అధికారులు, తహశీల్దార్‌లు రెడ్ క్రాస్‌లో జీవితకాల సభ్యులను పెద్ద ఎత్తున చేర్పించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. తహశీల్దార్‌లు ఒక్కొక్కరు కనీసం 500 మంది జీవిత సభ్యులను చేర్పించాలని సూచించారు.ప్రభుత్వ భూముల క్రమబద్ధరకణకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.30 జారీ చేసిందని, దీనిని వినియోగించుకొని భూముల క్రమబద్ధీకరణకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొనేలా యీ జి.ఓ.కు విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తహశీల్దార్‌లను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జి జాయింట్ కలెక్టర్ ఎస్.శ్రీనివాసమూర్తి, డిప్యూటీ కలెక్టర్‌లు మురళి, ప్రమీలా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ

పాలకొండ, మేజర్ న్యూస్



మార్చి 12వ తేదీన జిల్లా కేంద్రంలో తలపెట్టిన యువత పోరు పోస్టర్ ను పాలకొండ లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ,మాజీ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి ఆవిష్కరించారు.వీరితో పాటు వైస్ ఛైర్మన్ రౌతు హనుమంతరావు ,కౌన్సిలర్ సభ్యులు వెలమల మన్మధ రావు , నీలాపు శ్రీనివాసరావు, దుంపల చిన్ని గారు, సర్పంచ్ ఉపేంద్ర ఉన్నారు

## పేక్ పొజిషన్ సర్టిఫికేట్లు జారీ పై దర్యాప్తు చేయండి.

### -జిల్లా కలెక్టర్ కు మెట్టూరు కు చెందిన వ్యక్తి పిర్యాదు.



కొత్తూరు మార్చి 10(మేజర్ న్యూస్ )

కొత్తూరు మండలం మెట్టూరు పంచాయితీ నేరడి రెవిన్యూ ప్రభుత్వ భూమికి పేక్ పొజిషన్ సర్టిఫికేట్లు జారీ పై దర్యాప్తు జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మెట్టూరు కు చెందిన చెందిన తొగరాన సింహాచలం అనే వ్యక్తి జిల్లా కలెక్టర్ కు సోమవారం గ్రీవెన్స్ లో పిర్యాదు చేశారు.స్థానిక యస్ సి వీధికి అనుకోని ఉన్నా ప్రభుత్వ భూమిని గతంలో బత్తిలి జయమ్మ , మరియు కొంత మంది ఆక్రమించు కొన్నారని, ఆ స్థలానికి పాత తేదీలతో మండల సర్వేయర్ పేక్ పొజిషన్ సర్టిఫి కేట్లు జారీ చేశారని పిర్యాదు లో పేర్కొన్నారు. మండల సర్వేయర్ అక్రమాల పై దర్యాప్తు జరిపి పేక్ సర్టిఫి కేట్లు రద్దు చేయాలని ఆధారాల తో కూడిన పిర్యాదు చేశారు. అదేవిధంగా మెట్టూరు సెంటర్ లో గల చెరువు ఆక్రమణ దారులకు కూడ పొజిషన్ సర్టిఫి కేట్లు జరీచేశారని కలెక్టర్ కు గ్రీవెన్స్ లో పిర్యాదుదారుడు సింహాచలం వివరించారు. బత్తిలి జయమ్మ అనే వ్యక్తికీ సర్వే నంబర్ 144/1 లో మూడు సెంట్లు భూమికి 10/5/19 తేదిన యం ఆర్ ఓ సంతకం పోర్జరీ చేసి పొజిషన్ సర్టిపికేట్ జారీ చేశారని దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరారు మండల సర్వేయర్ అక్రమాల పై జరిపి జారీ చేసిన పేక్ పొజిషన్ సర్టిఫికెట్లు రద్దుకు చర్యలు చేపట్టి అక్రమాలకు పాల్పడుతున్న సర్వేయర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సింహాచలం పిర్యాదు లో పేర్కొన్నారు.

## ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలని రామ్మోహన్ లేఖ

మేజర్ న్యూస్, శ్రీకాకుళం బలగ..



శ్రీకాకుళం జిల్లాలో ఫిషింగ్ హార్బర్,మరియు రెండు ఫిషింగ్ జెట్టీలు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి సర్బానంద్ సోనోవాల్ కు మంత్రి రామ్మోహన్ నాయుడు లేఖ రాశారు. తన నియోజకవర్గం శ్రీకాకుళంలో 197 కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతం ఉన్నదని , 230 కి పైగా గ్రామాలు ప్రజలు మత్స్య సంపద పైనే ఆధారపడి ఉన్నారని వివరించారు. సంతబొమ్మాలి మండలం భావనపాడు వద్ద ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి సోనోవాల్ తో వివరించారు.

## పీజు పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ



ఆమదాలవలస, మార్చి 10, మేజర్ న్యూస్

ప్రభుత్వ ఏర్పడి ఎనిమిది నెలలు అయినప్పటికీ ఏ ఒక్క విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ అందలేదని వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస వైయస్సార్ పార్టీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తలతో కలిసి ఫీజులు పై పోరుబాట పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ న ఫీజులపై నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గం కార్యకర్తలు అందరూ హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి అజంతా కుమారి, గురుగుబెల్లి శ్రీనివాసరావు, బొడ్డేపల్లి పద్మజ, రమణమూర్తి, పొడుగు శ్రీనివాసరావు, కూన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పంటలు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



పాలకొండ, మేజర్ న్యూస్

మండలంలో పలు గ్రామాలు గిరిజన పండించిన పంటలు ప్రభుత్వం కొనుగోలు చేయాలని గిరిజన సంఘ నాయకులు భానుచందర్ చంప తదితరులు సోమవారం తాసిల్దార్ పీ బాల మురళీకృష్ణ కలిసి వినతిపత్రం ఇచ్చారు 80 బస్తా జీడి పిక్కలు 16000 కి జిసిసి ద్వారా కొనుగోలు చేయాలన్నారు గిరిజనుల నివాసం ఉంటున్న ఈ ప్రాంతంలో ఉన్నత చదువులు చదువుకునే విధంగా పీజీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు ప్రాథమిక పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతులు చదువుతున్న విద్యార్థులకు మూడు నుండి 6 కిలోమీటర్లు పరిధిలో మోడల్ స్కూల్ లోకి తరలించే ప్రతిపాదన విరమించుకోవాలన్నారు పాలకొండలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలన్నారు జంపర్ కోట రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు

## రోగుల చెంతకే ఎక్స్ రే మిషన్

### -రూ. 30 లక్షల విలువైన ఎక్స్ రే మిషన్ ప్రారంభం -పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :

గిరిజన ప్రాంతాల్లోని క్షయవ్యాధి రోగుల చెంతకే సంచార ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా విరాళంగా అందించిన సంచార ఎక్స్ రే మిషన్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో క్షయవ్యాధి గ్రస్తులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. అటువంటి వారందరూ ఇకపై ఎక్స్ రే కొరకు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి రావలసిన అవసరం లేదని, ఈ మిషన్ ద్వారా రోగుల ఇంటి వద్దనే ఎక్స్ రే తీసుకునే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. శరీరంలోని ఏ భాగాన్ని అయిన ఎక్స్ రే తీసుకోవచ్చని, దీంతో రోగులకు సేవలు మరింత సులభతరం అవుతుందని అన్నారు. రూ.30 లక్షల విలువ గల ఈ యూనిట్ ను షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కమాండర్ వై.ఫణీంద్ర విరాళంగా అందించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఆయనకు అభినందనలు కలెక్టర్ తెలిపారు.

## పాలకొండ టీడీపీ కార్యాలయం లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక. ఇంచార్జ్ పడాల.భూదేవి



పాలకొండ, మేజర్ న్యూస్

టీడీపీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ నియోజకవర్గ కార్యాలయం లో గ్రీవెన్స్ నిర్వహించటం జరిగిందిఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పడాల భూదేవి తో పాటు సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, ఖండాపు వెంకటరమణ , అరకు పార్లమెంట్ తెలుగుదేశం యువత అధ్యక్షులు వారాడ .సుమంత్ నాయుడు, టీడీపీ పాలకొండ టౌన్ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు, నియోజకవర్గం నాలుగు మండలాలు, మరియు టౌన్ పరిధిలో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్నారు.ముఖ్యంగా గృహనిర్మాణం పథకం లో భాగంగా గృహాలు మంజూరు చేయాలనీ, పొడుకో వ్యవసాయానికి పట్టాలు కల్పించాలని, పెన్షన్స్ కల్పించాలని, %చీ=జు+ూ% ద్వారా రహదారులు, చెక్ డ్యామ్స్ కల్పించాలని అర్జీలు ఇవ్వటం జరిగింది. భూదేవి గారు మాట్లాడుతూ అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి సమస్యలు సత్వరమే పరిస్కారం చేసే విధంగా కృషి చేస్తామని, అలాగే రోడ్లు, చెక్ డ్యామ్ ల గురించి గౌరవ కలెక్టర్ తో మాట్లాడి పరిష్కరానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ అర్జీలను పార్టీ కార్యాలయం ద్వారా ఫాలోప్ చేయటం జరుగుతుందని తెలిపారు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు

## సీఎస్ఆర్ కింద వసతి గృహాలకు యుబీఐ ఫర్నిచర్ వితరణ

### -జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :

పార్వతీపురంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో వినియోగార్థం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఫర్నిచరును అందజేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కార్పొరేట్ సామాజిక భాధ్యత ( సీఎస్ఆర్ ) కింద లక్ష రూపాయలు విలువైన 4 బీరువాలు, 4 టేబుళ్ళు, 4 విజిటింగ్ చైర్స్, 20 నీల్ కమల్ కుర్చీలను విరాళంగా అందించినట్లు చెప్పారు. యుబీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఫర్నిచర్ వితరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యాన జరిగింది. ఈ సందర్భంగా యుబీఐ శ్రీకాకుళం ప్రాంతీయ కార్యాలయం అధికారులు ఫర్నిచర్ ను కలెక్టర్ కు అందజేశారు. వసతి గృహాలకు ఫర్నిచర్ ను అందజేయడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

## "యువత పోరు" కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

### -నిరుద్యోగ యువత,తల్లి దండ్రులు పాల్గొని విజయవంతం చేయాలి.



పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో 12వ తేదీన తలపెట్టే యువత పోరు కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ కూడా రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేక ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా య-ువతను అలానే ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ తేదీన "యువత పోరు" కార్యక్రమం చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో వచ్చే 12వ తేదీన భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో "యువత పోరు" పాస్టర్లు విడుదల చేయడం జరిగినది అని పార్వతీపురం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు క్యాంపు కార్యాలయంలో తెలియజేశారు.యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో గల పార్వతిపురం అర్బన్, రూరల్, సీతానగరం మరియు బలిజిపేట మండలాల వైసీపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సోమవారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన యువత పోరు పాస్టర్ విడుదల కార్యక్రమం అనంతరం మీడియా ద్వారా పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులను, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని తెలిపారు. 12వ తేదీన ఉదయం 10 గంటలకు వైయస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై భారీ ర్యాలీగా ప్రారంభమై నడుచుకుంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్కు మెమోరాండం సమర్పించడం జరుగుతుంది అని తెలిపారు. అలానే రేపు అన్ని మండలాల కేంద్రాలలో యువత పోరు పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, పార్వతీపురం అర్బన్ మరియు మండలం పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బోమ్మి రమేష్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏస్ శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షఫీ, రాష్ట్ర పార్టీ ఇంటలెక్చువల్ ఫారం ఉప కార్యదర్శి సిద్ధార్థ జగన్నాథం, జిల్లా పార్టీ కార్యదర్శులు, జిల్లా నియోజకవర్గ స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ ఏర్పాటు సూర్య కదనానికి స్పందన

పార్వతీపురం రూరల్ మార్చి 10 (మేజర్ న్యూస్):



మండలంలోని సంఘం వలస పంచాయితీ సీతంపేట గిరిజన గ్రామంలో దాహార్తిపై ఇటీవల ""సూర్య దినపత్రిక" ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం కదిలింది. ఆర్డబ్ల్యూఎస్ జెఈ బసవరాజు గ్రామంలో పర్యటించి నెలకొన్న సమస్యలు గుర్తించారు. గ్రామానికి త్రాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన పైప్ లైన్లను ఏర్పాటు చేశారు. అధికారుల దృష్టిలోకి తీసుకువెళ్లి రక్షిత మంచినీటి పథక నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే త్రాగునీరు వృధా కాకుండా గ్రామానికి సరఫరాయి కుళాయిల వద్ద టాప్లను ఏర్పాటు చేశారు .గ్రామంలో రానున్న వేసవిలో నీటి ఎంతటి లేకుండా పూర్తి చర్యలు చేపడతామని రక్షిత మంచినీటి పథకం యొక్క బోర్ ను ఉపయోగించుకొని త్రాగునీరుకు ఇబ్బంది పడకుండా ఉండాలని గ్రామస్తులకు సూచించారు.

## ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి

### -జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, సోమవారంజిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త,అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా డి.సి.ఆర్.బి. ఎస్సై ఫక్రుద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డయేరియా అదుపులో ఉంది: డి ఎం హెచ్ ఓ

### -తాళ్ల బురిడీలో పర్యటించిన వైద్య బృందం -వైద్య శిబిరంతో పరీక్షలు



పార్వతీపురం రూరల్ మార్చి 10 ( మేజర్ న్యూస్):

మండలంలోని తాళ్ల బురిడీ గ్రామంలో డయేరియా ప్రబలడంతో విషయం తెలుసుకున్న వైద్య అధికారులు కదిలారు. సోమవారం స్వయంగా డిఎంహెచ్ఓ ఎస్ భాస్కరరావు తన సిబ్బందితో గ్రామంలో పర్యటించారు. డోకి శీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యరాలు ఐశ్వర్య ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించే బాధితులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. అంతేకాకుండా అధికారుల సూచనల మేరకు ఎక్కడికక్కడ పారిశుధ్య పనులు నిర్వహించారు . డయేరియా ప్రబలడానికి గల కారణాలపై అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అన్వేషణ చేపట్టారు. గత రెండు రోజుల నుంచి గ్రామంలో ని ఎస్సీ కాలనీ, సుమంత్ పురం కాలనీ పాత బజార్ మద్ది వీధి లలో నివసిస్తున్న వారికి విరోచనాలు వాంతులు జరిగాయి దీంతో విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందించారు ఆదివారం రాత్రికి పరిస్థితి తీవ్రతరం కావడం బాధితుల సంఖ్య పెరగడంతో సబ్ సెంటర్ పరిధిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అయితే డయేరియా ప్రబలడానికి ఇటీవల జరిగిన వివాహ వేడుకలే కారణంగా భావిస్తున్నారు. అలాగే గత కొద్దిరోజులుగా గ్రామంలో చేపల విక్రయాలు జరుగుతున్నాయి. ప్రజలు ఆహార నియమావళి పాటించకుండా, ఇష్టానుసారంగా మాంసాహారాలు తోపాటు వివాహ వేడుకల్లో పాల్గొన్న మూలంగా ఆహార కలుషిత మూలంగానే ప్రబలిందని ఇప్పటికే వైద్య అధికారులు ఒక అంచనాకు వచ్చారు. ఎంపీడీవో జీవీ రావడం మూర్తి ఆదేశాల మేరకు ఎక్కడికక్కడ రక్షిత మంచినీటి పథకాల వద్ద నమూనాల సేకరణతో పాటు క్లోరినేషన్ వంటివి చేశారు. అలాగే గ్రామంలో గల ప్రతి వీధుల్లో కాలువలను నిండిపోయిన పూడికలను తొలగించి ఎక్కడికక్కడ బ్లీచింగ్ జలుతున్నారు. అదుపులో వచ్చేంత వరకు ప్రత్యేక దృష్టి తీసుకోవాలని, సిబ్బందికి సూచించారు. అలాగే వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని అన్నారు.

## వైద్య పరీక్షలకు వచ్చి... గర్భిణీల అవస్థలు

### -వైద్యురాలి కోసం ఎండలో ఎదురుచూపులు




పార్వతీపురం రూరల్ మార్చి 10 (మేజర్ న్యూస్):

మండలంలోని డోకిసీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి పరీక్షల కోసం వచ్చిన గర్భిణీలకు అవస్థలు తప్పడం లేదు. సమయానికి పీహెచ్సీలో వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో నిండు గర్భిణీలు ఎండలో వైద్యురాలి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం గర్భిణీలు అన్న మానవతా దృక్పథం కూడా లేకుండా వైద్య సిబ్బంది వారిని ఎండలో చెట్లు కింద ఉంచారు. ఈ సంఘటన సోమవారం డోకి శీల పీహెచ్సీ ఆవరణలో జరిగింది. వివరాల్లోకెళ్తే పిహెచ్సి పరిధిలో అనేక గిరిజన తండాలకు సంబంధించి వైద్య సేవలు అందించాలి. అందుకోసం ప్రభుత్వం ఇద్దరు వైద్యుల్ని నియమించింది. వీరిలో ఒక్కర మహిళ వైద్యురాలు కాగా, మరొకరు ఫ్యామిలీ డాక్టర్. అయితే ఇటీవల తాళ్ల బురిడీ గ్రామంలో డయేరియా విజృంభించడంతో సోమవారం జిల్లా వైద్యాధికారి భాస్కరరావు అక్కడ పర్యటనకు వచ్చారు. విషయం తెలుసుకున్న పిహెచ్సి వైద్యులు ఇద్దరు కూడా నిబంధన ప్రకారం అక్కడికి హాజరై వైద్య శిబిరం నిర్వహించి డయేరియా బాధితులకు సేవలు అందించారు. పీహెచ్సీ ను ,వైద్యం కోసం వచ్చే రోగులను, వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీలను మరిచి వారిని గాలికి వదిలేసారు. దీంతో వైద్యం కోసం వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులు వైద్యులు లేక వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వీటితోపాటు ఆశా వర్కర్ల సహాయంతో మా శాంతపు పరీక్షలకు వచ్చిన గర్భిణీలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ పీహెచ్సీ పరిధిలో అనేక గిరిజన గ్రామాలు పంచాయతీలు ఉన్నాయి. ఇందులో సోమవారం టేకులోవ, జిల్లేడు వలస, సంధి వలస, గ్రామాలకు చెందిన కెల్ల సుశీల, కే శ్రావణి తదితర గర్భిణీలు వైద్య పరీక్షల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. వీరికి ఆశ వర్కర్లు కే లక్ష్మీ, కరి లక్ష్మి లతో కలిసి పీహెచ్సీ తీసుకు వచ్చినప్పటికీ వైద్యులు లేకపోవడంతో వారు చేసేదేమీ లేక నిరాశతో వెనుతిరిగారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి రాకపోకలు చేసేందుకు వందల రూపాయలు ఖర్చవుతుండడంతో అసలే గిరిజనులు కావడంతో ఆర్థిక ఇబ్బందులతో ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరకు డిఎంహెచ్ఓ పర్యటన ముగించుకొని పీహెచ్సీ వైద్యులు ఐశ్వర్య అక్కడికి వెళ్లే లోపు గర్భిణీలు ఇంటి ముఖం పట్టారు. ఏది ఏమైనా ఎవరో ఒక వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు పరీక్షలు నిర్వహిస్తే మంచి జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

# వైకాపా వ్యవస్థాపక దినోత్సవంకు ఏర్పాట్లు

**-ఖడ్గవలస జంక్షన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం -మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు వెల్లడి - పాల్గొననున్న మన్యం జిల్లా వైకాపా అధ్యక్షులు పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి...**



గరుగుబిల్లి,మార్చి10,మేజర్ న్యూస్:

ఈనెల 12వ తేదీన మండల పరిధి లోని ఖడ్గవలస జంక్షన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామం లో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో నిర్వహించ నున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం లో పార్వతిపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు తోపాటు, మాజీ శాసనసభ్యులు మరియు మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి హాజరుకానున్నారని కన్వీనర్ అచ్యుతరావు వెల్లడిం చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఖడ్గవలస జంక్షన్ లోని డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించనున్నారని తెలిపారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరు కావాలని అచ్యుతరావు కోరారు.

# పి4 సర్వేను వేగవంతం చేయాలి

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి -18వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ద్వారా కార్యక్రమం- నిర్దేశించిన సమయంలోగా సర్వే పూర్తి చేయాలి**



గరుగుబిల్లి, మార్చి10,మేజర్ న్యూస్:

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పి4 సర్వే ప్రక్రియను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని కొత్త పల్లి గ్రామములో చేపడుతున్న పి 4 సర్వేను సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక సాధి కారత చేకూర్చడం, వారి జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయడం పీ4 విధాన లక్ష్య మని వివరించారు. పి4 లక్ష్య సాధ నకై చేపడుతున్న సర్వే కార్యక్రమం ను యుద్ధ ప్రాతపదికన పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. పేదల అవసరాలను గుర్తించి, వారి సమ గ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూప కల్పనకు ఈసర్వే దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం కుటుం బాలు అందుకుంటున్న పథకాలపై ఈసర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరిం చిన డేటా ఆధారంగా ఇంటి అవస రాలకు అనుగుణంగా సమర్థవం తమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి తెలిపారు. పి4 సర్వేకు సంబంధిం చిన సమాచారమును కుటుంబా లకు వివరించి కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరి మితులతో కచ్చితమైన సమాచా రాన్ని యాప్‌లో పొందుపరచిన 27 ప్రశ్నల ద్వారా సేకరించాలని తెలియ జేశారు. సర్వే చేస్తున్న సమయంలో ఆయా కుటుంబాల వారికి ఏమైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉం టుందన్నారు. ఆయా శాఖల సమ న్వయంతో సమిష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని పేర్కొ న్నారు. ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యంగా వచ్చే ఐదు సంవ త్సరాల్లో పేదరిక నిర్మూలనకు అవ సరమైన చర్యలు చేపట్టడం జరుగు తుంద న్నారు. ఈవిధానంపై ప్రజల అభి ప్రాయం వెబ్ పోర్టల్ ద్వారా అత్యధిక సంఖ్యలో సేకరించాలని పేర్కొ న్నారు. ఈపరిశీలనలో ఎంపీడీవో కార్యాలయం జూనియర్ సహాయ కులు ఎన్ కులశేఖర్, గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో హిందువులపై జరిగిన దాడికి నిరసనగా ధర్నా

**-ధర్నాలో పాల్గొన్న మండల బిజెపి నాయకులు పెద్దిరెడ్డి అశోక్, టి రాము, సురేష్ -ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు**




గరుగుబిల్లి,మార్చి10,మేజర్ న్యూస్:

అన్నమయ్య జిల్లా రాయచోటిలో హిందువులపై జరిగిన దాడికి నిర సనగా పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో సోమవారం విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ, ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమమును చేపట్టారు. ఈధర్నా కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ తో పాటు బిజెపి నాయకులు తుమ్మగుంట రాము, పెంట సురేష్, తదితరులు పాల్గొన్నారు. రాయ చోటిలో హిందువులపై జరిగిన దాడి కి నిరసనగా చేపట్టిన ధర్నా కార్య క్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రమును అందజేశారు.

## సత్య సాయి బాబా అనుగ్రహంతో 60 మంది గర్భిణీలకు ఉచిత అన్న ప్రసాదం.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 10 (మేజర్ న్యూస్).



శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా అనుగ్రహంతో సోమవారం జియ్యమ్మ వలస మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు శ్రీ సత్యసాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో 60మంది గర్భిణీ స్త్రీలకు భోజనాలను అందించారు. ప్రతినెల ఏదో ఒక రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మహిళలకు ఉచితంగా శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో భోజనాలను అందిస్తున్నామని సత్యసాయి సేవా సమితి సభ్యులు కోలక నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ కు చెందిన వైద్యులు, సిబ్బంది భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు ప్రతి రైతుకు చేరాలి

**-ఖరీఫ్ ప్రణాళికలు తయారీపై శిక్షణ కార్యక్రమం -ప్రకృతి వ్యవసాయ రీజనల్ తీమొటిక్ లీడ్ కె ప్రకాష్ -సుస్థిర ఆదాయాభివృద్ధి ప్రణాళికలు తయారీ వల్ల ప్రయోజనం -రీజనల్ టెక్నికల్ అధికారి జిహేమ సుందం**



గరుగుబిల్లి, మార్చి 10, మేజర్ న్యూస్:

ప్రకృతి వ్యవసాయ సార్వ త్రిక సూత్రాలు ప్రతి రైతుకు చేరాలని ప్రకృతి వ్యవసాయం రీజనల్ తిమోటిక్ లీడ్ కె ప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని తోటపల్లిలో కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన 130 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఖరీఫ్ ప్రణాళిక తయారిపై 3 రోజుల శిక్షణా కార్యక్రమంను సోమవారం నుంచి ప్రారంభించారు. ఈశిక్షణా కార్యక్ర మమును రీజనల్ తిమోటిక్ లీడ్ కె ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భం గా కె ప్రకాష్ మాట్లాడుతూ ఉత్త రాంధ్ర తీర ప్రాంత పరిధిలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న,మరియు చేయాలని అనుకునే రైతులు మొదటిగా రానున్న ఖరీఫ్ లో చేయవలసిన ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలను ప్రతి రైతుకు చేరేలా పనిచేయాలని తెలిపారు. ఇందులో ముఖ్యమైన సూత్రం నవధాన్యాలు సాగు అని సుమారు 30 రకాల విత్తనాల మిశ్ర మం (పచ్చిరొట్ట విత్తనాలు, పప్పు ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, చిరు ధాన్యాలు, నూనె గింజలు,ఆకు కూరలు, కూరగాయలు, తీగ జాతు లు విత్తనాలు) ఒక ఎకరాకు 10 నుంచి 15 కేజీలు తొలకరి జల్లులు ముందు వేసుకోవడం వలన భూమిలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయన్నారు. ప్రధాన పంటకు అవసరమైన అన్ని రకాల పోషకాలు పుష్కలంగా లభించడంతో పాటు, పురుగులు, తెగుళు తట్టుకునే శక్తి కలిగి ఉంటాయని, రైతులు ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరగడానికి అవకాశం కలుగుతుందన్నారు. నవధాన్యాలు సాగుతో కలుపు తగ్గి నేల గుళ్ళబారుతుందని అన్నారు. ఖరీఫ్ ప్రణాళిక లో ప్రతి రైతు వారి కుటుంబ సభ్యులతో కలసి చర్చించి ప్రణాళికలు రూపొందించిన అనం తరం సమాచారమ-ను ఊర్వీ యాప్ లో నమోదు చేయాలని, సార్వత్రిక సూత్రాలలో గల ఇతర సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని, రైతులు వద్ద వున్న నవదాన్యాలు, లేని విత్తనాలను మహిళా సంఘాలు లేదా ఎఫ్.పి. ఓ సహకారంతో సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయం ప్రాధాన్యత లేని అంశంగా అందరూ చూస్తున్నారని భవిష్యత్తులో ఆహార ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయి ఆహార కొరత ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. ఇప్పటి విద్యార్థులకు బియ్యం ఎక్కడ నుండి లభిస్తుందని అడిగితే సూపర్ మార్కెట్ నుండి లభిస్తుంది అనే పరిస్థితి వచ్చిందని, అందువల్లనే ఈతరానికి మనం తినే ఆహారం ఎక్కడ నుండి వస్తుంది తెలి యాలి అంటే వారికి బాల్యంలోనే వ్యవసాయ సాగుపట్ల అవగాహన కల్పించాలని ఇందు కోసం సిలబస్ రూపొందిస్తున్నామని తెలిపారు. అదే విధంగా చిన్నప్పటి నుంచి పంచ భూతాలు స%శీ%రక్షించడం , పని అను భవం, ఆరోగ్య కరమైన ఆహార పదార్థాలు పండించడం, ఖర్చులు తగ్గి దిగుబడులు పెరిగే విధానం తెలుసు కోవడం మొదలైన అంశా లపై అవగాహన కోసం పాఠశాల మరియు అంగన్వాడీ ప్రాంగణాలలో కిచెన్ గార్డెన్ వేసుకోవడం వాటి నుండి వచ్చిన ఉత్పత్తులను మధ్యా హ్నం భోజనం పథకంలో వినియోగిం చుకోవడం వలన ఆరోగ్యాలు బాగుం టాయన్నారు. ఇందుకు ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇదిగో ఇదిగో ధాన్యపు గింజ తొక్క వలిస్తే బియ్యపు గింజ పప్పుతో వండితే పప్పన్నం,బెల్లం కలిపితే పరమాన్నం, ఇలాంటి చిన్న చిన్న గేయాలను విద్యార్థులకు పరి చయడం చేయడం ద్వారా ఆహారం ఎక్కడనుండి వస్తుందో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలి పారు. ఈసందర్భంగా బడి తోటల పెంపకం విధానాలు మరియు విద్యా ర్థులకు అనువైన ప్రకృతి వ్యవసాయ గేయాలు, పాటల పుస్తకాలను 120 మందికి అందజేశారు. వీటి ద్వారా పంటలు, పంటలను ఆశించే పురు గులు, తెగుళ్ళు మొదలైనవి విద్యా ర్థులు నేర్చుకోగలుగుతారని డాక్టర్ పారినాయుడు వివరించారు. రీజనల్ టెక్నికల్ అధికారి జి హేమసుందర్ మాట్లాడుతూ ఖరీఫ్ ప్రణాళిక తయా రు చేసే సమయంలో కార్యకర్తలు వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ మొదలైన వారి సహా యంతో పలురకాల పండ్ల మొక్కలు, గోశాలలు, చేప పిల్లలు పెంపకం, ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద పెద్ద గట్టులు వేసుకొని దానిపై పంటలు పండించడం ఇలా అన్ని శాఖల సమన్వయంతో సుస్థిర ఆదాయాభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక తయారు చేయడం వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బడి నుండి పొలం బడికి సిలబస్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ, ఎన్. ఏఫ్. ఏ లు గొల్లు అన్న పూర్ణ, శారద, తిరుపతి, ముస లయ్య, దేవిప్రసాద్,అంబోజి, సత్యం నారాయణ,మాష్టర్ ట్రైనీ లు, స్వామినాయుడు, శ్రీరామ్, నర సింహ, నిర్మల, మూడు మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులతో సమావేశం నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారి.



సీతానగరం మార్చ్ 10 మేజర్ న్యూస్:

మండలం పణుకుపేట లో రైతులతో మండల వ్యవసాయ అధికారి అవినాష్ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు కు రబీ పంట నమోదు సామాజిక తనికీ లో భాగంగా రబీ లో చేసిన పంట నమోదు రైతులు సమక్షం లో రైతులు వేసిన పంట పేరు విస్తీర్ణం చదివి వినిపించి ఏమైనా తప్పు ఒప్పులు ఉన్నాయా లేదా సరి చూసుకోవాలని తెలియచేసారు%ూ% అలాగే రైతులు ఏపీ ఎఫ్ ఆర్ నందు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలియచేసారు ఇప్పటివరకు 9583 రైతులు సీతానగరం మండలం లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఏఈ ఓ రైతులు పాల్గొన్నారు

## ఫర్నిచర్ నెపంతో పరీక్ష కేంద్రం రద్దు చేయడం అన్యాయం

**-గత నలబై ఏళ్లుగా ఫర్నిచర్ లేని పాఠశాల సీతానగరం జడ్పీహెచ్ - శాశ్వత ఫర్నిచర్లను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టరుకు వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు**



సీతానగరం 10 మేజర్ న్యూస్ :

మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ కేంద్రంగా గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఎత్తివేయడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.డేవిడ్ అన్నారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎం శ్యాం ప్రసాద్ కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల 1982 స్థాపితం నుండి ఈనాటి వరకు ఎటువంటి ఫర్నిచర్స్ కేటాయించకుండా ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని విమర్శించారు. అదే సందర్భంలో మండల కేంద్రంగా ఆనాటి నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కేంద్రంగా మంచి గుర్తింపు పేరు ప్రత్యర్థులుగా నిలిచిందని, చుట్టుప్రక్కల అనేక పాఠశాలల నుండి పరీక్ష కేంద్రానికి చాలా ఉత్సాహంగా హాజరయ్యేవారని, నేడు త్రి మెన్ కమిటీ నివేదిక ఆధారంగా ఫర్నిచర్లు లేనందున పరీక్ష కేంద్రం అనవసరం లేదన్నట్టు జిల్లా అధికారులకు నివేదించడంతో పరీక్ష కేంద్రాన్ని పూర్తిగా రద్దు చేశారని, ఇది వందలాది విద్యార్థులకు భవిష్యత్తని తెలిపారు. మండల కేంద్ర పాఠశాల అభివృద్ధి కొరకు ఉపాధ్యాయులు ఉమ్మడిగా పాఠశాలలో ఫర్నిచర్స్ లేనప్పటికీ ఇతర పాఠశాలల నుండి ఫర్నిచర్స్ తీసుకుని వచ్చి పరీక్ష కేంద్రాన్ని నిర్వహించే వారని, నేడు అదే విధంగా పరీక్ష నిర్వహిస్తామని హెడ్మాస్టర్ తెలిపినప్పటికీ పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఎత్తివేయడం హేయమైన చర్యని ఆందోళన వ్యక్తం చేశారు. ఫర్నిచర్స్ లేకుంటే ప్రత్యామ్నాయ మార్గంతో పరీక్ష కేంద్రాన్ని నిర్వహించలే తప్ప, ఫర్నిచర్స్ లేనందుననే నెపంతో సెంటర్ను ఎత్తివేయడం దుర్మార్గమని మండిపడ్డారు. మండల కేంద్రంగా నిలిచిన ఈ పాఠశాలకు నలబై ముడేళ్లుగా ఫర్నిచర్స్ ను కేటాయించకుండా పాఠశాలను నిర్వహించిన విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి, నేటి విద్యార్థులు బలి కావడం బాధాకరమని వాపోయారు. కావున ఇకనైన పాఠశాల అన్ని తరగతులకు శాశ్వత ఫర్నిచర్లను ఏర్పాటు చేయాలని, రానున్న విద్యా సంవత్సరం నుండి యధావిధగా పరీక్ష కేంద్రాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

# పెద్దూరులో ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి

**-వేతనదారులకు కనీస వేతనం అందాలి -పనులు జరిగే ప్రదేశంలో మంచినీటి సౌకర్యం,టెంట్ లు ఏర్పాటు చేయాలి- ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయించాలి**



గరుగుభిల్లి, మార్చి 10, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి సోమవారం పరిశీలించా రు. ఈసందర్భంగా పనుల్లో పాల్గొం టున్న వేతన దారులకు సంబంధిం చిన మస్తర్లను ఎంపీడీవో పైడితల్లి పరిశీలించిన అనంతరం తగు సూచ నలు సలహాలు అందజేశారు. అనం తరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడు తూ పనులు జరుగుతున్న ప్రదేశాల లో ముందుగా సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులు కొలతలు ఇవ్వాలని పేర్కొన్నారు. కనీస వేతనం ప్రతి ఒక్కరికి అందాలని, ఈమేరకు ఉపాధి హామీ పథకం సిబ్బంది వేతనదారులకు అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. పనులు జరిగిన వెంటనే బిల్లులు అప్ లోడ్ చేయాలని తద్వారా సకాలంలో వేతనాల చెల్లింపులకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యం లో పనిచేసే చోట నీడ ఉండే విధం గాను, త్రాగునీటి సౌకర్యం కల్పిం చాలని తెలిపారు. ఈపరిశీలనలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాండం తొలుచు పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఏవో కొల్లి తిరుపతిరావు రైతులకు సూచన,**

పాచిపెంట, మార్చి 10, మేజర్ న్యూస్:



వరి పంటలో కాండం తొలిచు పురుగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో చెరుకుపల్లి గ్రామంలో సోమవారం వరి పంటల క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ సాధారణంగా రబి సీజన్లో వరి పంట సాగు జనవరి నెల చివరలో ప్రారంభం అవుతుందని అలా వరి నాట్లు ఆలస్యంగా వేసినట్లయితే కాండం తొలుచు పురుగు ఆశిస్తుందని తెలిపారు. కాబట్టి రైతులు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెరుకుపల్లి గ్రామంలో వ్యవసాయ గ్రామ సహాయకులు కే నాగమణితో కలిసి వరి పంటలను పరిశీలిస్తూ పీక పురుగు లేదా కాండం తొలుచు పురుగు వరి పంటలను ఆశించిందని తల్లి రెక్కల పురుగు ఆకు చివర భాగంలో గుంపులుగా గుడ్లు పెట్టడం పిల్ల పురుగులు గుడ్ల నుండి పొదిగిన తర్వాత కాండం మొదలుకు చేరి వేర్ల నుండి నీటి పోషకాలు అందకుండా చేయడంతో కాండం గొట్టంలాగా తయారవుతుందని తెలిపారు. దీని నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందును లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని లేదా అగ్ని అస్త్రం ఎకరానికి ఐదు లీటర్లు పిచికారి చేసుకోవాలని పంట బాగా తడిచేటట్టు చూడాలని తెలిపారు. అంతేకాకుండా ఎం టి యు 1010 రకానికి అక్కడక్కడ అగ్గి తెగులు సోకిందని నివారణకు ట్రై సైకలాజోల్ అనే మందును లీటర్ నీటికి ఒక మిల్లీ లీటర్ మందు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ దశలో పిక పురుగులు నివారించుకోకపోతే కంకి వచ్చిన తర్వాత గింజలు నిండుకోకుండా ఉండడం వలన కంకి వస్తుందని అప్పుడు నష్టపరిమితే అధికంగా ఉంటుందని కాబట్టి పిలక దశలోనే నివారించుకోవాలని తెలిపారు.

## పార్వతీపురం మన్యం జిల్లాలో కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది.

**-శాసనసభలో కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి.**

గుమ్మలక్ష్మీపురం, మార్చి 10, (మేజర్ న్యూస్).



పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన ప్రాంతం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అసెంబ్లీలో సోమవారం ప్రస్తావించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి రూ.8,159 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు కేటాయిస్తున్నామని అన్నారు. ఐటిడిఎ ద్వారా ట్రైకర్ రుణాలు,డ్రిప్ ఇరిగేషన్ పనులకు సంబంధించి నిధులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే మన్యం జిల్లాలో ఉన్న 544 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిమిత్తం ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని కోరారు. మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి గిరిజనులకు కేటాయించిన నిధులు తమ ఇంటి ప్రహరీ గోడ నిర్మాణానికి వినియోగించుకున్నారని ఆరోపించారు.

## జీడి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలి.

**-జిసిసి ద్వారా కొనుగోలు చేయాలి-ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.**

గుమ్మలక్ష్మీపురం, మార్చి 10, (మేజర్ న్యూస్)



గిరిజనులు పండిస్తున్న జీడి పంట కు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కోశాధికారి మండంగి రమణ కోరారు. సోమవారం మండల తాసిల్దార్ శివన్నారాయణ కు గిరిజన సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన్యం జిల్లా లో ఎక్కువ శాతం మంది గిరిజనులు జీడి పంటనే నమ్ముకొని ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. వేలాది ఎకరాల్లో జీడి పంట దిగుబడి వస్తున్నా ప్రభుత్వం కొనుగోలు లేక దళారులతో తీవ్రంగా నష్ట పోతున్నరని అన్నారు. గుమ్మలక్ష్మీ పురం, కురుపాం మండలాల్లో జీడి కొనుగోలు కేంద్రాలు, ప్రాసెసింగ్ యూనిట్లు చేయాలని, గిడిజనులకు ఉపాధి కల్పించాలని కోరారు. అలాగే గుమ్మ లక్ష్మీపురం ఏజెన్సీలో గిరిజనులకు మెరుగైన వైద్యం అందడం లేదని, దీంతో వైద్యం కోసం పార్వతిపురం, విశాఖపట్నం వంటి దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. దీంతో గిరిజనులకు ఆర్థిక భారం తప్పడం లేదన్నారు. స్థానికంగా మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన సేవలు అందించాలని కోరారు. గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో వారు చదువును మధ్యలోనే మానేస్తున్నారని అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో బీఈడీ, డైట్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మండంగి శ్రీనివాసరావు, బిడ్డిక శంకరరావు, బిడ్డిక అడిత్తు, పువ్వల తిరుపతరావు ఉన్నారు.

# బాలికల ఆశ్రమం లో ఘనంగా జ్యోతి రాయి పూలె జన్మదిన వేడుకలు



సీతంపేట మార్చి 10 మేజర్ న్యూస్

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు జ్యోతి రాయిపూలె జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హెచ్ ఎం వసంత లక్ష్మి, హెచ్ డబ్ల్యూ ఓ పి అమల ఆధ్వర్యంలో జ్యోతిరాయి పూలె పులదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పన్న, ముద్దు, పద్మశ్రీ, ఊర్వశి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఈశ్వర ఆలయానికి 60 లక్షల విలువ చేసే 20 సెంట్లు స్థలం విరాళం

## -ఈశ్వర ఆలయ నిర్మాణానికి స్థలం విరాళం -నైదాన కుటుంబాన్ని అభినందిస్తున్న గ్రామస్థులు



పాచిపెంట,మార్చి,10, మేజర్ న్యూస్:

మండలంలోని మాతుమూరు గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రక్కన ఉన్న 20 సెంట్లు జిరాయితీ భూమిని ఈశ్వర ఆలయ నిర్మాణానికి ఆగ్రామానికి చెందిన నైదాన కుటుంబం విరాళంగా ప్రధానం చేశారు. సెంటు భూమి ఉన్నా అవసరాల నిమిత్తం అమ్ముకొనే ఈ రోజుల్లో దైవభక్తితో విరాళంగా ఇవ్వడం పట్ల ఆ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న ప్రస్తుత ధరల ప్రకారం 20 సెంట్లు భూమి సుమారు 60 లక్షల రూపాయలు వరకు ఉంటుంది. మాతుమూరుకు చెందిన మాజీ సర్పంచ్ నైదాన భారతి %ఃౖ/శీ% నైదాన త్రినాధరావు ఏకైక అభిప్రాయంతోనే లక్షల రూపాయలు విలువచేసే స్థలాన్ని ఈశ్వర ఆలయ నిర్మాణానికి అప్పగించామని స్థల దాత భారతి తనయుడు హైకోర్టు లాయరు నైదాన శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ మేరకు సోమవారం విరాళంగా ఇచ్చిన స్థలంలో గ్రామస్థులు నవధాన్యాలు జల్లారు. అలాగే గ్రామ పెద్దలు నిర్ణయం మేరకు మే నెల 9న ఈశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయుటకు హైకోర్టు లాయర్ నైదాన శ్రావణ్

# కుమార్ దంపతులు నిర్ణయించారు.

## -ఘటన స్థలంలో మృతి చెందిన కారు డ్రైవర్-మరో ఇద్దరికి తీవ్ర గాయాలు -నుజ్జు నుజ్జు అయిన కారు ముందు భాగం -కేసు నమోదు చేసిన ఎస్ఐ పి రమేష్ నాయుడు



గరుగుబిల్లి,మార్చి10,మేజర్ న్యూస్:

కారును లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం పార్వతీపురం పాలకొండ ప్రధాన రహదారి పరిధిలోని సుంకి జంక్షన్ వద్ద సోమవారం పార్వతీ పురం నుంచి గుమ్మలక్ష్మీపురం సమీపంలోని గుమ్మ వెళుతున్న కారును ఖడ్గవలస నుంచి పార్వతీ పురం వైపు కర్రల లోడుతో వెళు తున్న లారీ బలంగా ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. ఈఘటనలో కారు డ్రైవర్ కె హరిప్రసాద్ (29) స్టీరింగ్ మధ్య ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా కారు లో ఉన్న ఎల్ గౌరీశంకర్, బి శ్రీనులకు తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై రమేష్ నాయుడు తెలిపారు. ఈమేర కు క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి తరలించ డం జరిగిందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామ న్నారు. అదేవిధంగా మృతదేహము ను పోస్టుమార్టం పార్వతిపురం జిల్లా ఆసుపత్రికి తరలించామన్నారు.

# గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

## - ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, మార్చి 10, మేజర్ న్యూస్:

మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో గల ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించాలని అధికారులందరూ ముఖ్యంగా వేసవిలో నెలలో ఒక్క రోజు కూడా ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఆయన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు పలువురు ఉద్యోగులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయని వడదెబ్బలు తగలకుండా ప్రజలందరినీ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వారికి త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అదేవిధంగా పశువులు, కోళ్లు, తదితర యానిమల్స్ బర్డ్స్ ఎండ తీవ్రతను బట్టి తీసుకోవలసిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజలకు తెలియపరచాలని ఆయన అన్నారు అదేవిధంగా ఈనెల 15వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని దానిలో గడిచిన మూడు నెలల్లో గ్రామాల్లో జరిగిన ప్రగతిని రాబోయే మూడు నెలలు ఆయా గ్రామాల్లో నిర్వహించబోయే పనులు ప్రగతిని ప్రజా ప్రతినిధులకు వివరించవలసి ఉంటుందని వాటి వివరాలను ప్రతి ఒక్కరూ పొందుపరచుకొని సమావేశానికి అందరూ హాజరు కావాలని ఆయన అన్నారు అంతేకాకుండా గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జవాబులను మీ వద్ద ఉండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఈ ఓ పి ఆర్ డి ఓ సూర్యనారాయణ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ డి ఎస్ శేఖర్ రావు, ఎం ఏ ఓ కే శిరీష, వెలుగు ఏపిఎం ఏ రత్నకుమార్, ఐ సి డి ఎస్ పిఓ కే రాజ్యలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎసిఎల్ ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలి

నెల్లిమర్ల, మార్చి 10, మేజర్ న్యూస్:

అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆదేశాలు మేరకు గ్రాట్యుటీ ఇప్పించాలని తహశీల్దార్ సుదర్శన రావుకి నెల్లిమర్ల జూట్ మిల్ రిటైర్డు కార్మికులు సోమవారం వినతిపత్రం అందించారు. నెల్లిమర్ల జ్యూట్ మిల్ యాజమాన్యం గ్రాట్యుటీ చెల్లించాలని కోరుతూ 20 మంది కార్మికులు జిల్లా ఎసిఎల్ ని ఆశ్రయించగా ఇందులో 10 మందికి గ్రాట్యుటీ చెల్లించాలని ఆయన ఆదేశించారని చెప్పారు. ఇందులో ఇప్పటికే ఇద్దరు కార్మికులు చనిపోయారని చెప్పారు. 2023 సంవత్సరంలో గ్రాట్యూటీ చెల్లింపులు చేయాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకూ అతీగతి లేదని వాపోయారు. తక్షణమే గ్రాట్యూటీ చెల్లింపులు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

## - ఎంపీపీ అంబళ్ల సుధారాణి




నెల్లిమర్ల, మార్చి 10, మేజర్ న్యూస్:

గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ అంబళ్ల సుధారాణి వెల్లడించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 10 నుంచి ఏప్రిల్ 26వ తేది వరకూ క్రాష్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, ఎంపీడీఓ రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల వినతి



నెల్లిమర్ల, మార్చి 10, మేజర్ న్యూస్:

ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నెల్లిమర్ల మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ రామకృష్ణ రాజుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రకాల సర్వేలు చేపట్టాలని ఇబ్బంది పెడుతోందన్నారు. సెలవు దినాల్లో కూడా పనులు అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పనుల ఒత్తిడితో తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నామని కార్యదర్శులు ఎంపీడీఓ దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు లెంక తౌడు, ప్రధాన కార్యదర్శి కె బంగారాజు, వైస్ ప్రెసిడెంట్

# కార్యదర్శుల సంఘం రాష్ట్ర సహ కార్యదర్శిగా తౌడు



నెల్లిమర్ల, మార్చి 10, మేజర్ న్యూస్:

ఏపీ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం జాయింట్ సెక్రటరీగా లెంక తౌడు ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నారు. తౌడు ప్రస్తుతం నెల్లిమర్ల మండలం కొండగుంపాం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే నెల్లిమర్ల మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన తౌడును ఎంపీడీఓ రామకృష్ణ రాజు, ఈవోపీఆర్డీ శంకర జగన్నాథం, కార్యాలయ ఏఓ సుదర్శనం, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి బంగారాజు తదితరులు అభినందించారు.

# దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా నూతన అధ్యక్షురాలిగా పెంటపాటి రుక్మిణి నియామకం



విజయనగరం టౌన్, మార్చి 10, మేజర్ న్యూస్:

దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షురాలిగా ప్రముఖ న్యాయవాది పెంటపాటి రుక్మిణిని నియమించినట్లు జాతీయ చైర్మన్ బి వెంకటేశ్వర్ రాజు తెలియచేసారు. సీనియర్ న్యాయవాది అయిన రుక్మిణి ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు బాధిత మహిళలకు సంబంధించిన కేసులలో ఒక న్యాయవాదిగా వారికి సలహా సహకారాలు అందించడం జరిగిందని,ఇకపై జిల్లాలో ఎలాంటి మహిళా సమస్యలు ఉన్న వెంటనే స్పందించి వారికి తగు న్యాయం చేయాలని సూచించారు.నూతన అధ్యక్షురాలు రుక్మిణి మాట్లాడుతు తనపై పూర్తి నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు చైర్మన్ కి జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణి కి ఆమె కృతజ్ఞతలు తెలియజేసి, జిల్లాలో బాధిత మహిళలకి అండదండ గా వుంటూ వారి సమస్యలపై నిరంతర%శీ పోరాడుతానని అన్నారు. జిల్లాలో అన్నీ నియోజక వర్గాల్లో, అన్నీ మండలాల్లో కమిటీలు నియమిస్తున్నట్లు ఆమె చెప్పారు.

# ఉత్తరావల్లిలో రెండు పూరిల్లు దగ్ధం.!

## -తక్షణ సహాయంగా 10 కేజీల బియ్యం.! రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్.!



మెరకముడిదాం మార్చి 10 మేజర్ న్యూస్.

మెరకముడిదాం మండలం ఉత్తరావల్లి గ్రామంలో సోమవారం గొర్లె. శ్రీరాములు తండ్రి అప్పలనాయుడు, చేపేన.గౌరమ్మ భర్త రాములుకు చెందిన రెండు పూరిళ్ళు విద్యుత్ షార్ట్ సక్యూట్ వల్ల కాలి పోయినట్లు మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్ తెలిపారు. వీరికి తక్షణ సహాయంగా 10 కేజీల బియ్యం ను పంపిణీ చేశారు. వీరు ఇరువురు తూర్పు కాపు కులం నకు చెందిన వారని ఎమ్మార్వో తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రెండు వినతులు.



విజయనగరం కార్పోరేషన్, మార్చి 10, మేజర్ న్యూస్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం రెండు వినతులు వచ్చాయి. విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి కమిషనర్ పల్లి నల్లనయ్య హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఇంజనీరింగ్ విభాగం నుండి ఒకటి, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ఒకటి వినతులు వచ్చాయి. వాటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఆయా విభాగాల అధిపతులకు ఆదేశించామని చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో ప్రతి ఒక్కరు ఆస్తి, ఖాళీ స్థలములు పన్నులు, కుళాయి చార్జీలు, డిఎన్డ్ఓ ట్రేడ్ లైసెన్సులను తక్షణమే చెల్లించాలని ప్రజలకు సూచించారు. నగరాభివృద్ధికి ప్రజలు చెల్లించిన పన్నులే ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ టి. రాయల్ బాబు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి,అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 6వ తరగతిలో ప్రవేశ పరీక్ష కు దరఖాస్తులు స్వీకరణ.!

## -పాఠశాల ప్రిన్స్ పాల్ డివియస్ అరుణ.!

మెరకముడిదాం మార్చి 10 మేజర్ న్యూస్.




మెరకముడిదాం మండలం గర్భాం ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఉత్తీర్ణత పరీక్షను 20-4-2025 న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డిపిఎస్ అరుణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆరవ తరగతిలో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు 31- 3 2025 తేదీ లోగా ఆన్లైన్లో %ఆఆఆ.ఖజూఎం.ఖజూఏటంం.ఆఅ% లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓసి, బిసి అభ్యర్థులు అయితే 1-9- 2013నుండి 31-8-2015 మధ్య వయస్సు కల వారై ఉండాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే 1-9-2011నుండి 31-92015 మధ్య వయసు కలవారై ఉండాలన్నారు. దరఖాస్తు తో పాటు ఓసి,బిసి అభ్యర్థులు అయింతే 150 రూపాయలు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే 75 రూపాయలు రుసుమును చెల్లించాల్సి ఉంటుందని ప్రిన్స్ పాల్ తెలిపారు.

# యువత పోరు కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలి:

## - వైఎస్సార్ సీపీ శ్రేణులు కు మాజీ ఎమ్మెల్యే శంబంగి పిలుపు:



బొబ్బిలి మార్చి 10: మేజర్ న్యూస్:

మార్చి 12 వ తేదీన నిర్వహించే యువత పోరు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేసిన బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగిలి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న యువతి పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కు మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం యువత పోరు సంభందించిన పోస్టర్ ను పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా కేంద్రంలో 12వ తేదీన చేపట్టనున్న యువత పోరు కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ కూడా రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేక ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను,అలానే ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ తేదీన యువత పోరు కార్యక్రమం చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు విజయనగరం జిల్లా కేంద్రంలో ఈ నెల 12వ తేదీన భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం బొబ్బిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత పోరు గోడపత్రికలను పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. బొబ్బిలి నియోజకవర్గం బొబ్బిలి,బాడంగి,తెర్లాం,రామభద్రపురం మండలాల యువత పోరు కార్యక్రమానికి వైసీపీ శ్రేణులకు నిరుద్యోగ యువతీ యువకులను,విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయాలని తెలిపారు. 12వ తేదీన ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా కేంద్రంలో వైయస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై భారీ ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ కు మెమోరాండం సమర్పించడం జరుగుతుంది అని తెలిపారు.అదే విధంగా మార్చి 12వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినం సందర్భంగా బొబ్బిలి పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకి జండా ఆవిష్కరణ కార్యక్రమం చేపడుతున్నామని అనంతరం విజయనగరం జిల్లా కేంద్రంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు సమక్షంలో జరుగుతున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు హాజరై యువత పోరు కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి మండల ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాల నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు చోడగంజి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు తూముల భాస్కరరావు,జిల్లా ప్రచార కార్యదర్శి బొద్దల సత్యనారాయణ,జేసీఎస్ కన్వీనర్లు రేజేటి ఈశ్వరరావు,తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# బుదరాయవలసలో ఉచిత వైద్య శిబిరం.

## -శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో.!

మెరకముడిదాం మార్చి 10 మేజర్ న్యూస్.



విజయనగరం శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మెరకముడి దాం మండలం బుదరాయవలస గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సింధూర, డాక్టర్ సతీష్ రెడ్డి, డాక్టర్ కిషోర్ లు పాల్గొన్నారు. బుధరాయవలస రామ మందిరం వద్ద నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరమునకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుండి 1:00 వరకు 85 మంది పేషెంట్లను పరీక్షించి ఉచిత మందులను సరఫరా చేశారు. ఈ వైద్య శిబిరమునకు హాజరయ్యే వైద్యులకు అవసరమైన అన్ని వసతులను గ్రామానికి చెందిన సమాజ సేవా కర్త బాలి మహేష్ సమకూర్చారు.

## 12న జరిగే యువత పోరు విజయవంతం చెయ్యాలి




చీపురుపల్లి మార్చి 10 మేజర్ న్యూస్:

వైసీపీ ఆధ్వర్యంలో 12న జరిగే యువత పోరు కార్యక్రమంలో అన్ని విద్యార్థి సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వైసీపీ జిల్లా నాయకులు కోరారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతోందని నాయకులు విమర్శించారు. స్థానిక వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరులతో వైసీపీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు మీసాల వరహాలనాయుడు, యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ సోమవారం మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైసీపీ ఈనెల 12న చేపట్టిన 'య-ువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువత పోరుబాట పోస్టర్ విడుదల చేశారు. కూటమి ప్రభుత్వ పాలన కారణంగా'రాష్ట్ర వ్యాప్తంగా యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. రూ.3900 కోట్ల మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే ఈ బడ్జెట్‌లో కేవలం రూ.2600 కోట్లు కేటాయించడం దుర్మార్గమని, అంటే విద్యార్థుల సంఖ్యను కూడా కుదించేందుకు ఈ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట విద్యార్థులు, నిరుద్యోగులు, యువతతో కలిసి వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రదర్శన, ధర్నా కార్యక్రమం చేపట్టి, అనంతరం కలెక్టర్లకు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. తలపెట్టిన యువత పోరులో కలిసి వచ్చే అన్ని విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలతో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పతివాడ రాజారావు, అధికారుల శ్రీనుబాబు, దన్నాన జనార్దన్, బెల్లాన త్రినాద్, రఘుమండ త్రినాద్, ఇప్పిలి సూర్యప్రకాష్, గెరిడి రామదాసు, రేవల్ల సత్తిబాబు, కోరుకొండ దాలయ్య, ముళ్ళ పైడిరాజు, పి వాసు, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, ప్రభాత్ కుమార్, వైస్సార్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రారంభమైన ప్రజాసమస్యల పరిష్కార వేదిక:

### -పాల్గొన్న తహసీల్దార్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్



బొబ్బిలి, మార్చి 10: మేజర్ న్యూస్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లో భాగంగా,విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్వహించిన కృషి ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ సోమవారం ఎంపిడిఓ చాంబర్లో జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా కోడ్ ఉండడం వలన వీడియో కాన్ఫరెన్స్ వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి తాసిల్దార్ ఎం శ్రీను, బొబ్బిలి ఎంపీడీవో పి రవికుమార్,బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్ రామలక్ష్మి, ఐసిడిఎస్ పిఓ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ఏఈ సూర్యనారాయణ మరియు బొబ్బిలి మండలానికి చెందిన అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలకు సంబంధించి, బొబ్బిలి టౌన్ మరియు మండలాలకు సంబంధించిన వాటి గురించి కలెక్టర్ అధికారులను అడగడం జరిగింది.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం

### -ఎమ్మెల్యే లోకో నాగ మాధవి - సర్పంచి వారు అనుచరులకు జనసేన పార్టీ కండువాలను కప్పుతున్న ఎమ్మెల్యే మాధవి



పూసపాటి రేగ,మేజర్ న్యూస్:

జిల్లాలో వెనుకబడిన నెల్లిమర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించడమే తన ముందున్న లక్ష్యమని ఎమ్మెల్యే నాగ మాధవి అన్నారు . కందివలస పంచాయతీలో సర్పంచ్ దేశెట్టి గణేష్ అతను అనుచరులతో కలిసి వైకాపాను వీడి జనసేన పార్టీలో ఎమ్మెల్యే మాధవి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గం తాగు సాగునీరు తో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు.2027 నాటికి జలజీవన్ మిషన్ కింద ఇంటింటి కుళాయిలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ పై మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలు సరికావంటూ తప్పుపట్టారు. జగన అసెంబ్లీకి రాకుండా నీచ రాజకీయాలు చేస్తున్నారని, ప్రతిపక్షం లేకపోవడంతో ఆ ఎమ్మెల్యేలు కూడా శాసనసభకు రాకపోవడంతో ఆ పాత్రను కూడా జనసేన పార్టీ పోషిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎటువంటి రహదారులు లేవని అన్నారు.

## వృద్ధులకు ఆహారం అందజేత

చీపురుపల్లి మార్చి 10 మేజర్ న్యూస్



: స్థానిక బాపూజీ వృద్ధ ఆశ్రమంలో శాశ్వత అన్నదాన పథకంలో భాగంగా సోమవారం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం పట్టణానికి చెందిన దంతులూరి కృష్ణమూర్తి రాజు ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు దంతులూరి శ్రీపతి వర్మ శాశ్వత అన్నదాన పథకానికి తన వంతు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు దంతులూరి రవి కిరణ్ వర్మ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికీ ఆహారం అందజేయడంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు కోట్ల లక్ష్మణరావు పాల్గొన్నారు.

## .కంపు కొడుతున్న చీపురుపల్లి వీధి:

### -చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు:



బొబ్బిలి, మార్చి 10: మేజర్ న్యూస్:

పట్టణం లోని చీపురుపల్లి వీధి మురుగు నీరు తో ప్రజలు అవస్తలకు గురవుతున్నారు.ఈ మేరకు బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గల చీపురుపల్లి వీధిలో పబ్లిక్ కులాయి లు లీక్ అవ్వడంతో రోడ్లు పై చెరువులా ప్రవహిస్తున్న నీరు కాలువల్లో కి మురుగునీరు పైకి రావడంతో వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకులు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ కార్యదర్సుల పై పని భారం తగ్గించాలని ఎంపీడీఓ కి వినతి

లక్కవరపుకోట మార్చి 10: మేజర్ న్యూస్:

మండలములో వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యదర్సులు గా విధుల నిర్వహిస్తున్న కార్యదర్సులు తమకు పని భారం రోజు రోజుకు పెరిగిపోతుందని పని భారం తగ్గించాలని కోరుతూ కార్యదర్సులు ఎల్ కోట ఎంపీడీఓ ఎస్ అప్పారావు కి పంచాయతీ సంగమ నాయకుల ఆధ్వర్యములో వినతి పత్రం ద్వారా అభ్యర్ధించారు ఈ సందర్భంగా వారు పంచాయతీ కార్యదర్శులు సంఘం నాయకులూ రాజకుమార్ మాట్లాడుతూ ఇప్పుడు చేస్తున్న అనేక సర్వే లు. ,సచివాలయం బాధ్యతలు గ్రామాభివృద్ధి శానిటేషన్ ,హౌస్ టాక్స్ వసూలు ఇలా రకరకాల పనుల భాద్యతల వలన పనిభారం పెరిగిపోయిందని దీనివలన ఒత్తిడికి గురి అవుతున్నామని కావున ప్రభుత్వము తమపై పనిభారం తగ్గించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు మని గౌరవ ఎంపీడీఓ కార్యదర్సుల సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిస్కారానికి ప్రయత్నిస్తాను అని కార్యదర్సులకు తెలిపారు.

## సావిత్రి బాయి పూలె కి ఘన నివాళి



లక్కవరపుకోట మార్చి 10: మేజర్ న్యూస్:

మండలములోని జమ్మదేవిపేట లో గల మహాత్మా జ్యోతిబాయి పూలె పాఠశాలలో పూలె భార్య సంఘసంస్కర్త స్త్రీ విద్యకు మొదటి పునాది వేసి స్త్రీల ఉన్నతి కోసం ఎంతో కృషి చేసిన సావిత్రి బాయి పూలె 128 వ వర్ధంతి సందర్భంగా ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ ఆధ్వర్యములో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగ ఆమె జీవిత చరిత్రను విద్యార్థినీలకు ప్రిన్సిపాల్ వివరించారు

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



రామభద్రపురం మార్చి 10: మేజర్ న్యూస్:

గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న వివిధసమస్యలు పరిష్కారంకుచొరవచూపాలని కోరుతూ మండల పంచాయతీ కార్యదర్శిల ఎంపీడీవో రత్నంకు సోమవారం సోమవారం మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు పార్థసారథి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు పార్థసారథి మాట్లాడుతూ అధిక పని భారం కారణంగా పంచాయతీ కార్యదర్శులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ముఖ్యంగా వివిధ రకాల సర్వేలు కారణంగా సెలవు దినాలు పండగ దినాల్లో పని చేయవలసి పరిస్థితి ఏర్పడుతుందని దీనివలన చాలామంది కార్యదర్శులు ఆనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు జాబ్ షార్టు లో లేని పనులు లేని పనులు కూడా కార్యదర్శులతో శంకరం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు మిస్సింగ్ సిటిజన్ సర్వే మిస్సింగ్ ఎంప్లాయ్ సర్వే వర్క్ ఫ్రం హెూం సర్వే హౌస్ జియో టాకింగ్ సర్వే ఈ ఫోర్ సర్వే డేటా రీ వెరిఫికేషన్ సర్వే పి ఎస్ ఎస్ సర్వే లేదర్ హార్ట్ సీఎన్ సర్వే ఎంసీఐ లింకింగ్ సర్వే జీరో సిక్స్ ఇయర్ పిల్లల మిస్సింగ్ ఆధార్ సర్వే నాన్ ఏపీ రెసిడెన్షియల్ సర్వే విలేజ్ ఎస్సార్ సర్వే విలేజ్ ప్రొఫైల్ సర్వేలతో తమకు అధిక పని భారం ఉంటుందని వాపోయారు ఇవి కాక మరో 29 బాధ్యత గ్రామపంచాయతీలకు కార్యకర్తలకు అప్పగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఇంటి పన్ను కొళాయి పన్ను లైసెన్స్ వసూల్ కూడా తమతో చేయించబడ్డ సచివాలయ సిబ్బంది రాజకీయ నాయకులతో సమన్వం తదితర శాఖలకు సంబంధము లేని పనులు అప్పగించడం తమకు ఇబ్బంది కలుగుతుందని వాపోయారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించలని కోరారు అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయకులు బొద్దురు శ

## తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆందోళన.



డుంబ్రిగుడ, మార్చి 10, మేజర్ న్యూస్:-

మండలంలోని రంగిలిసింగి పంచాయతీ వాకపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ గ్రామస్తులు స్థానిక సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుంట సీమ సచివాలయ కేంద్రంలో సోమవారం ఆందోళన చేపట్టి సచివాలయ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల నాయకుడు పి డొంబు మాట్లాడుతూ వాకపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యం కొరకు గత ఏడాది జల జీవన్ పథకం ద్వారా గ్రావిటీ పథకం మంజూరైన నిర్మించడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ గ్రామంలో ఇప్పటివరకు గ్రావిటీ పథకం నిర్మించలేదన్నారు.దీంతో ఆ గ్రామస్తులు సమీపంలోని పొలంలోని నీటిని సేకరించి ఉపయోగిస్తూ పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.కలుషిత నీటిని ఉపయోగించడం వల్ల ఆ గ్రామస్తులు మలేరియా, టైఫాయిడ్ వ్యాధులకు గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆ విధంగా వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో గ్రావిటీ పథకం నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రాందాస్ పొద్దు, జిన్ను, కృష్ణారావు, బాలదేవు ,ఆ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాదర్ బాబా దర్బార్ లో..

### - రంజాన్ మాస 9వ రోజు ఇఫ్తార్..




విజయనగరం టౌన్ , మార్చ్ 10, మేజర్ న్యూస్ :

పవిత్ర రంజాన్ మాస పర్వదినాన్ని పురష్కరించుకుని హుజూర్ హజరత్ సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి బాబా సయ్యద్ ఖాదర్ అవులియా వారి దర్బార్ లో ఖాదర్ షా దర్గా దర్బార్ ముతవల్లి( ధర్మకర్త) మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరీ(ఖలీల్ బాబు) సారధ్యంలో రంజాన్ 9వ రోజు ఇఫ్తార్ విందు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లీం సోదరులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు, బాబా భక్తులకు ఖలీల్ బాబు తనయుడు ముహమ్మద్ అహమ్మద్ బాబు ఆధ్యాత్మిక భావనతో ఇఫ్తార్ విందు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## పని వత్తిడి తగ్గించాలి. కార్య దర్శుల సంఘం ఏకరువు..!

### -ఎంపీడీఒ కి మెమొరాండం ఇచ్చిన కార్యదర్శులు సంఘం.!

మెరకముడిదాం మార్చి 10 మేజర్ న్యూస్.

మెరకముడిదాం మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావుకు తమ సమస్యలపై ఏకరువు పెడుతూ,మెమోరాండం సమర్పించింది. పంచాయతీ కార్యదర్శులు వివిధ రకాల ప్రభుత్వ సర్వేలతో సతమతమవుతున్నారని, మానసికంగా ఇబ్బంది పడుతున్నామని ఆ మెమోరాండములో మొరపెట్టుకున్నారు . మండలంలో రోజు జరుగుతున్న అధికార, అనధికార సమావేశాలతో పాటు 39 రకాల సేవలతో రోజూ క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వ నిర్దేశిత సెలవులను గానీ, పండగల సెలవులు కానీ వినియోగించు కోలేకపోతున్నామనీ ఆ మెమరాండంలో తెలియజేశారు. అధిక పని భారం, పని ఒత్తిడితో అనునిత్యం కార్యదర్శులు సతమతమవుతున్నారని ఉన్నతాది కారులు స్పందించి ఈ పని భారాన్ని తగ్గించి, పని భారం నుండి ఉపశమనం కల్పించాలని కోరారు. ఒక్కో దశలో ఈ పని ఒత్తిడి వల్ల అనారోగ్య కారణాలకు కూడా గురవుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో మిస్సింగ్ సిటిజన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క్ ఫ్రం హెూం సర్వే, హౌస్ ఓల్డ్ జియో టాకింగ్ సర్వే, పి4 సర్వే, డెత్ వెరిఫికేషన్ సర్వే, పిఎసిఎస్ సర్వే , ఎన్ సి పి ఎల్ లింక్ సర్వే, 0.6 ఇయర్స్ పిల్లల మిస్సింగ్ ఆధార్ సర్వే , నాన్ ఏపీ రెసిడెన్సి సర్వే విలేజ్, విలేజ్ ఎసెట్స్ సర్వే, విలేజ్ ప్రొఫైల్ సర్వే తో పాటు ఇంటి పన్నులు, కులాయి పన్నులు, లైసెన్స్ వసూలు, రిలీజ్ వసూలు, జనరల్ అడ్మినిస్ట్రేషన్ లో భాగంగా పంచాయతీ సమావేశాలు, గ్రామ సభలు నిర్వహణ, మొదలగు 39 సేవలను సెక్రటరీలకు అప్పగించడం వల్ల పని ఒత్తిడి పెరిగిందని దీంతో అనారోగ్య సమస్యలు గురవుతున్నామని, వ్యక్తిగతంగా ఆరోగ్యపరంగానూ ఎంతో నష్టపోతున్నామని అందువలన పని ఒత్తిడి తగ్గించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్యదర్శుల సంఘం మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర రావు కు సమర్పించిన మెమోరాండమ్ లో పేర్కొన్నారు.

## శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి పండగ

### - గోడపత్రిక ఆవిష్కరణ - ఎమ్మెల్యే సుందరపు



మునగపాక మార్చి 10 మేజర్ న్యూస్

ఉత్తరాంధ్రాకే ప్రసిద్ధి చెందిన వడ్రపల్లి శ్రీ పారిపల్లెమ్మ అమ్మవారి పండుగ మహెూత్సవం గోడపత్రిక సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరముల వలె భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ సంవత్సరం కూడా అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించాలని ఉత్సవ కమిటీకి సూచించారు, ఈనెల 18న మంగళవారం జరిగే శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి పండుగలకు జిల్లా నలుమూలల నుంచి కూడా వచ్చి పండగ చేసుకుంటారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టెక్కలి పరశురాం, మల్ల వరహా నర్సింగరావు, మల్ల రాజేష్, మల్ల సంజీవరావు, సూరిశెట్టి పరమేశ్వరరావు, కాంద్రేగుల నూక అప్పారావు, సూరిశెట్టి శివాజీ, మల్ల శేషు గుబ్బల సత్యనారాయణ, కోయిలాడ రాంబాబు, సూరిశెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు

## బీసీల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యం

### - గత ప్రభుత్వంలో 650 మంది బీసీ నేతలపై తప్పుడు కేసులు- 26 మంది బీసీలను ఊచకోత కోసింది వైసీపీ ప్రభుత్వం- అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, మార్చి 10, మేజర్ న్యూస్:




బీసీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రసంగించారు. టీడీపీ అంటే బీసీలని, బీసీలంటే టీడీపీ అన్నంతగా పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి అండగా నిలిచారన్నారు. బీసీలకు రాజకీయంగా గుర్తింపు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల నుంచి పుట్టుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని, బీసీల పక్షపాతిగా చంద్రబాబు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో 650 మంది బీసీ నేతలపై తప్పుడు కేసులు బనాయించారని, 2,540 మందిపై దాడులకు పాల్పడ్డారు. బీసీల సంక్షేమమే ధ్యే యంగా టీడీపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. బీసీ, ఎస్సీ, మైనారిటీ సంఘాలను వివిధ కులాల పేరుతో కార్పొరేషన్లను విడదీసి విధులు, నిధుల్లేని చైర్మన్లు ఇచ్చి సీఎం జగన్ పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. తమ హయాంలో ఆదరణ పథకం ద్వారా అనేక వృత్తి పరికరాలిచ్చి ఆర్థిక బలోపేతానికి కృషి చేశామన్నారు. బీసీ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. చత్తీస్‌ఘడ్ తెలుగు మహా సభలకు వెళ్లిన సందర్భంగా పలాస నుంచి దుర్గ్ వరకు రైలు సదుపాయాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. అలాగే అక్కడి వారికి తెలుగు వారిగా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని త్వరలోనే పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులతో చెరువుల అభివృద్ధి



మునగపాక మార్చ్ 10 మేజర్ న్యూస్

ఏషియన్ పెయింట్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ నిధులతో చెరువు ఆధునీకరణ కార్యక్రమానికి సోమవారం భూమి పూజ చేయడం జరిగినది స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో నీటి సంఘం ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ భోజ వెంకటలక్ష్మి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వెంకట్రావు,గ్రామ ఉపసర్పంచ్ సత్యవతులు ప్రారంభించారు మండల టిడిపి నాయకులు శేఖర్,మాధవ్, లెగిసెట్టి సన్యాసిమరియు మండల నాయకులు పోతిన శివ మెల్లిపాక ఎక్స్ సర్పంచ్ కర్రి నాగేశ్వరరావు, నీటి సంఘం చైర్మన్ ఉలింగల చిరంజీవి, నీటి సంఘం ఉప సర్పంచ్ సిద్ధపడ్డ నాగేశ్వరరావు,డైరెక్టర్ కొక్కుర్లపాటి సుధాకర్ ,డైరెక్టర్ లెగిసిట్టి రమణ,మరియు డైరెక్టర్ బో ద్దపు సంజీవ్, డైరెక్టర్ పుల్లింగుల నాయుడు, గ్రామ పెద్దలు రాయి నాగేశ్వరావు, బుజ్జి,లెగిసిట్టి నాగేశ్వరావు, జనసేన పార్టీ అధ్యక్షులు జాజుల గాంధీ, గ్రామ పెద్దల ఉలింగల సూరిబాబు, ఉల్లింగులు శ్రీను, పెటకోట నాగ వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## (పిజిఆర్ఎస్) పిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ వహించాలి.

### -52 వినతలు స్వీకరణ.-లిజిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి లి.



శ్రీకాకుళం,మార్చి10, మేజర్ న్యూస్:

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో (పిజిఆర్ఎస్) స్వీకరించే పిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ వహించి ఆయా పిర్యాదులు కు ప్రాధాన్యత ఇచ్చి,చట్ట ప్రకారం పరిష్కార చర్యలు చేపట్టాలి అని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 52 మంది , పిర్యాద దారులు నుంచి అర్జులు స్వీకరించి,వారితో ముఖాముఖీ మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయి-ంలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ వృద్ధులు, వికలాంగుల అర్జీ దారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా,తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. కుటుంబ తగాదాలు,ఆస్తి, ప్రాపర్టీ,సివిల్ తదితర అంశాలపై మొత్తానికి 52 వినతలు స్వీకరించడం జరిగింది.

## ఫీజు రియంబర్స్ పై 12 న పోరుబాట



మునగపాక మార్చ్ 10 మేజర్ న్యూస్

విద్యార్థులకు వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగ భృతి అంటూ సూపర్ సిక్స్ పథకాల అమలు చేయలేక ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వానికి నిరసనగా ఈనెల 12వ తేదీ మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరు బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సోమవారం గోడ పత్రికను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బొడ్డెడ ప్రసాద్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో దొడ్డి వరాహ, మద్దాల వీరు నాయుడు,కాండ్రేగుల జగన్, కర్రీ వెంకట సత్యనారాయణ, చీర రమణమ్మ,తదితరులు పాల్గొన్నారు,

## భారత్ క్రికెట్ టీంకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు అభినందనలు.



నర్సీపట్నం మార్చి 10 మేజర్ న్యూస్:

చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ను గెలుచుకున్న భారత క్రికెట్ జట్టుకు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం భారత క్రికెట్ ఘనతను ప్రపంచా నికి చాటి చెప్పిందన్నారు. ఆటగాళ్ల శ్రమ, పట్టుదల, అంకితభావం మన దేశ కీర్తిని మరో స్థాయికి తీసుకెళ్లిందని చెప్పారు. అపూర్వ విజయాన్ని అందించిన ప్రతి ఆటగాళ్లకు, టీముకు కోచ్లకు మద్దతుగా నిలిచిన అభిమానులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. టీం ప్రతిభ, పట్టుదల, సమష్టి కృషి అంకితభావం భారత క్రికెట్ వైభవాన్ని మరింత పెంచిందన్నారు. ఈ సందర్భంగా తనతో పాటు అసెంబ్లీ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.

## గ్లకోమా వ్యాధిపై అవగాహన.



దుంబ్రిగుడ, మార్చి 10 మేజర్ న్యూస్:-

ఈనెల 9 నుంచి 15 వరకు జరగనున్న ప్రపంచ గ్లోకోమా వారోత్సవాల్లో భాగంగా స్థానిక దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అప్తల్మిక్ అసిస్టెంట్ పి వి కె అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం కంటి వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లకోమా వ్యాధితో కంటి చూపుకు జరిగే అనర్థాలపై, వ్యాధి సోఖకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆశ కార్యకర్తలకు, గిరిజనులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు పి రాంబాబు, అంబిక రాణి ఎంపీహెచ్ ఇ ఒ సౌరి, హెల్త్ సూపర్వైజర్ల ,హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ విద్యార్థులకు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే

### -అవకాశాన్ని కల్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం మార్చి 10 మేజర్ న్యూస్:

అమరావతిలో శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ విద్యార్థులకు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కల్పించారు. సోమవారం, సుమారు 100 మంది విద్యార్థినులు శాసనసభ గ్యాలరీ నుండి ప్రత్యక్షంగా సమావేశాలను వీక్షించారు. ప్రశ్నోత్తరాలు, జీరో హవర్ వంటి కీలక అంశాలను గమనించి, ప్రజాప్రాతినిధ్య వ్యవస్థలో జరుగుతున్న చర్చలు, మంత్రుల సమాధానాలు, సభ్యుల వాదోపవాదాలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని పొందారు.ఈ సందర్భంగా విద్యార్థిని పావని తన అనుభూతిని వ్యక్తం చేస్తూ, “శాసనసభ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఇప్పటివరకు టీవీలో మాత్రమే చూశాం. స్వయంగా చూడడం ఎంతో ఆనందంగా ఉంది” అని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు.మరో విద్యార్థిని మదీనా మాట్లాడుతూ, “వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమ ప్రాంత సమస్యలను సభలో ప్రస్తావించగా, వాటి గురించి తెలుసుకునే అవకాశం లభించింది. మేము సివిల్స్ చదువుతున్న నేపథ్యంలో, శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ అవకాశం కల్పించిన సభాపతి అయ్యన్న పాత్రుడు గారికి కృతజ్ఞతలు” అని పేర్కొన్నారు.

## చలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ



విశాఖపట్నం మేజర్ న్యూస్, మార్చి 10:

దేశ జనాభాలో ఓబిసిల సంఖ్య 50 శాతానికి మించి ఉన్నందున, మొత్తం పార్లమెంటు స్థానాలలో 50 శాతం స్థానాలను ఓబిసిలకు కేటాయించాలని బిసి సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు భోగి రమణ డిమాండ్ చేశారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఈ నెల 12,13 తేదీలలో న్యూఢిల్లీలో ఓబిసి మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి జిల్లా నుంచి 70 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా జనగణన తక్షణం చేపట్టాలన్నారు. బీసీ జన గణన చేపట్టాలని దేశంలోని 15 రాష్ట్రాలు తీర్మానించి, కేంద్ర ప్రభుత్వానికి పంపటం జరిగిందని గుర్తు చేశారు. బిసి మహిళలకు రిజర్వేషన్లు చట్టసభలలో కల్పించాలన్నారు. కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. జనాభా ప్రకారం ఉద్యోగ ప్రమోషన్లలో ఓబిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్ర బడ్జెట్లో ఓబిసిల సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు ప్రత్యేకంగా కేటాయించాలన్నారు. అతిథి గా పాల్గొన్న విద్యా కౌన్సిల్ మాజీ సభ్యులు జాతీయ కాంగ్రెస్ నాయకులు జీఏ నారాయణరావు మాట్లాడుతూ బీసీల ఆర్థిక ప్రగతికి పరిశ్రమలు పెట్టుకోవడానికి సెక్యూరిటీ లేని లోన్లు ఇవ్వాలని అప్పుడే బీసీలందరూ పారిశ్రామిక పురోగతి సాధిస్తారని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చూపాలని కోరారు. సమావేశంలో బీసీ సంఘం నగర అధ్యక్షులు పితాని ప్రసాద్, సంగం జిల్లా నాయకులు రమేష్ నాయుడు, శ్యామ్ సుందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ ని వెంటనే నియమించాలాంటూ సీపీఐ, సీపీఎం కార్పొరేటర్లు నిరసన




విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్

జీవీఎంసీ కమిషనర్ ని వెంటనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం, సిపిఐ కార్పొరేటర్లు డాక్టర్ బి.గంగారావు, ఏజె. స్టాలిన్లు జివియంసి ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు నెలల నుండి జివియంసికి కమిషనర్ లేకపోవడంతో ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ సంపత్ కుమార్ను కమిషనర్గా నియమించి ఐదు నెలలు గడవకముందే బదిలీ చేసారు. అప్పటి నుండి కమిషనర్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా భావించారు.రాష్ట్రంలో అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ జివియంసి సుమారు 25 లక్షల మంది ప్రజలు ఉన్నారు. కమిషనర్ లేకపోవడంతో ప్రజా సమస్యలు ముఖ్యంగా మంచినీరు పారిశుద్యం విద్యుత్ రోడ్లు తదితర అనేక సమస్యలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. జనవరిలో ఆమోదించాల్సిన జివియంసి బడ్జెట్ ఇప్పటికి కూడా ఆమోదించకపోవడంతో సుమారు 8,000 మంది కార్మికుల వేతనాలు ప్రమాదంలో పడ్డాయి. అంతేకాకుండా నగరంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కార్యక్రమాలు అన్ని కుంటుపడ్డాయి. కార్పొరేటర్లు డమ్మీగా మార్చేశారు. జివియంసి పూర్తిగా ఎమ్మెల్యేల చేతుల్లో పెట్టారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వంలో ఉన్న అనైక్యత వల్ల, మూడు పార్టీల ఆధి పత్య రాజకీయ పోరుతో జివియంసి కి మున్సిపల్ కమిషనర్ని నియమించకుండా 25 లక్షల ప్రజల ప్రయోజనాన్ని, సంక్షేమాన్ని, నగర అభివృద్ధిని దెబ్బతీయటం సరైనది కాదు. మేయర్ని మార్చే దానిమీద ఉన్న శ్రద్ధ కమిషనర్ ను నియమించే దాని మీద రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం చాలా సిగ్గుచేటు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జివియంసి కమిషనర్ ని నియమించాలని హెచ్చరించారు. లేనియెడల ప్రజా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

## మెగా డి.ఎస్.సి.కి ఆన్లైన్ లో ఉచిత శిక్షణ

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 10, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేయబోయే మెగా డి.ఎస్.సి. పరీక్షకు కు హాజరు అయ్యే అభ్యర్థులకు ఆన్లైన్ లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి కె. రాజేశ్వరి తెలిపారు. అనకాపల్లి జిల్లాకు చెందిన అర్హత కలిగిన మరియు ఆసక్తిగల బి.సి. మరియు ఇ.డబ్ల్యూ.ఎస్. (ఈ బి సి) కేటగిరీలకు చెందిన అభ్యర్థులు మార్చి 10 వ తేది అనగా నేటి నుండి ఆన్లైన్ లో ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లాకు సంబందించిన టి ఇ టి అర్హత సాధించిన అభ్యర్థులు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, పూరించిన దరఖాస్తుకు కుల ధృవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ పత్రం మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించినందుకు రుజువు వంటి అవసరమైన ఎన్ క్లోజర్లతో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి, అనకాపల్లి వారికి సమర్పించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి, 10-06-31/7,రఘురామ కాలనీ, సర్వేపల్లి రాధా కృష్ణన్ జూనియర్ కాలేజీ స్ట్రీట్,అనకాపల్లి, అనకాపల్లి జిల్లా చిరునామా లో అందజేయాలన్నారు. ఇతర వివరములకు 9885845743, 8247036596.లలో సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

## 10 వ వార్డు లో మహిళలకు చీరలు పంపిణీ

### - అధికార ప్రతినిధి బలగ సుధాకర్



ఆరిరోవ, మార్చి 10, మేజర్ న్యూస్

జీవీఎంసీ, 10వ వార్డు రవీంద్ర నగర్ లో మహిళ దినోత్సవం పురస్కరించుకొని వార్డు తెలుగుదేశం పార్టీ మహిళలకు పార్లమెంటరీపార్టీ బిసి అధికారప్రతినిధి బలగ సుధాకర్ ఘనంగా సత్కరించి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వార్డు తెలుగు యువత మామిడి మోహన్ కేక్ కట్ చేసి మిఠాయి లు పంచారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రధాన కార్యదర్శి కేతా సత్యనారాయణ, సీనియర్ నాయుకురాలు తులసి పార్వతి జిల్లా కమిటీ కొండమ్మ ,బుజ్జమ్మ, కళావతి, సంధ్య, పార్వతి, సత్యనారాయణ రామచంద్రరావు, గోపి, మరియు తెలుగుదేశం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి



వి మాడుగుల మేజర్ న్యూస్

శంకరం పంచాయతీలో చివారు గొప్పూరు.తాడివలస. గిరిజన గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని సోమవారం ఖాళీ బిందెలు తలపై పెట్టుకోని మోకళ్ళు పై కూర్చుని నిరసన తెలిపారు వీరికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి మాట్లాడారు మంచి నీటి కష్టాలు తప్పడం లేదని ఇది వరకు ఇంటింటికోలాయి ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా నీరు అందించడం జరిగిందన్నారు ఇంటింటి కొళాయిలు ఇచ్చినప్పటినుండి గొప్పూరు గ్రామానికి తాడివలస గ్రామానికి మంచినీరు రెండు రోజులు మించి నీరు రాలేదన్నారు తరువాత మోటార్ ఆగిపోవడం నీరు రావడం లేదని మోటారు పని చేయక పోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు ఇప్పటి కైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గొప్పూరు తాడివలస గ్రామాలకు మంచినీరు వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిన్నెపల్లి సన్యాసమ్మ.సోలం మంగ.సోలం వరలక్ష్మి. సొలం రాము తదితరులు పాల్గొన్నారు

## టిడిపి కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్

సావిత్రి బాయి పులే వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి రాష్ట్ర కో -ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్,బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అనసూరి మధు, దక్షిణ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అంగటి రాము ఎండీ తాజద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి వాసవి క్లబ్ ఆర్థిక సాయం



మేజర్ న్యూసు వి మాడుగుల

మాడుగుల మండలం గాదిరాయి గ్రామానికి చెందిన రావాలా వెంకటరమణ కుమార్తె లక్ష్మి ( 44) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందింది. అయితే ఈ ఏడాది అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణారావు క్లబ్ సభ్యులు మరణిస్తే వారి కుటుంబానికి తక్షణ సాయం అందించేందుకు మహాప్రస్థానం చైర్మన్ వీ ఎస్ సెంతాలి కుమార్ సహకారంతోఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద సభ్యులు ఎవరైనా మరణిస్తే వారికి 25 వేల రూపాయలు దహన క్రియలు ఖర్చులు కింద అందజేస్తారు. ఆ పథకంలో భాగంగా కింతలి గాదిరాయి వాసవి క్లబ్ సభ్యురాలు లక్ష్మి మృతి చెందడంతో స్పందించిన ఇంటర్నేషనల్ క్లబ్ వారు అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్ శ్రీను సూచనలు మేరకు అనకాపల్లి జిల్లా గవర్నర్ కె పూర్ణిమ ద్వారా సోమవారం సాయంత్రం మృతురాలు కుటుంబ సభ్యులకు మృతదేహం వద్ద అందజేశారు. సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ చేపడుతున్న నూతన కార్యక్రమంలో ఇది ఒకటనీ, పెద వర్గాలకు నిలుస్తుందని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో చీడికాడ కసింకోట మండలాల్లో ఈ పథకం కింద ఆర్థిక సాయం చేయగా తాజాగా గాదిరాయి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, రీజనల్ చైర్మన్ పుట్టా నానాజీ, జోన్ చైర్మన్ పుట్టా మాధవి,క్లబ్ జిల్లా అదికారులు అనపగడ్డి హరనాద్ బాబా, శ్రీనాదు కన్నయ్య శెట్టి, పుట్ట మోహన్రావు, గ్రామ సర్పంచ్ పెంటకోట జగన్నాధరావు,శ్రీనాథ్ రమేష్, రావాలా సతీష్, శ్రీనాథ్ అప్పారావు,బత్తుల కొండలరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు.



కే కోటపాడు మార్చి 10 (మేజర్ న్యూస్)

14 సంవత్సరముల లోపు బాలబాలికలను ఏ వృత్తిలోనూ నియమించుకో రాదని అలా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ తెలిపారు మండల కేంద్రం కే కోటపాడు లో సోమవారం ఐసిడిఎస్ సిడిపిఓ మంగతాయారుతో కలిసి పలు దుకాణాలను బేకరీలను షాపులను తనిఖీలు నిర్వహించారు. ప్రమాదకరమైన పనుల్లో 18 సంవత్సరములు లోపు వ్యక్తులను పనిలో పెట్టుకో రాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సీడ్స్ సంస్థ తరఫున చిన్నారావు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబాను పురవీధుల్లో ఊరేగింపు



గాజువాక, మార్చి 10, మేజర్ న్యూస్

సమతా నగర్ షిరిడి సాయి శాంతి ధామం లో ఘనంగా ఏకాదశ వారోత్సవాలు రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు ఆలయ అర్చకులు శ్రీనివాసరావు , శాంతారావుల చే బాబా వారికి ఉదయం 5 గంటలకు కాకడ హారతి, అనంతరం సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి విశిష్ట పూజలను చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జి మల్లేశ్వరరావు బృందం చే ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి నామ సంకీర్తను భక్తిశ్రద్ధలతో చేశారు. భక్తులు అధిక సంఖ్యలో బాబా వారిని దర్శించుకున్నారు. సాయంత్రం 4గంటల నుంచి బాబా వారిని భాజా భజంత్రీలు, భక్తుల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొల్లి సత్యంబాబు, ఉపాధ్యక్షులు బి. రవి శేఖర్, కోశాధికారులు పి .సత్యనారాయణ, బి .రామకృష్ణ, మాజీ అధ్యక్షులు బి. లోకేందర్ రెడ్డి, నక్కా లక్ష్మణరావు, బండి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బి. గుణేశ్వరరావు,ఆలయ కమిటీ సభ్యులు , అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## "యువత పోరు" విజయవంతం చేయండి: మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్..



నరసన్నపేట మార్చి 10 మేజర్ న్యూస్ :

నరసన్నపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో "యువత పోరు" పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్. వైయస్సార్సీపి పార్టీ ఆదేశాలనుసారము 12వ తేదీన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్కు వినతిపత్రం అందించినట్లు, కూటమి ప్రభుత్వం విద్యార్థులకు 4600 కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు చెల్లించకుండా మోసగించిందని, నిరుద్యోగ భృతి 3000 వెంటనే చెల్లించాలని, కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేట్ మెడికల్ కాలేజీ లగా మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు వైసిపి వర్గాల వారికి పనులు నిర్వహించొద్దనడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని, ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత బయటపడిందని, 9 నెలల పాలనా కాలములోనే ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుందని జగన్మోహన్ రెడ్డికి ఆదరణ పెరిగిందని కృష్ణ దాస్ అన్నారు. 12వ తేదీన నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని, కలెక్టరేట్లో జరిగే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

## బీసీల అభ్యున్నతికి మార్గదర్శి అన్న ఎన్టీఆర్..

### - బీసీల సంక్షేమం కూటమి ప్రభుత్వం ధ్యేయం.- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

నరసన్నపేట మార్చి 10 మేజర్ న్యూస్




బీసీ సంక్షేమంపై సోమవారం జరిగిన చర్చలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపనతో బీసీల సంక్షేమం ప్రారంభమైందని, అన్న ఎన్టీఆర్ బీసీ వర్గాల అభ్యున్నతే ధ్యేయముగా టిడిపిని తీర్చిదిద్దిన ఘనత దక్కించుకున్నారని, 55% బీసీల జనాభా కలిగిన ఈ రాష్ట్రంలో వారి సంక్షేమాన్ని గుర్తించిన మొదటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. విద్య ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పిస్తూ, నాణ్యమైన విద్యను అందించేందుకు అన్న ఎన్టీఆర్ గురుకులాల ఏర్పాటు చేస్తే, అదే స్ఫూర్తితో 2014లో ప్రతి నియోజకవర్గ స్థాయిలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్న నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒకే సామాజిక వర్గానికి పట్టం కడుతూ బీసీలను అనగదొక్కారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,డీజీపీ, ముఖ్య ప్రిన్సిపల్ సెక్రెటరీ, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో లాంటి అనేక కీలక పదవులు బీసీ వర్గాలకు కేటాయించారని, బీసీ నాయకుడైన స్వర్గీయ ఎర్రమనాయుడుకు కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించి, నేడు రామ్మోహన్ నాయుడు కి కేంద్రమంత్రి పదవిని అందజేసిన ఘనత టిడిపి పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని అన్నారు. బీసీల ఉన్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి వారి అభ్యున్నతకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు

## నడగాంలో ఘనంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు.



నరసన్నపేట మార్చి 10 మేజర్ న్యూస్ :

నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో వెలసియున్న శ్రీ శివ కేశవులకు, సీతారాములకు,పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం ఒకేరోజు కళ్యాణ మహో త్సవం కన్నుల పండగలా నిర్వహించారు. ఈ కార్యక్రమంను కీర్తిశేషులు రాడ మోహనరావు, లుకలాపు వెంకటకృష్ణమనాయుడుల దివ్య ఆశీస్సులతో సర్పంచ్ జల్లు శిల్పామాధురి, గ్రామ పెద్దలు, పురజనులు, యువకులు యావన్మంది ఘనంగా నిర్వహించారు. కోదండ రామస్వామి కళ్యాణం, ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి కళ్యాణం 108 మంది దంపతులచే నిర్వహించారు. సోమవారం మహా అన్నదాన ప్రసాదంను నారాయణ సేవను నిర్వహించారు. బ్రహ్మశ్రీ జోష్యుల కూర్మనాథ శర్మ ఆధ్వర్యంలో రామాలయ అర్చకులు నేతేటి గోవిందరాజు శర్మ, శివాలయ అర్చకులు కొమ్మూరి లింగరాజు స్వామి పర్యవేక్షణలో గ్రామ పురోహితులు బంకుపల్లి ప్రసాద్ శర్మ నిర్వహించారు. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో స్వామివారి కల్యాణాలు, మహా అన్నప్రసాద వితరణ, బుర్రకథలు, శివ బాగోతం, జాతర, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఫోటో 19.53 గంటలకు గ్రూపులో ఉంది.

### -సదాశివ నగర్ స్థల సమస్య పరిష్కారానికి వారం గడువు -మెట్రోపొలిటన్ ఛైర్మన్...కమిషనర్‌ల హామీ



విశాఖపట్నం, మార్చి 10, మేజర్న్యూస్ :

సదాశివ నగర్ లే అవుట్‌లో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయవద్దని జీవీఎంసీకి వీఎమ్ఆర్డీఏ రాసిన లేఖను ఉపసంహరించుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సదాశివ నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశాఖ టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు వీ ఎమ్ ఆర్డీ ఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ కే ఎస్ విశ్వనాథన్ లకు సమస్యలు వివరించారు. అనంతరం విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ 2017లో రిట్ పిటిషన్ కారణంగా ఆరేళ్లకు పైగా తమ లేఅవుట్ క్రమబద్ధీకరించడంలో జాప్యం జరిగిందన్నారు. సుదీర్ఘ పోరాటం తరువాత 2024 లో తమ లేఅవుట్ క్రమబద్ధీకరించారని తెలిపారు.సదాశివ నగర్ లే అవుట్ లో స్థలాలు కొనుకున్న వారంతా వృద్ధులేనని క్రమబద్ధీకరించాలని తామందరం సంతోషించి నిర్మాణ ప్రక్రియకు అనుమతుల కోసం జీవీఎంసీ అధికారులకు దరఖాస్తు చేసుకోగా తమ లే అవుట్ లో ఎలాంటి బిల్డింగ్ అప్లికేషన్ స్వీకరించవద్దని వీఎమ్ఆర్డీఏ లేఖ పంపినట్లు తెలిసి తాము హతాశులయ్యామన్నారు. జీవిత చరమాంకంలో స్థిరపడేందుకు ఎంతో ఆశతో స్థలాలు కొనుగోలు చేశామని కానీ ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. సుదీర్ఘ కాలం జాప్యం కారణంగా నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ఇప్పటికైనా తమ స్థలాలలో నివాస గృహాల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు వీలుగా జీవీఎంసీ కమిషనర్‌కు పంపిన లేఖ ఉపసంహరించుని తమకు న్యాయం చెయ్యాలని కోరారు. వారంలో తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వీఎంఆర్‌డీఏ కమిషనర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

## జిల్లా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గీతాంజలి పాఠశాల...



జలుమూరు మార్చి 10 మేజర్ న్యూస్:

సివి రామన్ సైన్స్ డే సందర్భంగా విశాఖపట్నం జిల్లా అరి హంత్ జూనియర్ కళాశాల వారు ఎంపిక చేసిన స్కూల్స్ నందు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తిమడాం గీతాంజలి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలమల రామచంద్ర రావు తెలిపారు. జలుమూరు మండలంలోని తిమడాం గీతాంజలి స్కూల్ కి సంబంధించిన విద్యార్థులు జిల్లా ప్రథమ ద్వితీయ స్థానాలు కను సు శ్రీ గాయత్రి , మోహిత్ విజేతలుగా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ విజేతలకు విశాఖపట్నంనకు చెందిన హరి హంత్ జూనియర్ కళాశాల ఎండి చైతన్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మిగతా విద్యార్థులకు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ వెలమల రామచంద్ర రావు, ఉపాధ్యాయ సిబ్బంది విజేతలకు అభినందనలు తెలిపారు.

## గురుకులాల్లో చేరే విద్యార్థులకు గడువు పొడిగింపు ప్రిన్సిపల్ కోటేశ్వరరావు

గౌలుగొండ మార్చి 9 మేజర్ న్యూస్



గొలుగొండ లోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం జాయిన్ అయ్యే విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 13 వరకు గడువు పొడిగించడం అయిందని గొలుగొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ప్రిన్సిపల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2025 26 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్ మీడియం లో 5వ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం జాయిన్ అయ్యే విద్యార్థులు కు ఈనెల 13 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు గడువు పెంచడం అయిందని తెలిపారు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలియజేశారు

## అర్జీలు పునరావృతం కాకుండా..శాశ్వత పరిష్కారం చూపాలి

### -అందుకు అధికారులు బాధ్యత తీసుకోవాలి. - అర్జీలు వచ్చిన 24 గంటల్లో అధికారులు పరిష్కరించాలి.- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 332 విజ్ఞప్తులు- అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సమీక్ష

విశాఖపట్నం, మార్చి 10, మేజర్న్యూస్ :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.అధికారులతో సమీక్ష సమావేశం...!ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రీ-ఓపెన్ అర్జీలు తరచుగా రావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండిరగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీపం పథకం అమలు మరియు లబ్ధిదారుల యొక్క ఖాతాలకు సబ్సిడీ అందుతున్నది లేనిది గమనించాలని సివిల్ సప్లై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేజీహెచ్ లో రోగులకు సంబంధించి అవసరమైన పరీక్షలను నిర్వహించాలని, వివిధ రకాల స్కానింగ్ లు మరియు పరీక్షల నిమిత్తం రోగులను బయటకు పంపకూడదని, అవసరమైన మందులను పంపిణీ చేయాలని సంబంధిత వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా దేవాలయాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ద్వైవ దర్శనం కల్పించడంతోపాటు, మంచినీటి సదుపాయం తదితర అంశాలను సక్రమంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక లభ్యత వినియోగంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఫుడ్ క్వాలిటీ తదితర అంశాలను తరచూ తనిఖీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పీ4 సర్వే పై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పీ4 సర్వే వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 332 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 131 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 24, జీవీఎంసీ సంబంధించి 111 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 66 వినతులు వచ్చాయి

## మార్గం మధ్యలో ప్రసవం తల్లీ బిడ్డా క్షేమం.

### -సకాలంలో స్పందించిన మర్రివాడ ఈఎంటి ఎం హరి బాబు



అల్లూరి జిల్లా,కొయ్యూరు మార్చ్ 10మేజర్ న్యూస్ :

మారుమూల ఫీడర్ ఇ ఎమ్ టీ అంటే వాహనం నడపడం వస్తే సరిపోదు. అత్యవసర పరిస్థితుల్లో ఎంతో కొంత వైద్య సేవలు, తప్పని పరిస్థితులలో డెలివరీ సైతం చేయగలగాలి. అదే చేశాడు కొయ్యూరు మండలం మర్రివాడ ఫీడర్ ఇ ఎమ్ టీ హరి బాబు అల్లూరు జిల్లా కొయ్యూరు మండలంలో మారుమూల లోయలపాలెం గ్రామానికి చెందిన డిప్పల నిర్మల అనే గర్భిణీ స్త్రీని రాజేంద్ర పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం ఫీడర్ వాహనంపై మర్రివాడ పంచాయతీ ఈఎమ్ టీ హరి తరలిస్తుండగా, మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. చాకచక్యంగా వ్యవహరించిన ఈఎంటీ హరి ఆశా వర్కర్ వంతల సుందరమ్మ సహాయంతో పురుడు పోసి తల్లి ఒడికి బిడ్డని చేర్చాడు ఈఎంటీ హరి. తదనంతరం తల్లి బిడ్డలను క్షేమంగా రాజేంద్రపాలెం పి హెచ్ సి కి తరలించాడు మర్రివాడ ఫీడర్ ఈఎంటి హరి. సకాలంలో చాకచక్యంగా ఫీడర్ ఈఎమ్ టీ వ్యవహరించడం వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. మంచి మనసుతో సకాలంలో సేవలు అందజేసిన ఫీడర్ ఈఎంటి హరిని పలువురు ప్రశంసించారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్.

### -7.7 కిలోల గంజాయి,మోటార్ సైకిల్,నగదు స్వాధీనం.-కాశీబుగ్గ డిఎస్ పి వి.వెంకట అప్పారావు.

పలాస,మార్చి 10,మేజర్ న్యూస్.



గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రవాణాకు వినియోగించిన మెటారు సైకిల్,మూడు సెల్ ఫోన్లు 3900 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ డిఎస్ పి. వి.వెంకట అప్పారావు తెలిపారు. ఈ మేరకు కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఒడిస్సా హరువందార్ గ్రామానికి చెందిన బిసయామిన్ మజీ,అదే గ్రామానికి చెందిన హైబమజీ,ఒరిస్సా దిపిరిగుడ గ్రామం గంజాం జిల్లాకు చెందిన మైఖేల్ భద్రయటలు ఒక మోటారు సైకిల్ పై 7.7. కిలోల గంజాయి ప్యాకేట్ ను పలాన రైల్వేస్టేషన్ వైపు అక్రమ రవాణా చేస్తుండగా పలాన ఇందిరాచౌక్ వద్ద కావు కాసి వారిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు వరకు ఉంటుందని,వీరు అక్రమ రవాణా చేసేందుకు ఒక్కోక్కరికి కిలోకు వెయ్యి రూపాయలు వరకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. గంజాయిని పండించి,రవాణాకు పాల్పడుతున్న వారిని కూడా పట్టుకోవాల్సి ఉందని చెప్పారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరు పరచనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ,క్రైం కానిస్టేబుల్ లు ఉన్నారు.

## జనార్ధన వలస పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



తెర్లా, మార్చి 10, మేజర్ న్యూస్

మండల పరిధిలోని జనార్ధన వలస పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను విద్యార్థుల చదువుపట్ల చూపిస్తున్న శ్రద్ధ పలు అంశాలపై దృష్టి సారించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల మరుగుదొడ్లు తాగునీరు పాఠశాల ఆవరణ తదితర విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు.. ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విజయవంతంగా నడిపించేందుకు నిర్వాహకులు పనిచేయాలని సూచించారు .ఈ సందర్భంగా ఆయనతోపాటు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కురుపాం, మార్చి 10, మేజర్ న్యూస్

ఈనెల 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ జనసేన మండల నాయకులు నేరడబిల్లి వంశి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కురుపాం లో జరిగినటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి కె. మల్లేశ్వరరావు పాల్గొన్నారు. రావాడ జంక్షన్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్ద చలో పిఠాపురం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు పిఠాపురంలో జరగబోయ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల జనసేన కన్వీనర్లు, జిల్లా కార్యనిర్వాహన కార్యదర్శులు మరియు నాయకులు నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన తిలక్

సంతబొమ్మాళి, మర్చి 10,మేజర్ న్యూస్ :

మండలం నౌపడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కర్రీ కృష్ణవేణి,విష్ణుమూర్తి కుమారుడు నాగిరెడ్డి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ.తిలక్ సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ ఎం శ్రీరామ్మూర్తి, స్థానిక సర్పంచ్ పి రవి కుమార్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ బి సుధాకర్, తదితరులు ఉన్నారు.



## విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకై సీజేకు విజ్ఞప్తి



విశాఖపట్నం, మార్చి 10, మేజర్ న్యూస్

విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ నాయకత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం విజయవాడలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్,క్యాట్,జిల్లా కోర్టు ఆవరణలో గత 10నెలలుగా మూతపడ్డ క్యాంటీన్ తెరవాలని, కొత్త కోర్టు బిల్డింగుల్లో ఎయిర్ కండిషన్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. చీఫ్ జస్టిస్ ఠాకూర్ ఆయా డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ తెలిపారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని విజయవాడలో కలిసిన వారిలో విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెవర సత్యనారాయణ,కార్యదర్శి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఇమంది శ్రీనివాసరావు, కోశాధికారి అశోక్ కుమార్ ఇతర ప్రతినిధులు ఉన్నారు.

## పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు వినతి



తెర్లాం మార్చి 10 (మేజర్ న్యూస్):

పని ఒత్తిడి తగ్గించాలని తగిన పని భారం నిర్ణయించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం సోమవారం ఎంపీడీవో రేగి రాంబాబుకు వినతి పత్రాన్ని నందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్నామని అయినప్పటికీ పని భారం అధికమవుతుందని అందుకు పని భారం తగ్గించే విధంగా ప్రభుత్వ మాపై కరుణ చూపి విధి విధానాలు ప్రకటించే విధంగా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి వెన్నెల హరి మాట్లాడుతూ ప్రభుత్వం రోజు ఒక సర్వే చొప్పున విడుదల చేయడం తద్వారా గ్రామాల్లో సర్వే చేపడుతున్నప్పుడు ప్రజలు ఓటీపీలు సరిగా చెప్పకపోవడం పలు గందరగోళానికి గురవుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మునిపెన్నడు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోలేదని సమయపాలన లేకపోవడం ప్రతి విషయానికి పంచాయతీ కార్యదర్శి సమాధానం చెప్పవలసిన పరిస్థితులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం పని భారం తగ్గించి పని ఒత్తిడి లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల సంఘ అధ్యక్షుడు కర్రి ప్రసాదరావు కార్యదర్శి వాకాడ చంటి పలువురు కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

### అరకులోయలో ఖాళీ బిందెలతో

# గిరిజన మహిళల నిరసన

అరకులోయ, మార్చి10, మేజర్ న్యూస్:

ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో మంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో ఖాళీ బిందెలతో గిరిజన మహిళలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.గత వారం రోజులుగా కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా జరగకపోవడం పట్ల గిరిజన గృహిణులు రోడ్డెక్కారు.గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్ డబ్ల్యు ఎస్)పెదలబుడు మేజర్ పంచాయతీ కుళాయిల ద్వారా సరఫరా చేసే మంచినీటిపై ఆధారపడిన అరకులోయ పట్టణ వాసులు,



శరభగుడ,కంతబాంసుగుడ,జిల్లా పరిషత్ కాలనీ,ఐటీడీఏ రెంటల్ హౌసింగ్ కాలనీ,సి.కాలనీ, బి.కాలనీ,కొండవీధి గిరిజన మహిళలు ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రోడ్డెక్కి ఖాళీ బిందెలను ప్రదర్శించి నిరసన తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం,పెదలబుడు మేజరు పంచాయతీ సిబ్బంది పనితీరును తప్పు పట్టిన గిరిజన గృహిణులు ఆ శాఖల ఉద్యోగుల వ్యవహార శైలికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్ డబ్ల్యు ఎస్)పెదలబుడు మేజర్ పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ ఆ శాఖల ఉద్యోగులకు చీమ కుట్టినట్టుగా కూడా లేదని,మరమ్మత్తుల పేరిట లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న ఆర్.డబ్ల్యు. ఎస్ సిబ్బంది,పెదలబుడు మేజర్ పంచాయతీ ఉద్యోగులు శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపడం లేదని ఆయన విమర్శించారు.కుళాయిల ద్వారా జరిగే తాగునీటి సరఫరా అర్ధాంతరంగా ఆగిపోవడంతో ప్రతి ఒక్కరూ కలుషిత నీటిని వినియోగించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత్యంతరం లేక గిరిజన మహిళలు వాగులు,గెడ్డలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు. బావులు,బోరింగులలోని నీరు అడుగంటి పోవడంతో మరింతగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వేసవి ప్రారంభంలోనే అరకులోయ పట్టణ పరిసరాల్లో మంచినీటి సమస్య తలెత్తితే రాబోయే రోజుల్లో పరిస్థితి ఏ స్థాయిలో ఉండబోతుందో ఊహించుకోవచ్చని ఆయన చెప్పారు.భవిష్యత్తులో ఈ తరహా మంచినీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు,పాలకులు ఇప్పటినుంచే తగు చర్యలు చేపట్టాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం కార్యనిర్వాహక సభ్యులు మాదల.కాసులమ్మ,కొర్రా.రాజేశ్వరి,పి.మణి,కె. కుమారి, మల్లేశ్వరి, కె.రాజు, అజయ్,మాదల.నిన్ని బుడ్డి,బురిడి.డొమిని,గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం

సారవకోట, మార్చ్ 10, మేజర్ న్యూస్:

అలుదు గ్రామం బండారు వాని చెరువు సమీప ప్రధాన రహదారి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంద్వితీయ వార్షికోత్సవాలు వైభవంగా మంగళవారం జరుగును ఆలయం



ప్రాంగణంలో తల్లికి విద్యుత్ అలంకరణలతో ప్రదర్శించారు ఆలయ ధర్మకర్తలు కీర్తిశేషులు పొట్నూరు కామరాజు మాణిక్యం దంపతులు కుమారుడు బాస్కర్ రావు ఈశ్వరమ్మ దంపతులు వంశీయులు రాము కళ్యాణి మురళి యశోద దంపతులు వారిచే మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు సంబంధిత బంధు వర్గం కుటుంబ సభ్యులతో సంబరాలు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు.

## 5వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



సారవకోట, మార్చి 10, మేజర్ న్యూస్:

సార్వకోట మండలం ఆవలంగి గ్రామం జేబీటీ పాఠశాలలో 5వ తరగతి చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల వ్యవస్థాపకులు జయ మోహన్ గాంధీ తెలిపారు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు బాగా చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలని ఎంపీడీఓకి వినతి

లక్కవరపుకోట, మార్చి 10, మేజర్ న్యూస్

మండలములో వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు గా విధుల నిర్వహిస్తున్న కార్యదర్శులు తమకు పని భారం రోజు రోజుకు పెరిగిపోతుందని పని భారం తగ్గించాలని కోరుతూ కార్యదర్శులు ఎల్ కోట ఎంపీడీఓ ఎస్ అప్పారావు కి పంచాయతీ సంగమ నాయకుల ఆధ్వర్యములో వినతి పత్రం ద్వారా అభ్యర్ధించారు ఈ సందర్బంగా వారు



పంచాయతీ కార్యదర్శులు సంఘం నాయకులూ రాజకుమార్ మాట్లాడుతూ ఇప్పుడు చేస్తున్న అనేక సర్వే లు. ,సచివాలయం బాధ్యతలు గ్రామాభివృద్ధి శానిటేషన్ ,హౌస్ టాక్స్ వసూలు ఇలా రకరకాల పనుల భాధ్యతల వలన పనిభారం పెరిగిపోయిందని దీనివలన ఒత్తిడికి గురి అవుతున్నామని కావున ప్రభుత్వము తమపై పనిభారం తగ్గించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు మని గౌరవ ఎంపీడీఓ కార్యదర్శుల సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిస్కారానికి ప్రయత్నిస్తాను అని కార్యదర్సులకు తెలిపారు.

# ఘనంగా దొన్నుదొర జన్మదిన వేడుకలు

అరకులోయ,మార్చి10, మేజర్ న్యూస్:

అరకులోయలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,తెలుగుదేశంపార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్.దొన్నుదొర జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో గల క్యాంప్ కార్యాలయం వద్ద టిడిపి సీనియర్ గిరిజన నాయకుడు,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. నియోజకవర్గం పరిధిలోని ఆరు గిరిజన మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు, వ్యాపారులు,వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది జన్మదిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని దొన్నుదొరకు శుభాకాంక్షలు తెలిపారు.క్యాంప్ కార్యాలయంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, కుటుంబ సభ్యులు,టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సతీమణితో కలిసి నాయకుడు దొన్నుదొర కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అదేవిధంగా పుట్టినరోజు వేడుకల సందర్భంగా అరకులోయ ముఖ ద్వారంలో గల గుడ్ మార్నింగ్ రిసార్ట్లో దొన్నుదొర ప్రేమ విందు ఏర్పాటు చేశారు. పలువురు ప్రముఖులు ఎందుకు హాజరై శుభాకాంక్షలు తెలిపి దీవించారు.ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ తన జన్మదిన వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.తాను ఈ స్థాయిలో ఉండడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రధాన కారకులని,వారికి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన చెప్పారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయడంతోపాటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయాలన్నదే తన అభిమతమని దొన్నుదొర పేర్కొన్నారు.



## ఈ నెల 12 న పెరు మాలి పి. హెచ్.సి.దగ్గర కంటి పరీక్షలు

తె ర్లాం, మార్చి 10, మేజర్ న్యూస్

ఈ నెల 12 న పెరు మాలి పి. హెచ్.సి. దగ్గర కంటి పరీక్షలు నిర్వహించ నున్నట్టు డాక్టర్ ఎస్.వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారనీ ఆయన తెలిపారు. కంటి పరీక్షలు తో పాటు కంటి సమస్యలు ఉన్నా వారు తమ తమ ఆధారుకార్డు రేషన్ కార్డు పట్టుకొని ఆ రోజు ఉదయం 9గంటలకు హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని పెరు మాలి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఆఫ్తాలిక్ అధికారి జి. వసంత రావు ఉన్నారు.

## పంచాయితీ కార్యదర్శులు డి ఎల్ పి ఓ కీ వినతి

సంతబొమ్మాళి, మర్చి 10,మేజర్ న్యూస్ :

ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యదర్శులు విధులలో పని భారం ఎక్కువగా ఉన్నందున పని భారం తగ్గించమని టెక్కలి డివిజన్ డిఎల్పిఓ ఆర్ గోపిబాల, మండలఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ వో పి ఆర్ డి, మండల పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షులు డి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు యు ఉమాపతి , కె.రాజు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పకళలకు నిలయం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం

మెళియాపుట్టి, మార్చి 10, మేజర్ న్యూస్ :

భారత దేశంలో ప్రసిద్ధి చెందిన ఆలయాల్లో శ్రీకాకుళం జిల్లాలో మెళియాపుట్టి మండల కేంద్రంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయం ఒకటి. 1840వ సంవత్సరంలో పర్లాకిమిడి(ఒడిస్సా)మహారాజు అయినటువంటి వీరేంద్ర ప్రతాపరుద్రుడు తన భార్య విష్ణుప్రియ కోరిక మేరకు ఈ ఆలయాన్ని నిర్మించారు.గర్భాలయంలో కంచు తో తయారుచేయబడిన విగ్రహాలను రాధా గోవిందుడు మరియు చెలికత్తె లలితాంబ లుగా భక్తులు కొలుస్తారు. పర్లాకిమిడి నగరానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మహేంద్రతనయ నదీతీరాన మెళియాపుట్టి గ్రామంలో ఈ ఆలయ నిర్మాణాన్ని నిర్మించారు. మహారాణి తల్లిదండ్రులు పసుపు కుంకుమలు నిమ్మిత్తం ఇచ్చిన ఆభరణాలతో పాటు ఒక లక్ష రూపాయలు వెచ్చించి ఆమె పేరున వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించారు. గర్భగుడిలో ప్రతిష్టించిన మూలవిరాట్ విగ్రహాలను బృందా వనం నుంచి తప్పించినట్లు ఇప్పటికీ ఆ కాలం నాటి వ్యక్తులు చెబుతూ ఉంటారు.

**ఆలయ నిర్మాణం ఇలా జరిగింది**

అప్పటిలో ఒడిశా బరంపురానికి చెందిన మతర అనే గ్రామం లోని శిల్పులతో సుమారు 15 ఏళ్ల పాటు ఆలయ నిర్మాణ ప్రక్రియను కొనసాగించినట్లు చరిత్ర చెబుతోంది.ఈ యొక్క ఆలయ నిర్మాణం భారతదేశంలోనే ఒక చెప్పుకోదగ్గ ఆలయం గా నిర్మించే తీరుగా వీరేంద్ర ప్రతాప రుద్రుడు నిర్మించారు .ఆలయాన్ని పూర్తిగా రాతితో నిర్మించారు తుమ్మ బంకను కలిపి ఏనుగులతో తొక్కించిన మిశ్రమం తయారుచేసి ఆ మిశ్రమాన్ని ఆలయ తయారీకి ఉపయోగించడం వలన మరింత శోభ సంతరించుకుంది. విశిష్ట శిల్పకళా నైపుణ్యంతో నిర్మించిన పురాతనమైన ఈ ఆలయం నేడు సరైన ఆదరణ లేక వెలవెలబోతోంది . అలాగే ఆలయ ద్వారం లో ఉన్న తలుపులు,ఆలయానికి చుట్టుపక్కల ఉన్న భవనాలకు వేయడానికి తలుపుల కోసం మైసూరు నుంచి కర్ర చెక్కలను తెప్పించారు వందలాది మంది విశ్వబ్రాహ్మణులు ఆరేళ్లపాటుతలుపులను తయారు చేసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ రంగవల్లులతో ఆలయాన్ని సింగారించటం తో మరింత శోభ సంతరించుకుంది. చుట్టుప్రక్కల ఉన్నటువంటి భవనాలు శిథిలావస్థలో భవనాలు మరమతులు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఆలయ నిర్వహణ ఇలా ఉండేది**

పర్లాకిమిడి రాజవంశస్థుల కు రెండవ ఎస్టేట్ గా ఉన్న మెళియాపుట్టి లో 50 గ్రామాల నుంచి వచ్చే ఫలసాయాన్ని ఆలయ సన్నిధిలోని 30 గదులలో









నిల్వచేసి అప్పట్లో పనిచేసే 42మంది అర్చకులు 25 మంది పనివారలకు జీతాలు చెల్లించే వారు. స్వామి వారికి నిత్య ధూప దీప నైవేద్యాలకు సామంతుల కు చెల్లింపులు ఇక్కడ నుంచే జరిపేవారు. ధాన్యపు కారాగారాల తో పాటు గోశాలలో స్వామి వారికి నిత్య పుష్పాలంకరణ నిమిత్తం సంపంగి తోటలు , జామ, మామిడి తోటలు వివిధ రకాల పండ్ల తోటలు ఏర్పాటు చేశారు. వీటితో నిత్యం అంగరంగ వైభవంగా కార్యక్రమాలు చేసేవారు. నేడు ఒక్క అర్చకుడు మాత్రమే పూజలు నిర్వహిస్తున్నారు .

**సొరంగ మార్గంకూడా తవ్వారు**

మెళియాపుట్టి ఆలయం నుండి పర్లాకిమిడి బృందావన్ ప్యాలెస్ గా పిలువబడే పర్లాకిమిడి రాజుల ఉద్యానవనానికి స్వరంగ మార్గం కూడా ఉండేదని ఇక్కడినుంచి బంగారు నాణేలు, మెళియాపుట్టి లో పండే ఫలసాయం ఇతర వస్తువులు ఆ సొరంగ మార్గం ద్వారా పర్లాకిమిడి రాజుగారి కోట కు చేరవేసేవారని పలువురు చెబుతున్నారు. ఇప్పటికీ ఆ సొరంగ మార్గం ఉన్నట్లుగా చెబుతున్నారు.

**శిధిలావస్థలో ఆలయం**

ప్రస్తుతం ఆలయ చుట్టుప్రక్కల ఉన్న రాతి ప్రహరీ , గదులు అన్నీ కూడా శిధిలావస్థ లో ఉన్నాయి. గతం లో ఇక్కడ శుభకార్యాలు చేసేటప్పుడు ఆ గదులలో సామాగ్రి తో పాటుగా ప్రజలు కూడా సేదతీరేవారు. ప్రస్తుతం శిధిలావస్థలో ఉండటం వలన గదులన్నీ అధ్వాహ్నంగా తయారయ్యాయి. ఇదే ఆలయం మాదిరిగా నిర్మాణం చేపట్టాలనే ఉద్దేశ్యంతో కొంతమంది ఇతరరాష్ట్రాల నుండి వచ్చి ఫోటోల సేకరణ చేసి వెళ్లినప్పటికీ అది వారికి సాధ్యం కాలేదు. 8 నెలల క్రితం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయాన్ని స్వాధీనం చేసుకుని బోర్డులు ఏర్పాటు చేసి ఆలయంలో హుండీ పెట్టారు. అయితే అధికారులు స్వామివారికి ధూప ,దీప నైవేద్యాలు ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు చేయలేదని తెలుస్తోంది. అదేవిధంగా అర్చకుడుకు నెలవారి జీతం ఇంతవరకు దేవాదాయ శాఖ అధికారులు చెల్లించలేదని సమాచారం. దేవాదాయ శాఖ అధికారులు స్పందించి స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు నిర్వహణ కొరకు, అర్చకునకు నెలవారి జీతం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, దేవాలయం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# దర్గాగా దాసుడు భూత వైద్యం

**సంతబొమ్మాళి, మర్చి 10,మేజర్ న్యూస్ :**

మండలంలో హనుమంతు నాయుడుపేట పంచాయితీ పోతునాయుడుపేటలో దర్జాగా దాసుడు భూత వైద్యం. రెయ్యమ్మదాసుడు పరపటి రాము ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. భక్తుల బలహీనత ఆసరాగా చేసుకుని కోట్లాది రూపాయలు దోచుకుంటున్నాడు. ఇతర ప్రాంతాలవారే టార్గెట్గా ఈ దోపిడీని కొనసాగిస్తున్నాడు అయితే బాధితులకు తను అమ్మవారి స్వరూపమని అమ్మవారు నగలు అంటే ప్రీతి అని తమ దగ్గర ఉన్న నగలు అన్ని ఇచ్చేస్తే మీ కష్టాలు తీరిపోతాయని నమ్మించి దోపిడీ చేస్తున్నాడు. ఇలా ఇప్పటివరకు సుమారు 70 కేజీల బంగారాన్ని సంపాదించినట్లు స్థానికుల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా భక్తులు కోరిన ఇంటి వద్ద క్షుద్ర పూజలు చేసి లక్షల్లో డిమాండ్ చేసేవాడని గతంలో ఆరోపణలు ఉన్నాయి . గత కొద్ది సంవత్సరాల వ్యవధిలోనే కోట్లాది రూపాయల డబ్బును, ఆస్తులను ఇలానే సంపాదించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దాసుడు సొమ్ముతో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చక్కగా వ్యాపారం చేసుకుంటూ దాసుడు దేవుడితో సమానమని బయటకు పుకారులు పుట్టిస్తున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రధాన దేవాలయాలు మూసివేసిన ఇక్కడ భూత వైద్యం మాత్రం స్థానిక పోలీసుల దయవలన, స్థానిక నాయకుల అండదండలతో ఆగలేదు. ఇటీవల కాలంలో శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో క్షుద్రపూజలతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మండలంలో హనుమంతు నాయుడు పేట పంచాయతీ పోతునాయుడుపేట గ్రామంలో మూఢనమ్మకాలు పూజలు బహిరంగంగానే కొనసాగుతున్నాయి ప్రతివారంలో సోమ, గురు, శనివారం మూడు రోజులు ఆ గ్రామంలో కొత్తకొత్త వ్యక్తులతో, వాహనాలతో కనిపిస్తున్నా నిఘా పెట్టాల్సిన అధికారులు మాత్రం మౌనంగానే ఉంటున్నారు. సైన్స్ అభివృద్ధి చెందుతున్న తరుణంలో మూఢనమ్మకాల పై అవగాహన కల్పించాల్సిన పోలీసులు మౌనంగా ఉండడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

- ఆగని దాసుడు ఆగడాలు
- దాసుడు దోపిడీపై పోలీసుల మౌనం ఎందుకు?
- కన్నెత్తి చూడని పోలీస్ బాస్ లు
- కోట్లాది రూపాయల ఆస్తులు గడించిన దాసుడు
- పతి పూజల్లో మహిళలు వద్ద బూతులతో రెచ్చిపోతున్న దాసుడు
- అమాయకులే దాసుడు టార్గెట్

ఈనెల ఆరవ తేదీన గురువారం దాసుడు దగ్గరకు వచ్చిన టెక్కలి మండలం బొరిగిపేట గ్రామానికి చెందిన రోనంకి ధర్మారావు (అప్పన్న) అనే వ్యక్తికి పళ్లెంలో 50 రూపాయలు పెట్టాడని దాసుడు ఆగ్రహించి ధర్మారావు పై దాడి చేయడంతో పలు పత్రికలలో కథనాలు వెలువడినప్పటికీ కనీసము పోలీసులు గాని సంబంధిత అధికారులు గానీ స్పందించకపోవడం చర్చినియాంశంగా మారింది. దీని బట్టి చూస్తే పోలీసులకు ముడుపులు ఏ విధంగా



అందుతున్నాయో అర్థమవుతోందని పలువురు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు .దాసుడుపై పత్రికలలో కథనాలు వస్తే దానిపై ఇంటిలిజెన్సీ, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఆరా తీసినట్లు హడావిడి చేసి దాసుడు దగ్గర పెద్ద మొత్తంలో ముడుపులు లాగేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. శుక్రవారం పలు పత్రికలో మూఢనమ్మకాల పేరుతో దాసుడు నిలువు దోపిడీ చేస్తున్నాడని కథనాలు ప్రచురితం అయినప్పటికీ, శనివారం మళ్లీ దర్జాగా దాసుడు భూత వైద్య పూజలు చేసి ప్రజలను మోసం చేస్తున్నాడు.

మూఢనమ్మకాలో మునిగి కొందరు ఒరిస్సా, విజయనగరం సుధీర ప్రాంతాల నుండి అక్కడికి వస్తూ ఉంటారని , వచ్చినవారు కొత్త గ్రామంలో ఎక్కడెక్కడో తిరుగుతూ ఉండటం తో పలువురు భయాందోళన చెందుతున్నారు. భూతవైద్యం, మూఢనమ్మకాలు పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న వారిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

**- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

**విశాఖపట్నం, మర్చి 10,మేజర్ న్యూస్ :**

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో



ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపథ్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 90 వినతులు

**- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

**విశాఖపట్నం, మర్చి 10,మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (%ా+=ా%) కు 90 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 90 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 03, 2వ జోన్ కు 14, 3వ జోన్ కు 21, 4వ జోన్ కు 6, 5వ జోన్ కు 11, 6వ జోనుకు 17, 8వ జోన్ కు 10, 9వ జోన్ కు 8, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 8 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ - అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 17, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 50,




ఇంజినీరింగు విభాగమునకు 11, మొక్కల విభాగమునకు 02, యు.సి.డి విభాగానికి 03 కలిపి మొత్తంగా 90 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎస్.వి. నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, డి.సి.ఆర్. ఎస్.శ్రీనివాస్, డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, సత్యనారాయణ రాజు, రాజేంద్ర కృష్ణ, సి.పి. మీనా కుమారి, డి.సి.పి. హరిదాసు, కార్య నిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, డి.పి.ఒ.లు ఎం.వి.డి. ఫణిరామ్, ఎల్.సురేష్, సి.వి.ఒ. డాక్టర్ ఎన్.కిశోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం: డిసి. శ్రీకాంత్ రెడ్డి

**మెలియాపుట్టి. మార్చ్ 10. మేజర్ న్యూస్ :**

సారా నిర్మూలనకు ప్రజలు సహకరించి మామిడి గుడ్డి గ్రామాన్ని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డి సి. డి .శ్రీకాంత్ రెడ్డి కోరారు. సోమవారం మెలియాపుట్టి మండలం మామిడి గుడ్డి గ్రామంలో నవోదయ 2.0. కార్యక్రమములో భాగముగా గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ నాటు సారా సమూలంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నాటు సారా త్రాగినందువలన కలిగిన నష్టాలను ప్రజలకు



వివరించారు. ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని వినియోగించుకుని అభివృద్ధి చెందాలన్నారు. గ్రామాలలో విరివిగా నాటు సారా సేవించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచి నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలన్నారు.సారా అమ్మకం వృత్తిగా చేసుకున్న వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామస్తుల చే నాటు సారా నిషేధం పై ప్రతిజ్ఞ చేయించారు . నాటు సారా తయారు చేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో. పి నరసింహ ప్రసాద్, తాసిల్దార్. బి.పాపారావు, సర్పంచ్ తనయుడు మాలతి శ్రీధర్, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి సిహెచ్. తిరుపతి నాయుడు, టెక్కలి ప్రొబిషన్ ఎక్సైజ్ సీఐ .ఎస్.కె మీరా సాహెబ్, ఎస్సై. రమేష్ బాబు, మామిడి గుడ్డి హెడ్ ఆఫ్షన్ అధికారి కే. గాయత్రి, పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గ్రీష్మ ఎంపిక పట్ల హర్షం

**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్ న్యూస్:**

ఎమ్మెల్సీగా కావలి గ్రీష్మ ఎంపిక పట్ల మండల టీడీపీ ఎస్సీవిభాగం ప్రతినిదులు చింతల సింహాచలం, దువ్వాడరపు సింహాచలంలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎస్సీలకు సమజిక స్థానం కల్పించిందన్నారు. గ్రీష్మ తల్లి కావలి ప్రతిభాభారతి గత టిడిపి హాయాంలో పలు శాఖల మంత్రిగా, ఎమ్మెల్సీగా పని చేశారని వారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, కేంద్రపౌరవిమానాయశాఖామంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడుకు, రాష్ట్ర వ్యవసాయాశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలిపారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**మెలియాపుట్టి. మార్చి 10. మేజర్ న్యూస్ :**

ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న 12 వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మెలియాపుట్టి మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు కోరారు. సోమవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో జనసేన అధినేత ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక నిర్వహించనున్న మొదట ఆవిర్భావ దినోత్సవం సభకు ప్రతి ఒక్క జన సైనికుడు, వీర మహిళలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జనసేన పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త, జిల్లా సుడా చైర్మన్ కొరికన రవికుమార్, పాతపట్నం నియోజకవర్గం జనసేన నాయకురాలు కోరికన భవాని ఆదేశాల మేరకు పాత పట్టణం నియోజకవర్గంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు వీరనారీమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం హలో పాతపట్నం.. చలో పిఠాపురం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు డోల క్రాంతి కుమార్, కిరణ్ కుమార్, సన్నారతో, మణికంఠ తదితరులు ఉన్నారు.

# రేపటి నుంచి శ్రీ రాధాకాంతస్వామి ఉత్సవాలు



**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్ న్యూస్:**

మండలం కొత్తపల్లి గ్రామంలో ఈనెల 12వ తేదీనుంచి 14వ తేదీవరకు శ్రీరాధాకాంత స్వామి డోలో మహోత్సవాలు ఘనంగా నిర్వహించటం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించాలని కొత్తపల్లి, రామకృష్ణాపురం గ్రామస్థులు కోరారు. ఈ మూడు రోజులు స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని, అలాగే ప్రతిరోజు రాత్రి 10 గంటలనుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింటం జరుగతుందని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్థులు కోరారు.

# ముమ్మరంగా గాలికుంటు వ్యాధి టీకాలు

**- 637 పశువులకు టీకాలు - పశువైద్యాధికారి కిరణ్కుమార్**

**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్ న్యూస్:**

గ్రామాల్లో పశువులకు ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరుగుతుందని కోటబొమ్మాళి పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్కుమార్ అన్నారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలం చిట్టేవలస, చలమయ్యపేట,



సింహాద్రిపురం, గంగారాం, కొత్తపేట, సరియాపల్లి, చిన్నహరిశ్చంద్రపురం, సౌడాం, బంజీరుపేట తదితర గ్రామాలలో 637 పశువులకు వేయటం జరిగిందన్నారు. టీకాలు కార్యక్రమం చల్లని వేళలో మాత్రమే చేయాలని, ఉదయం 6.00నుండి 9.30గంటల వరకు పశువైద్యాధికారి పర్యవేక్షణలో వేసుకోవాలి, 3 నెలలు దాటిన పశువులు అన్నింటికి టీకాలు వేయాలి, చూడు పశువులకు కూడా చేయవచ్చు. నిండు చూడు పశువులకు వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు లక్ష్మీనరసమ్మ, పద్మ, తరుణమ్మ, వెంకటేష్, చిరంజీవి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# "ఫీజు పోరు...యువత పోరు" ను విజయవంతం చేయండి

**- నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షుడు వినోద్**

**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్ న్యూస్:**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన శ్రీకాకుళం లో జరుగు ఫీజుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ బూత్ కమిటీల అద్యక్షులు సింగు పురం వినోద్ కోరారు. ఈయన సోమవారం విలేకర్లుతో మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు టెక్కలి పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అధ్యక్షతన ర్యాలీగా బయలుదేరి శ్రీకాకుళం కలెక్టరేట్ దగ్గరకు చేరుకోవడం జరుగుతుందని అన్ని గ్రామాల నుంచి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులుతో పాటు




కార్యకర్తలు, నాయకులు యువకులు అందరూ హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకట్రావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు మెండ జగన్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పవన్ కుమార్, యమ్పీటీసీ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**పలాస,మార్చి 10,మేజర్ న్యూస్ :**

అంగన్వాడీలకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,అంగన్వాడీలపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి,అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు ఎన్ హైమావతి,బి సునీత,యం మంజులకుమారి, డి సునీత,హేమలత తదితరులు డిమాండ్ చేశారు.తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలపై నిర్బంధానికి నిరసనగా స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 42 రోజుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉండగా ఈ ప్రభుత్వం ఇదగో అదిగో అంటూ కాలయాపన చేస్తుందని విమర్శించారు.



ఇచ్చిన హామీలు అమలు కోసం మార్చి 10 వ తేదీన విజయవాడ ధర్నాకు పిలుపునిస్తే అంగన్వాడీలను నిర్బందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పాత జి ఓ లను కొత్తగా ఇచ్చినట్లు అబద్ధాలు ఆడడం మాని అంగన్వాడీల కనీస కోర్కెలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26 వేలు చెల్లించాలని,గ్రాడ్యూటి అమలు చేయాలని,యాప్ లు తగ్గించాలని,మినీ సెంటర్లని మెయిన్ సెంటర్లగా మార్చాలని, మెనూ చార్జీలు పెంచాలని,ప్రీ స్కూల్ ను బలోపేతం చేయాలని,మట్టి ఖర్చులు చెల్లించాలని,గాస్ సరఫరా చేయాలని, మెటర్నటి లీవులు ఇవ్వాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ కు అందజేశారు.డిమాండ్లు పరిష్కారం కాకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బి నిర్మల,కె జ్యోతి,బి చామంతి, ఇందుమతి, జయలక్ష్మి, అప్పలనరసమ్మ,మాలతి,నాగేశ్వరి,భువనేశ్వరి, సరోజిని తో పాటు పలాస,మందస, సోంపేట ప్రాజెక్ట్ ల నుండి అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 వినతులు

**పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ రామారావు**

**పలాస,మార్చి 10,మేజర్ న్యూస్ :**

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 వినతులు అందాయని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్.ఎస్)కార్యక్రమం లో త్రాగునీటి కులాయి కనెక్షన్ కొరకు,టిడ్కో ఇండ్లకు సంబందించి పలు దరఖాస్తులు వచ్చాయని,అలాగే జనన మరణాలు కు సంబంధించి,వితంతు పెన్షన్లు వంటి పలు సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు రాగా అందులో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు కొరకు 9,టిడ్కో ఇండ్ల కొరకు 1,పెన్షన్ లు కొరకు 2,త్రాగునీటి కుళాయి కొరకు 1 దరఖాస్తు అందినట్లు తెలిపారు.ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని,ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు స్పష్టం చేశారు.



# వైసీపీ హయాంలోనే ఫీజు బకాయిలు

## కూటమి ప్రభుత్వంపై నిందలు తగునా..

### : సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ

సారవకోట, మార్చి 10, మేజర్‌న్యూస్

గతవైకాపా ప్రభుత్వం విద్యార్థులకు కళాశాలలకు ఫీజు బకాయలు పెట్టి కూటమి ప్రభుత్వం పై బురద ప్రయత్నం చేస్తున్న వైసీపీ నేతల మాటలను విద్యార్థులు ప్రజలు నమ్మే స్థితిలో లేరని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు . గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం పోటీ చేయకుండా మీ పార్టీ మద్దత్తు ప్రకటించిన అభ్యర్థులపై టీడీపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవటం జరిగిందని,వైకాపా ప్రభుత్వం జగన్ హయాంలో పెట్టిన ఫీజు బకాయిలు రూ.4,271 కోట్లు. అందులో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2,832 కోట్లు.. వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు.. పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.450 కోట్లు కదా అని సూటిగా ప్రశ్నించిన కత్తిరి,ప్రస్తుత విద్యా సంవత్సరానికి రూ.788 కోట్ల ఫీజులు నేరుగా కాలేజీలకు చెల్లించిన కూటమి ప్రభుత్వమని, గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు చెల్లింపునకు ఆమోదం తెల్పిందని త్వరలో నిధులు సర్దుబాటు అవుతాయని, రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చి, ఖజానాని కొల్లగొట్టిన వైసిపి నేతలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో జగన్ ప్రభుత్వం బకాయిలు రూ.352 కోట్లు..గుడ్లు–రూ.200కోట్లు, చిక్కీలు..రూ.60 కోట్లు బకాయిలు. ఆయా, నైట్ వాచ్‌మెన్ వేతన బకాయిలు రూ.65.21 కోట్లు.. క్లీనింగ్ మెటీరియల్స్ బకాయిలు రూ.22.69 కోట్లు..అడిషనల్ మెనూ బకాయిలు రూ.3.90 కోట్లు ఇలా బకాయలు పెట్టి కూటమి ప్రభుత్వం పై నిందలు వేయటం వైకాపా నాయకులు కు భావ్యం కాదని కత్తిరి వెంకటరమణ.హితవు పలికారు.

# అంబరాన్నంటిన క్రికెట్ క్రీడాకారుల సంబరాలు

### - వై ఎం సి ఏ తరపున భారీ స్క్రీన్ ఏర్పాటు
### - రోహిత్ సేన అసాధారణ విజయం
### - వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు



నరసన్నపేట, మార్చి 10, మేజర్ న్యూస్

ఛాంపియన్ ట్రోఫీ విజేతగా టీమిండియా గెలుపు పట్ల నరసన్నపేట పట్టణంలోని క్రీడాభిమానులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానిక కళాశాల క్రీడా మైదానంలో వై ఎం సి ఏ ఆధ్వర్యంలో భారీ స్క్రీన్ ఏర్పాటుచేసి క్రికెట్ క్రీడా అభిమానులకు కనులవిందును అందించారు. భారత్ గెలుపే లక్ష్యంగా క్రీడ అభిమానులతో పాటు వైఎంసిఏ కాంక్షించిందని, రోహిత్ సేన వీరోచిత పోరాటంతో భారత్ గెలుపు లక్ష్యం సాధ్యపడిందని వైఎంసిఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు అన్నారు. వై ఎం సి ఏ ఆధ్వర్యంలో భారీ స్క్రీన్ ఏర్పాటుచేసిన ప్రతిసారి భారత్ విజయం నమోదు చేస్తుందని, ఈ విజయం యువతకు స్ఫూర్తినిచ్చిందని, క్రీడల పట్ల ఆసక్తి రేకిస్తుందని చిట్టిబాబు అన్నారు. క్రీడాకారుల కోరికను నెరవేర్చిన భారత క్రికెట్ జట్టుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వై ఎం సి ఏ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవతో నరసన్నపేట క్రీడా అభిమానులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కోచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రికెట్ తర్ఫీదు క్రీడాభిమానులు, విద్యార్థులు ఉపయోగించుకోవాలని గొద్దు చిట్టిబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో జి సాయి, వి వి కే గుప్తా, వి రమేష్, సిహెచ్ ఉమా, మనీ వై ఎం సి ఏ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దబ్బగడ్డ అక్రమాలపై రెవెన్యూ దర్యాప్తు

### 15 మంది అక్రమంగా ఇల్లు నిర్మాణం చేపట్టినట్టు పరిశీలనలో వెల్లడి
### అక్రమంగా నిర్మించిన ఇల్లు ఎందుకు తొలగించరాదన్న నోటీస్ జారీ



మక్కువ, మార్చి 10, మేజర్‌న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లా , దబ్బ గడ్డ గ్రామంలో తాహాశీల్దార్ షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై దర్యాప్తు నిర్వహించారు. గ్రామంలో ల్యాండ్ యాక్టివేషన్ లేఅవుట్ ను రెవిన్యూ అధికారి షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో బృందం పరిశీలించింది. ల్యాండ్ అక్విజేషన్ జరిగిన 4.90 ఎకరాల భూ విస్తీర్ణలి గతంలో కేవలం ఆరుగురికి మాత్రమే పట్టాలు ఇవ్వడం జరిగిందని విచారణలో గుర్తించారు. అయినప్పటికీ పట్టాల పొందిన వారు ఎవరు కూడా నిర్మాణ పనులు చేపట్టలేదని అధికారుల దర్యాప్తులకు గుర్తించారు. ఇందులో భాగంగా మరో 15 మంది అక్రమంగా ప్రభుత్వ ల్యాండ్ ఎక్విజేషన్ భూములు ఇల్లు కట్టించుకున్నట్టు కనుగొనుట జరిగిందని తాహాశీల్దార్ షేక్ ఇబ్రహీం గుర్తించిన జరిగిందని వెల్లడించారు. ప్రభుత్వ భూముల అక్రమంగా ఎల్ల నిర్మాణం చేపట్టిన సదర వ్యక్తులపై చర్యలకు నోటీసులు ఇచ్చి , వారి ఇళ్ళు ఎందుకు తొలగించ మరాదని సంజాయిషీ ఇవ్వాలని తెలుపుతూ నోటీసులు జారీ చేసినట్టు తాహాసిల్దార్ తెలిపా. ఆక్రమణదారులు ఇచ్చిన సంజాయిషీ మేరకు నివేదిక జిల్లా కలెక్టర్ కి నివేదించనున్న తాహాసిల్దార్ తెలిపారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజారోహణ

## మంగళవాయిద్యాలతో ఊరేగింపు



అనకాపల్లి, మార్చి 10, మేజర్ న్యూస్:

పట్టణంలోని దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవ అనంతరం స్వామివారిని పెండ్లి కుమారునిగా అలంకరించి గరుడ ఆల్వార్లకు ఆగమ శాస్త్ర ప్రకారంగా పూజలు చేసి ధ్వజస్తంభం హోమగుండం నుండి తీసిన అవిశ్య ప్రసాదం సమర్పించి గోవింద నామస్మరణతో, ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత వైభవంగా దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం విజయబాబు, పులకండం గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు, సాయంత్రం 6 గంటలకు దేవాలయం నుండి స్వామి వారు ప్రత్యేక రథంపై ఆశీనులై మంగళ వాయిద్యాలతో ఆచార్యులవారు పూరజనులతో మల్లవరపు వారి వీధిలోనున్న కన్యాదాత ఇంటికి ఊరేగింపుగా వెళ్లి మా సోమవారిని మీ ఇంటికి తీసుకు వచ్చాము, మీ ఇంటి ఆడపిల్ల బహు చక్కని సుగుణాల రాశి అయిన శ్రీ అలివేలు మంగ తల్లిని మా స్వామివారికి ఇచ్చి వివాహం చేయవలసిందిగా పెద్దలు పురోహితులు ఆధ్వర్యంలో కోరారు. ఆడపిల్ల వారు ఎంతో పారవశ్యంతో ఆనందం బరితులై సాక్షాత్ శ్రీమన్నారాయణుడే భూవిపై వెలసి మా ఇంటికి వచ్చి మా ఆడపిల్లను తనకు ఇవ్వమని పెద్దలందరూ కోరడం మేము చేసుకున్న అదృష్టం, మా పూర్వజన్మ సుకృతం అని తెలియజేసి మా బంగారు తల్లి అలివేలు మంగతో వివాహానికి అంగీకరించి ఊరేగింపుగా బయలుదేరి దేవాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి టి రాజ సులోచన, అర్చకులు పులకండం ప్రసాద్ బాబు, పులకండం రాజేష్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోళి మురళి, సిహెచ్ నూకరాజు, కొణతాల అరుణ, వేదుల సూర్యప్రభ, సోమదుల తులసి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి 20వ తీర్థ మహోత్సవం

కశింకోట, మార్చి 10 మేజర్ న్యూస్ :



మండలంలో బయ్యవరం గ్రామం వెలసిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 20 వ తీర్థ మహోత్సవం సందర్భంగా వైసిపి మాజీ మండల అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఉదయం నుండి ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు జరిగాయి. బయ్యవరం గ్రామంలో కాకుండా చుట్టుపక్క గ్రామానికి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు చీర సారెలు సమర్పించారు,అమ్మవారిని మాజీ శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ , వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, వైసిపి నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మండల ఎంపిపి కలగా లక్ష్మీ , గున్నయ్య నాయుడు దంపతులు,మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ అమ్మవారి సన్నిధిలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణం లో, బయట విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొన్న నాగ సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్లబిల్లి నానాజీ, గ్రామ పార్టీ కార్యదర్శి నార్ని శ్రీనివాస రావు, పార్టీ వైసీపీ సీనియర్ నాయకులు జి.గణేష్,గ్రామ పెద్దలు కొల్లి వెంకట్రావు ,భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గురువును మించిన శిష్యులుగా ఎదగాలి

### - మరవకు మరవకు తల్లితండ్రులను, గురువులను
### - రవీంద్రభారతి ప్రిన్సిపాల్ ఘోర చంద్ పల్కా

శ్రీకాకుళం , మార్చి 10, మేజర్ న్యూస్:




గురువును మించిన శిష్యులు గా ఎదగాలని, ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లితండ్రులను, గురువులను మరచిపోకూడదని అదే మిమ్మల్ని ఉన్నత స్థానంలో నిలుపుతుందని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఘోర చంద్ పల్కా సోమవారం అన్నారు. స్థానిక మండలవీధి రవీంద్రభారతి పాఠశాలలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులోభాగముగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువును పూర్తి చేసుకొని తోటి విద్యార్థులను, గురువులను విద్యాసంస్థకు వీడ్కోలు చెప్పాల్సి వస్తుందని, ఈ సందర్భాన్ని ప్రతి విద్యార్థి ఎదుర్కోక తప్పదన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులతో విడదీయరాని అనుబంధం ఏర్పడుతుందని, ఆ మధుర జ్ఞాపకాలు జీవితాంతం ఉంటుందని, వీడ్కోలు చెప్పడం అంటే సంతోషం, బాధల మిశ్రమ సందర్భమన్నారు. భవిష్యత్తును ఆనందమయంగా మార్చుకునేందుకు చాలా శ్రమ, కష్టపడాలని, భవిష్యత్లో దేనికీ బయపడకూడదని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని నింపుకొని జీవితంలో ఎలాంటి సవాలు ఎదురైనా సులభంగా అధిగమించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు నిజానికి ఎప్పుడూ కఠినంగా ఉండరని, మీ భవిష్యత్ కోసమే శ్రమిస్తారని, మా విధులను నిర్వర్తించేటప్పుడు మేము కొన్నిసార్లు కఠినంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో వచ్చే అన్ని రకాల పరిస్థితులకు మిమ్మల్ని సిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతోనే మేము అలా చేసామని, జీవితం ఎల్లప్పుడూ సజావుగా ఉండకపోవచ్చు కాబట్టి మీరు సవాళ్లను ఎలా అధిగమించాలో తెలుసుకోవాలన్నారు. వేడుకలలో భాగముగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమములో డీన్ నాగరాజు, డిఐ రమేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లితండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

# ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ స్వయం ప్రతిపత్తి సంస్థ



పలాస, మార్చి10, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ సంస్థ స్వయం ప్రతిపత్తి సంస్థ అని,దీనికి స్వశక్తితో నడచే వ్యవస్థ ఉందని ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు.సోమవారం పలాస లో గల ఆయన స్వగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థకు బడ్జెట్ లో నిధులు కేటాయించదని,ఇది సంపద సృష్టించే సంస్థ అని, ఎవరిపై ఆధారపడే సంస్థ కాదని అన్నారు.ఆస్తులపై రాబడి వచ్చే విదంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రస్తుతం ఆరు నుంచి ఏడు కోట్ల రూపాయలు వరకు ఆదాయం వస్తుందని అన్నారు. అంతే కాకుండా తమ సంస్థలో పనిచేసిన 42 మంది సిబ్బందికి తామే జీతాలు సమకూర్చు కుంటామని ప్రభుత్వంపై ఆధారపడాల్సిన పని లేదని అన్నారు. మూలపేట వద్ద పోర్టునిర్మాణం పూర్తయితే వేర్ హౌస్ గిడ్డంగులు నిర్మించేందుకు భూములు అవసరం అవుతాయని,వీటిని రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో మార్కెట్ విలువ ప్రకారం కొనుగోలు చేస్తామన్నారు.సంస్థ ఎండి శేఖర్ బాబు,ప్రిన్సిపల్ సెక్రటరీ,ఫైనాన్స్ సెక్రటరీ,జనరల్ మేనేజర్ తో కలిసి తాను ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ నుండి ఒక డైరెక్టర్ తో బోర్డు సమావేశం ఏర్పాటు చేసి విధాన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.ఈ నెల 13 న చిత్తూరులో నిర్మిస్తున్న విజిటబుల్,ఫ్రూట్స్ నుంచి జ్యూస్ తీసే పరిశ్రమ 90 శాతం పూర్తయిందని, దానిని పరిశీలించి మిగిలిన పది శాతం పనులను ప్రైవేటు భాగస్వామ్యంతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకంటున్నందున పర్యవేక్షణకు వెళుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో లేపాక్షి నంది నోట్ వుస్తకాలు ఎ మార్కెట్లో లభ్యం కావడం లేదని,వాటిని తిరిగి సంస్థ ద్వారా పునః ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని,సంస్థ పరిపుష్టికి చర్యలు తీసుకుంటామని బాబూరావు స్పష్టం చేశారు.

# డా.కుమార్ నాయక్‌కు ఛత్తీస్‌ఘడ్ జానపద పురస్కారం

పలాస, మార్చి 10, మేజర్‌న్యూస్



ప్రముఖ జాన పద కళాకారుడు, సినీ నటుడు డాక్టర్ కుమార్ నాయక్‌కు ఛత్తీస్ ఘడ్ జానపద పురస్కారం లభించింది. ఈనెల 8, 9 తేదీలలో రాయపూర్ ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో ద్వితీయ తెలుగు మహాసభలులో డాక్టర్ కుమార్ నాయక్‌కు చత్తీస్ ఘడ్ జానపద పురస్కారం అందించారు. ఆ సభలకు మన తెలుగు జానపదాలు తరఫున ప్రారంభ ఉపన్యాస కులుగా ఏపీ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్.కుమార్ నాయక్ ప్రసంగించారు. జానపద కళలు, నేడువాటి మనుగడ, భావితరాలకు వాటి ఆవశ్యకత వంటి అంశాలపై ప్రసంగించారు. ఉత్తరాంధ్ర మాండలికాలు దద్ది, మొకర, నీటి ముళ్ళు, ఇరకాడు, పదాలన్నీ సజీవములై జానపదాలకు జీవం పోస్తున్నాయి.చతిస్గడ్ లో ఉత్తరాంధ్ర (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల )నుండి 2 లక్షల మంది వరకు,ఛత్తీస్ గడ్ లో సుమారు ఎనిమిది లక్షల మంది తెలుగు వారు ఉండటం హర్షదాయకమని కుమార్ నాయక్ అన్నారు. ఛత్తీస్ గడ్ రాష్ట్ర పర్యావరణం,అటవీశాఖ మంత్రివర్యులు మద్ది శ్రీనివాసరావు, రాయపూర్ రూరల్ ఎమ్మెల్యే బసంత్ అగర్వాల్, రాయపూర్ ఎమ్మెల్యే మోతిలాల్ సాహు, బిజెపి సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు ఆదాని పవన్ సాయి జి,ప్రముఖ తెలుగు సినీ కళాకారులు సాయికుమార్ చేతుల మీదుగా కుమార్ నాయక్ ఈ అవార్డును అందుకున్నారు.

# సావిత్రిబాయి స్ఫూర్తితో ప్రజా చైతన్య యాత్రలు

### అంబానీ, అదానీలకు దోచిపెట్టడమే కేంద్ర రాష్ట్రాల ధ్యేయమా ?
### సహకార రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



అనకాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్

కార్పొరేట్ దిగజాలు అంబానీ, ఆదానీలకు దేశ సంపదను దోచిపెట్టడమే కేంద్ర, రాష్ట్రాల ధ్యేయంగా కనిపిస్తోందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా సామాజిక విప్లవ నాయకురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలో మత చాందస భావాలను రూపుమాపేందుకు సావిత్రిబాయి పూలే కృషి చేశారన్నారు. అయితే నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఈ సమస్యలపై ఉద్యమించేందుకు ప్రజా చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. మూడు నెలలుగా గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు, రైతులకు చెల్లించాల్సిన చెరకు బకాయిలు సుమారు 35 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఎన్నికల ముందు షుగర్ ఫ్యాక్టరీలను ఆధునికరించి తెరిపిస్తామని, 100 కోట్ల రూపాయల నిధులను కేంద్రం నుంచి రప్పిస్తామని ఇచ్చిన హామీ గాలికి వదిలేశాన్నారు. కేంద్రం ఇవ్వకుంటే తన సొంత నిధులను ఖర్చు పెడతామని హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం, నెలకు 1500 రూపాయలు మహిళలకు ఇస్తామనడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాలు నేటికీ అమలు కాలేదు అన్నారు. సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 14 సహకార చక్కర కర్మాగారాలు గతంలో ఉండేవని, వాటిలో చాలావరకు అప్పటి సీఎంగా ఉన్న చంద్రబాబు అమ్మకాలు చేశారన్నారు. నేడు విశాఖ విజయ పాల డైరీలు కంపెనీ చట్టం కింద మార్చి ప్రజలకు చెల్లించాల్సిన వాటాలు చెల్లించలేదన్నారు. పాల సేకరణ ధరపై పది రూపాయలు తగ్గించారని, విజన్ 2047 పేరుతో చంద్రబాబు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామన్న హామీ మాట అటుంచి ఉన్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునికరించి రైతు బకాయిలు చెల్లించాలన్నారు. స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిని ప్రశ్నించే ట్రేడ్ యూనియన్ నాయకులకు నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉద్యమాలకు అండగా ఉండి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో ఏర్పడ్డ సహకార రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. గోవాడ ఫ్యాక్టరీని 350 కోట్ల రూపాయలతో ఆధునికరిస్తే గాని నడపలేని పరిస్థితి ఉందని అక్కడి యాజమాన్యం చెబుతోంది అన్నారు. ఫ్యాక్టరీని ఆదుకుంటామని ఎన్నికల సమ యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఇచ్చిన హామీ ఏమైంది అన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధునీకరణకు ప్రతిపాదనలు పంపినా బడ్జెట్లో కేటాయించకపోవడం సహకార రంగం పట్ల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. రైతులకు సకాలంలో బకాయిలు చెల్లించకపోవడంతో చెరకు విస్తీర్ణత శాతం తగ్గిపోయిందని, దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. పంపిణీ వ్యవస్థకు షుగర్ ను అనుసంధానం చేయడం ద్వారా సహకార చక్కెర కర్మాగారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.